ప్రభాతనవ
SINGIDI | తెలుగు దినపత్రిక
# సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
శుక్రవారం 24 జులై 2026 సంపుటి: 1 సంచిక: 37 పేజీలు 12 వెల: 6.50
Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కారణంగా
## అమెజాన్, ఉబర్‌లో లేఆఫ్‌లు




ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కారణంగా టెక్నాలజీ కంపెనీల్లో ఉద్యోగుల తొలగింపు కొనసాగుతూనే ఉంది. తాజాగా అమెరికాకు చెందిన ప్రముఖ కంపెనీలైన అమెజాన్, ఉబర్ ఉద్యోగులకు లేఆఫ్‌లు ప్రకటించాయి. ఉబర్‌లో 10 శాతం మందిని తొలగిస్తున్నట్లు కంపెనీ పేర్కొనగా.. ఎంత మందిని తొలగిస్తున్నదీ అమెజాన్ వెల్లడించలేదు.

–న్యూఢిల్లీ, సింగిడి

2




2

100 డాలర్ల దిశగా
## క్రూడ్ ఆయిల్
మళ్లీ భగ్గుమన్న చమురు ధరలు



2

## నేటి తరానికి తగ్గుతున్న ఓపిక
**హనీమూన్ మర్డర్ ఘటనే నిదర్శనం**
**సోనమ్ బెయిల్ రద్దు చేసిన సుప్రీంకోర్టు**

సమాజం అనేక మార్పులకు లోనవుతున్న కారణంగా హనీమూన్ మర్డర్ లాంటి ఘటనలు వెలుగు చూస్తున్నాయని సుప్రీం కోర్టు తాజాగా వ్యాఖ్యానించింది. గతేడాది హనీమూన్ సందర్భంగా భర్తను హత్య చేసిన సోనమ్ రఘువంశీ బెయిల్‌పై విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు ఈ వ్యాఖ్యలను చేసింది. ఈ కేసులో జస్టిస్ ఎం. ఎం సుందరేశ్, జస్టిస్ పీబీ వరాలె ధర్మాసనం సోనమ్ బెయిల్‌ను రద్దు చేసింది.

- న్యూఢిల్లీ, (సింగిడి)



## డిజిపి కార్యాలయంలో కానిస్టేబుల్ ఆత్మహత్య
**సర్వీస్ తుపాకీతో కాల్చుకున్నట్లు గుర్తింపు**
**సూసైడ్ నోట్ ఆధారంగా పోలీసుల దర్యాప్తు**

2

నగరంలో కానిస్టేబుల్ ఆత్మహత్య తీవ్ర కలకలం రేపుతోంది. తెలంగాణ రాష్ట్ర డీజీపీ కార్యాలయంలో కానిస్టేబుల్ స్వామి తన సర్వీస్ తుపాకీతో కాల్చుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. గురువారం తెల్లవారుజామున 5:30 గంటల ప్రాంతంలో వాష్‌రూమ్‌లో స్వామి ఆత్మహత్య చేసుకున్నారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

హైదరాబాద్, జులై 23 (సింగిడి)


# కాలు తెగిపోయినోడు 'ఫిట్'... అన్నీ బాగున్నోడు 'అన్‌ఫిట్'!

## కరెన్సీ కట్టల మాటున 'కారుణ్యం' బందీ...

ఎన్నో మాటలు రాయాలనుంది.. ఎన్నో బండ బూతులు తిట్టాలనుంది... కానీ.., సంస్కారం అడ్డు వస్తున్నది. అసలు సింగరేణిలో ఏం జరుగుతోంది.మెడికల్ అన్‌ఫిట్ ఇంత దారుణంగా ఎందుకు తయారైంది. సింగరేణిలో కారుణ్య నియామకాలు మొదలైన తర్వాత, అన్నీ బాగున్నోడు అన్ ఫిట్ అయ్యి వాళ్ళ వారసులకు కారుణ్యం పేరిట ఉద్యోగాలు పెట్టించుకుంటుంటే.., అనారోగ్యంగా ఉన్నోళ్లు, ఆపరేషన్లు అయిన వాళ్ళు ఓపెన్ సర్జరీ అయిన వాళ్ళు డ్యూటీకి 'ఫిట్' ఎలా అవుతున్నారు. ఇలా చేస్తున్నవారు అన్నమే తింటున్నారా అనే అనుమానం రాక మానదు. తాజాగా చాలాకాలం తర్వాత జరిగిన మెడికల్ బోర్డులో మందమర్రి ఏరియా కు చెందిన ఒక కార్మికుడు 'ఫిట్' అయ్యాడు. తను డ్యూటీ చేసేందుకు అర్హుడు అయ్యాడన్నమాట. మోకాలు పై వరకు తెగిపోయిన కాలుతో, నడవలేని స్థితిలో, ఆ కాలంలో యాక్సిడెంట్ అయిన సందర్భంగా తలకు తగిలిన గాయంతో అప్పుడప్పుడు ఫిట్స్ కూడా వస్తుండడంతో డాక్టర్లు పరీక్షించారు. కానీ డ్యూటీకి ఫిట్ అని ధ్రువీకరించారు. మరి కొంటెతనం ఎక్కడుందో లేక సరాసరి బోర్డుకు వచ్చాడన్న(బ్రోకర్ లేకుండా)ఆలోచనో గానీ.., సర్ఫేస్ డ్యూటీ చేయమని ఫిట్ ఇచ్చారట.

మరి ఘనత వహించిన పాలకుల, బొగ్గు బాయి అధికారుల'కారుణ్యం' ఏడ సచ్చిందో... చదవండి.

(స్టేట్ బ్యూరో - సింగిడి)




ఇటీవల జరిగిన మెడికల్ బోర్డులో సింగరేణి డాక్టర్లు పెద్ద ఘనకార్యం చేశారు. ఒక కాలు తెగిపోయిన జనరల్ అసిస్టెంట్ కార్మికునికి సర్ఫేస్ ఫిట్ ఇచ్చారు.ఇది అనుకోకుండా జరిగిన విషయం కాదు. సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో సైతం ఇతనికి ట్రీట్మెంట్ జరిగింది. ఓ రోడ్డు ప్రమాద సందర్భంగా కాలు పోయిన సదరు కార్మికుడు తీవ్ర అనారోగ్యం పాలయ్యాడు. సింగరేణి మెడికల్ బోర్డుకి అప్లై చేసుకున్నాడు.మందమర్రి నుండి కొత్తగూడెం వరకు పరీక్షలు ,రూల్స్ పేరిట పలుమార్లు తిప్పిన అధికారులు.., మొన్నటి 'మెడికల్ బోర్డులో శల్య పరీక్షలు' చేసి అండర్ గ్రౌండ్ అనే ఫిట్ చేసి సర్ఫేస్ కి ఫిట్ ఇచ్చారు. కుడికాలు మోకాలు పై భాగం వరకు కోల్పోగా.., పెట్టుడు కాలుతో మెల్లిమెల్లిగా అడుగులో అడుగు వేస్తూ నడుస్తున్నాడు.

### సింగరేణిలో మెడి'కిల్' దందా దాష్టీకం
**చేతులు మారుతున్న కోట్లు... తల్లడిల్లుతున్న కుటుంబం**
**ఆత్మహత్యే శరణ్యమంటున్న దంపతులు**

ఈ క్రమంలో ఎడమ కాలు సైతం ఆ బరువుకు రెండుసార్లు ఆపరేషన్ జరిగింది. ఇదంతా సింగరేణి రికార్డ్స్ లలో క్లియర్ గా ఉంది. అయినప్పటికీ అతను విధులకు అర్హుడు అంటూ ఫిట్ ఇవ్వడం అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది. కాగా ఆ కార్మిక కుటుంబం ఆవేదన చెందుతున్నది. సంవత్సరమున్నర కాలంగా తాము కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నామని, అన్ఫిట్ చేయకుండా తమను వేధిస్తే ఆత్మహత్య చేసుకుంటామని, కొద్ది రోజులు మాత్రం వేచి చూస్తామంటూ వారు చెప్పారు. వారిని కలిసి 'సింగిడి' వివరాలు సేకరించింది. ఎలాంటి బ్రోకర్లకు కలవకుండా కేవలం సరాసరి బోర్డుకు వచ్చారన్న కారణమే వారు ఫిట్ కావడానికి కారణంగా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఏకంగా మెడికల్ అన్ ఫిట్ కేసులకు 20 లక్షల వరకూ బేరం నడుస్తున్నట్టుగా ఆరోపణలు ఉన్నాయి.

**అన్నీ బాగున్నోడు అన్ఫిట్ ఎలా..?**

కాగా సింగరేణి లో మెడికల్ అన్ ఫిట్ నియామకాలపై తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. సిబిఐ ఎంక్వయిరీకి కూడా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కానీ అది ఎప్పుడో అటకెక్కినట్టుగా తెలుస్తున్నది.మారుమూల గనుల ప్రాంతం నుంచి హైదరాబాద్ వరకు కూడా సింగరేణి మెడికల్ అండ్ ఫిట్ ఒక కామధేనువులా మారిందని అందరికీ తెలుసు. ఓ దశలో కార్మికుడి నుండి ఉన్నతాధికారుల వరకు ఏకంగా అవినీతిలో పాలుపంచుకున్నారన్న ఆరోపణలున్నాయి. "పక్క వాడు ఎలా చస్తే నాకేంటి.. నా ఇంటిలో ఉద్యోగం ఉంటే చాలు" అనే తత్వంలో అటు కార్మికులు కూడా ఉండడంతో బ్రోకర్లకి ప్రముఖులకి ఇది ఒక వ్యాపారంగా మారిపోయిందని చెప్పొచ్చు. అక్కడక్కడ బస్తీలలో మీ



...మిగతా 2లో

## నేడు దేశవ్యాప్త ఆందోళనలు




2

**కాక్రోచ్ జనతా పార్టీ పిలుపు**
**శాంతియుతంగా నిరసనలు తెలపాలని సూచన**

నీట్ పేపర్ లీకకు కేంద్రం బాధ్యత వహించాలంటూ ఉద్యమిస్తున్న కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) 24న శుక్రవారం దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చింది. ఇటీవలి జంతర్‌మంతర్–పార్లమెంటు ర్యాలీ సందర్భంగా యువతపై పోలీసుల కర్కశత్వాన్ని వ్యతిరేకిస్తూ ఈ నిరసనకు పిలుపునిచ్చినట్టు తెలిపింది. ఈ కార్యక్రమానికి కావాల్సిన అనుమతులు, ఇతర ఏర్పాట్లకు సిద్ధం కావాలని యువతను కోరింది. శాంతియుతంగానే నిరసనలు ఉండాలని కూడా సూచించింది. న్యూఢిల్లీ, (సింగిడి)

## పార్లమెంటులో ప్రతిష్టంభన
**నీట్ లీకేజీపై చర్చపై కుదరని ఏకాభిప్రాయం**
**ధర్మేంద్ర రాజీనామా చేయాల్సిందేనని పట్టు**
**విపక్షాల పట్టుతో పార్లమెంట్ నేటికి వాయిదా**

పార్లమెంటులో ప్రతిష్ఠంభన కొనసాగుతోంది. గురువారం ప్రారంభమైన రెండు నిముషాలకే ఉభయసభలు తొలుత 12గంటలకు వాయిదా పడ్డాయి. అనంతరం సమావేశమైనా సభలు సాగలేదు. ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామా చేస్తేనే చర్చకు అంగీకరిస్తామని రాజ్యసభలో మల్లికార్జున ఖర్గే తెగేసి చెప్పారు. న్యూఢిల్లీ, (సింగిడి)




2

## గ్లోబరీనా ముమ్మాటికీ కేటీఆర్ బినామీ సంస్థ
**గ్లోబరీనా తప్పిదాల వల్ల 27 మంది బలి**

**పేరు మార్చుకుని పరీక్షల కాంట్రాక్ట పొందింది**
**గ్లోబరీనా తప్పిదాలకు కెటిఆర్ క్షమాపణలు చెప్పాలి**
**ధర్మేంద్ర రాజీనామాను బిఆర్‌ఎస్ ఎందుకు డిమాండ్ చేయదు**
**బిఆర్‌ఎస్, బిజెపిలు రెండూ ఒక్కటే**
**సర్ ప్రక్రియలో ఎస్సీఎస్టీ, ఓట్లు తొలగించే కుట్ర**
**ఓటు లేకపోతే పథకాలు పోతాయని హెచ్చరిక**
**మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి**

గ్లోబరీనా ముమ్మాటికీ కేటీఆర్ బినామీ సంస్థ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోమారు ఆరోపించారు. గురువారం మీడియాతో నిర్వహించి చిట్ చాట్‌లో మాట్లాడుతూ.. గ్లోబరీనా తప్పిదాల వల్ల 27 మంది చనిపోయారని.. ఆ సంస్థ పేరు మార్చుకొని పరీక్షల కాంట్రాక్టు పొందిందని వ్యాఖ్యానించారు. వీటి ఆధారంగానే నీట్ కుంభకోణం జరిగిందన్నారు. గ్లోబరీనా తప్పిదాలపై కేటీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

హైదరాబాద్, జులై 23 (సింగిడి)



2

తెలంగాణ శాసనసభకు
## ఆధునిక హంగులు
**ఆధునీకరణ పనులు పరిశీలించిన సిఎం రేవంత్**



పేపర్ లీక్ కేసుల విచారణకు
## ఫాస్ట్-ట్రాక్ కోర్టు
ఎక్స్ వేదికగా స్పందించిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ (సింగిడి)

నీట్ పేపర్ లీక వ్యవహారంపై కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన భారీ నిరసనల నేపథ్యంలో ప్రధాని మోదీ ఎట్టకేలకు స్పందించారు. పేపర్ లీక కేసుల విచారణ కోసం ఫాస్ట్–ట్రాక కోర్టులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ప్రధాన మంత్రి ఎక్స్ వేదికగా తెలిపారు.

2

కాంగ్రెస్, కమ్యూనిస్టుల
## జంతర్ మంతర్ రాజకీయాలు
**గతంలో లీక్ అయితే కాంగ్రెస్ నేతలు రాజీనామా చేశారా**
**టెన్త్ లీకేజీలో రేవంత్ రెడ్డి ఎందుకు రాజీనామా చేయలేదు**
**కేంద్రమంత్రి మంత్రి కిషన్ రెడ్డి**


## గొడ్డలి పార్టీ కుట్రల పట్ల అప్రమత్తంగా ఉండాలి
వివాదాలు సృష్టించడమే గొడ్డలి పార్టీ నైజం

**క్షేత్రస్థాయిలో కూటమి విజయాలను ప్రజలకు తెలపాలి**
**ప్రెస్‌మీట్లు పెట్టి చేతులు దులుపుకుంటే కుదరదు**
**అధికారులతో సమన్వయం చేసుకుంటూ పోవాలి**
**కేబినేట్ భేటీలో మంత్రులకు సిఎం చంద్రబాబు క్లాస్**

2

గొడ్డలి పార్టీ కుట్రల పట్ల అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర మంత్రులకు ఏపీ సీఎం చంద్రబాబు సూచించారు. క్యాబినెట్ భేటీలో అజెండా అంశాలు ముగిశాక తాజా పరిస్థితులపై ఆయన మాట్లాడారు. మెగా డీఎస్సీని దిల్లీ ఆందోళనలతో ముడిపెట్టడానికి వైకాపా ప్రయత్నిస్తోందని సీఎం దృష్టికి మంత్రులు తీసుకెళ్లారు. వివాదాలు సృష్టించడమే గొడ్డలి పార్టీ నైజమని చంద్రబాబు మండిపడ్డారు.

అమరావతి, జూలై23 (సింగిడి)



2

గ్లోబరినాతో మీరెందుకు
## ఒప్పందం చేసుకున్నారు
**పగలు కాంగ్రెస్, రాత్రి బిజెపితో రేవంత్ సావాసం**
**బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు**



**వరంగల్,జూలై 23 (సింగిడి)**

గ్లోబరీనా తన బినామీ సంస్థ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలపై ఇప్పటికే పరువు నష్టం నోటీసులు పంపానని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.

2

కాళేశ్వరం అవినీతికి అండగా
## రేవంత్ చర్యలు



కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై ఈ 30 నెలలుగా సీఎం రేవంత్ రెడ్డి ఏం చేశారని నిజామాబాద్ బిజెపి ఎంపీ ధర్మపురి అర్వింద్ సందేహం వ్యక్తం చేశారు.

న్యూఢిల్లీ (సింగిడి)

2

## పేదలకు ఇళ్లు కడితే... ఎందుకంత కడుపుమంట
**మహానగరం నడిబొడ్డున పేదోడికి ఇల్లు ఉండొద్దా**
**పదేళ్లు చేయలేనిది కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంటే... విష ప్రచారమా**
**రూ. 60 లక్షల విలువైన ఇంటిని ఆరు లక్షలకే ఇస్తుంటే బీఆర్ఎస్ కు కడుపుమంట**
**డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలను దగా చేసింది బిఆర్ఎస్**
**ఇండ్ల కేటాయింపులో బడుగు బలహీన వర్గాలకు 50 శాతం రిజర్వేషన్లు**
**బీఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

2

ప్రభాతనవ
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
శుక్రవారం
24 జులై 2026



## పార్లమెంటులో ప్రతిష్టంభన

నీట్ పేపర్ లీక అంశంపై ప్రతిపక్షాల నిరసనల నడుమ లోకసేభ నేటికి వాయిదా పడింది. రాజ్యసభను కూడా మధ్యాహ్నం మూడు గంటల వరకూ వాయిదా పడింది. నీట్ పేపర్ లీక ఉదంతానికి ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని లోకసేభ ప్రారంభం కాగానే ప్రతిపక్షాలు డిమాండ్ చేయడం ప్రారంభించాయి. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందేనని పట్టుబట్టాయి. ఈ క్రమంలో సభ పలుమార్లు వాయిదా పడింది. పేపర్ లీక జరిగినట్టు ప్రభుత్వం అంగీకరిస్తే వెంటనే విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ డిమాండ్ చేశారు. రూల్ 267 కింద చర్చ చేపట్టాలని కోరుతుంటే ప్రభుత్వం అంగీకరించట్లేదని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీని కేంద్రం అవమానించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తరువాతే తాము ఏ చర్చకైనా సిద్ధమని స్పష్టం చేశారు. ప్రతిపక్షాల తీరుపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మండిపడ్డారు. నీట్‌పై చర్చ నుంచి తప్పించుకోవాలని ప్రతిపక్షాలు చూస్తున్నాయని ఆరోపించారు. చర్చ ముందు షరతులు పెట్టడం భావ్యం కాదని అన్నారు. ఈ అంశంపై తన వాదన వినిపించే హక్కు ప్రభుత్వానికి కూడా ఉంటుందని అన్నారు. ఇదిలావుంటే పార్లమెంట్ వెలుపల విపక్షాలు, బిజెపిలు పరస్పర ఆందోళనలకు దిగారు. నిరసలనతో హోరెత్తించారు. కాంగ్రెస్ ఇండియా కూటమి ఒకవైపు, ఎన్‌డిఎ నేతలు మరో వైపు నిలబడి నినాదాలు చేశారు.

## నేటి తరానికి తగ్గుతున్న ఓపిక

ఆమె మూడు వారాల్లో లొంగిపోవాలని ఆదేశించింది. ఈ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. మారుతున్న సమాజంలో ఇలాంటి కేసులు వెలుగు చూస్తున్నాయి. నేటి తరానికి ఓపిక తక్కువ. సమస్యలకు తక్షణ పరిష్కారాలు కావాలని వారు కోరుకుంటున్నారు. వ్యక్తిగత చట్టాలకు సంబంధించిన పలు కేసులు భవిష్యత్తులో కోర్టుల ముందుకు వస్తాయని జస్టిస్ సుందరేశ్ అన్నారు. ఇక ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనలర్ తుషార్ మెహతా తన వాదనలు వినిపిస్తూ సమాజిక మాధ్యమాల ద్వారా ప్రస్తుత తరానికి అధిక సమాచారం అందుబాటులో ఉందని అన్నారు. కానీ జ్ఞానం మాత్రం లేదని వ్యాఖ్యానించారు. వాట్సాప్‌లో షేర్ చేస్తున్న సమాచారమే జ్ఞానంగా చెలామణీ అవుతోందని జస్టస్ వరాలె ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. 'హనీమూన్‌కు వెళ్లే భర్త తన వెంట బాడీగార్డులను కూడా తీసుకెళ్లినట్టు చెప్పే కామెడీ రీల్స్ వస్తున్నాయి. భార్యాభర్తల మధ్య ఒకప్పుడున్న పరస్పర విశ్వాసం క్రమంగా తగ్గిపోతోంది. గతంలో ఇలాంటి సందర్భాల్లో ఉమ్మడి కుటుంబాలు భార్యాభర్తల సమస్యలను మెరుగ్గా పరిష్కరించేవి' అని సొలిసిటర్ జనరల్ మెహతా చెప్పారు. ఇందుకు ధర్మాసనం స్పందిస్తూ.. 'మీరు ఉమ్మడి కుటుంబంలోని వారైతే అసంతృప్తిని ఎదుర్కోవడం, సర్దుకుపోవడం అలవాటు అవుతుంది. చిన్న కుటుంబాల్లోని వారు ఏదైనా తక్కువైతే మారాం చేస్తారు' అని వ్యాఖ్యానించింది. చిన్న కుటుంబాల కారణంగా జనాల్లో డిప్రెషన్ పెరుగుతోందన్న నివేదికలు కూడా ఉన్నాయని మెహతా చెప్పారు.

### డిజిపి కార్యాలయంలో

## కానిస్టేబుల్ ఆత్మహత్య

స్వామి గ్రేహౌండ్స్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఘటనా స్థలిలో కానిస్టేబుల్ రాసిన సూసైడ్ నోట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 'ఏదైనా తప్పు చేసి ఉంటే నేను మాత్రమే చేశాను. నా భార్య, పిల్లలు ఏ తప్పూ చేయలేదు. నా భార్య, పిల్లల్ని ఏమీ అనొద్దు. వాళ్లు మంచివాళ్లు. నేను చనిపోయిన తర్వాత ఎవరైనా నా భార్యను పిల్లల్ని వేధించినా, హింసించినా దెయ్యమై వదిలిపెట్టను. ఎందుకంటే వాళ్లు అంటే నాకు చాలా ఇష్టం. అమ్మని, అక్కని జాగ్రత్తగా చూసుకో' అంటూ కొడుకుకు సూచిస్తూ డైరీలో స్వామి సూసైడ్ నోట్ రాశారు. కానిస్టేబుల్ బలవన్మరణంపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. స్వామి ఆత్మహత్యకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు. కానిస్టేబుల్ మృతదేహాన్ని డీజీపీ కార్యాలయం నుంచి ఉస్మానియా మార్చురీకి తరలించారు. క్లూస్ టీం, ఫోరెన్సిక అధికారులు అక్కడకు చేరుకుని ఆధారాలను సేకరించే పనిలో ఉన్నారు. కానిస్టేబుల్ స్వామి రాసిన సూసైడ్ నోట్‌పై అధికారులు దర్యాప్తు చేపట్టారు. అయితే స్వామి సూసైడ్‌కు బెట్టింగ్ కారణమని ఉన్నతాధికారులు అనుమానిస్తున్నారు. విషయం తెలిసిన వెంటనే స్వామి కుటుంబసభ్యులు డీజీపీ కార్యాలయానికి చేరుకున్నారు. కానిస్టేబుల్ మృతితో భార్య, పిల్లలు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

## నేడు దేశవ్యాప్త ఆందోళనలు

పేపర్ లీక అంశంపై చర్చకు తాము సిద్ధమని కేంద్రం ప్రకటించిన నేపథ్యంలో కాక్రోచ్ జనతా పార్టీ మరో నిరసన కార్యక్రమానికి సిద్ధం కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ నిరసన కార్యక్రమానికి కావాల్సిన అనుమతులు పొందేందుకు, ఏర్పాట్లు చేసేందుకు విద్యార్థి సంఘాలు, యూత్ ఆర్గనైజేషన్లు కలిసి పనిచేయాలని సీజేపీ పిలుపునిచ్చింది. నీట్ పేపర్ లీక అంశంలో సీజేపీ డిమాండ్స్ గురించి ఈ నిరసనల్లో బహిరంగంగా చదవాలని పేర్కొంది. బాధితులకు సంఘీభావంగా ఇంక్విలాబ్ జిందాబాద్, భారత్ మాతాకీ జై వంటి నినాదాలు చేయాలని కూడా సూచించింది. నిరసనల్లో కేవలం సానుకూల నినాదాలను మాత్రమే చేయాలని చెప్పింది. ఎలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయొద్దని పేర్కొంది. నిరసనకు అనుమతి ఉన్న ప్రాంతాలకే పరిమితం కావాలని, ట్రాఫికకుఆటంకాలు లేకుండా చూసుకోవాలని సూచించింది. రెచ్చగొట్టే చర్యలకు స్పందించవద్దని కూడా పేర్కొంది. ఇక నీట్ ఉదంతంపై విచారణ కోసం కేంద్రం ఫాస్ట్ ట్రాక కోర్టులు ఏర్పాటు చేసేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. ఇదిలావుంటే సీజేపీ ఆందోళనల నేపథ్యంలో న్యూఢిల్లీ ట్రేడర్స్ అసోసియేషన్ (ఎన్‌డీటీఏ) కీలక నిర్ణయం తీసుకుంది. ఆందోళనల తీవ్రత అధికంగా ఉన్న కన్నాట్ ప్లేస్ ప్రాంతంలో గురువారం సాయంత్రం 6:30కే దుకాణాలు, కార్యాలయాలు మూసివేయాలని ఆదేశాలు జారీ చేసింది. అందుకు యజమానులు సహకరించాలని కోరింది. ఎన్‌డీటీఏ ఆదేశాలను ఆమ్‌ఆద్మీపార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఎక్సలో పోస్టు చేశారు. సాయంత్రం 6:30 గంటలకే దుకాణాలు మూసేయమనడం, జంతర్‌మంతర్ వద్ద పోలీసులను మోహరించడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులపై కేంద్రం మరోసారి బలప్రయోగం చేయాలని చూస్తోందని ఆరోపించారు.

## గ్లోబరినాతో మీరెందుకు ఒప్పందం చేసుకున్నారు

గురువారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన ముఖ్యమంత్రి.. ఒక్కసారి కూడా ప్రధాని నరేంద్ర మోదీ పేరును ప్రస్తావించలేదని విమర్శించారు. లోకభేవన్ ముందు ధర్నా చేయాల్సింది పోయి కొడంగల్‌లో ధర్నా చేయడం రాజకీయ నాటకం మాత్రమే అని విమర్శించారు. 'గ్లోబరీనా నిజంగానే నా బినామీ సంస్థ అయితే, అదే సంస్థతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఒప్పందాలు చేసుకుంది మీ ప్రభుత్వమే ఆ సంస్థతో ఒప్పందాలు చేసుకుని, ఇప్పుడు అది నా బినామీ సంస్థ అని చెప్పడం ఎంతవరకు సమంజసం' అని కేటీఆర్ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి పగలు కాంగ్రెస్‌తో.. రాత్రి బీజేపీతో ఉంటారంటూ దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌కు ఒక మూట ఇస్తే, బీజేపీకి రెండు మూటలు పంపుతున్నారని ఆరోపించారు. నేను సీఐడీ విచారణకు సిద్ధం.. రేవంత్ రెడ్డి కుటుంబ అవినీతి అంశంలో సిట్, సీఐడీ విచారణకు సిద్ధమా' అంటే మాజీ మంత్రి సవాల్ విసిరారు. మోదీ పేరును ప్రస్తావించడానికి కూడా సీఎం భయపడుతున్నారన్నారు. ఓ వైపు పాత కేసుల భయం, మరోవైపు అమృత్ పథకం, ఇతర కాంట్రాక్టుల ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వంతో రాజీ రాజకీయాలు చేస్తున్నారన్నారు. గ్లోబరీనా సంస్థపై రేవంత్ రెడ్డి చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమన్నారు. రుజువు చేయాలని.. లేదంటే క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు

# గ్లోబరీనా ముమ్మాటికీ కేటీఆర్ బినామీ సంస్థ

అమరవీరుల స్తూపం వద్ద కేటీఆర్ ముక్కు నేలకు రాయాలన్నారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ విషయంలో బీఆర్ఎస్ ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేత కేటీఆర్, బీజేపీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.కేటీఆర్ బర్త్ డే పై సీఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'కేటీఆర్ పుట్టిన రోజు దావత్ ఇస్తాడో అడగాలి. కేటీఆర్ ఇచ్చే దావత్ నేను తీసుకోలేనేమో. ఆయనవి అన్నీ వేరే పార్టీలు' అంటూ సెటైర్ విసిరారు. హరీశ్ గొప్పవాడైతే మంత్రి పదవి నుంచి ఎందుకు తీసేశారని ప్రశ్నించారు. అతి తెలివి తేటలతో ఏది పడితే అది మాట్లాడతానంటే నడవదని హరీశ్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు కన్నెపెల్లి పంపు హౌజ్ గురించి మాట్లాడుతున్నారని... మేడిగడ్డ గురించి ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. మేడిగడ్డ గురించి మాట్లాడితే ప్రజలు చెప్పుతో కొడతారని మండిపడ్డారు. మేడిగడ్డ కట్టింది, కూల్చింది బీఆర్ఎస్ వాళ్లే అని వ్యాఖ్యానించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ అయిపోయే వరకూ ఎమ్మెల్యేలను గ్రామాల్లోనే ఉండమని చెప్పానని ముఖ్యమంత్రి అన్నారు. సర్ నాయకులకు సంబంధించింది కాదని, ప్రజలకు సంబంధించిందని స్పష్టం చేశారు. 'తెలిసీ తెలియక నాకు రెండు ఓట్లు ఉన్నాయని అంటున్నారు. కలెక్టర్ అనుమతి తీసుకొని నా గ్రామంలో ఉన్న ఓటును కొడంగల్‌కు మార్చుకున్నాను. గతంలో కొడంగల్ ప్రాంతం కర్ణాటకలోని జిల్లాలో ఉండేది. భాషా ప్రయుక్త రాష్ట్రాలు చేసినప్పుడు కొడంగల్ పాలమూరులోకి వచ్చిందని చెప్పారు. బీజేపీ కుట్రపూరితంగా ఓట్లను తొలగించే అవకాశముందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. గ్రామీణ ప్రాంతంలో అమాయకుల ఓట్లు పోయే అవకాశముందన్నారు. సర్ ఉద్దేశం ప్రక్షాళన అని.. కుట్ర



పూరితంగా సర్‌ను వాడుతున్నారని ఆరోపించారు. సర్ పట్ల జాగ్రత్తగా ఉండాల్సిందే అని చెప్పుకొచ్చారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఓట్లు పోతే.. కాంగ్రెస్ ఓట్లు పోయినట్టే అని అన్నారు. అవగాహన లేకపోవడం, సరైన సమయంలో స్పందించకపోవడం వల్ల ఓట్లు పోయే అవకాశముందన్నారు. 'ఓటుహక్కు లేకపోతే పథకాలు పోతాయి.. ఓటుహక్కు లేకపోతే ఆధార్ పోతుంది. ఓటుహక్కు లేకపోతే గుర్తింపే ఉండదు... ఓటుహక్కు లేకపోతే సంక్షేమం రాదు' అని అన్నారు. బీజేపీలో అంతర్గత కలహాలు ఉన్నాయని రేవంత్ రెడ్డి అన్నారు. బీజేపీ నాయకులకు ఒకరంటే ఒకరికి పడదన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఓట్లు ఎక్కడుంటాయో బీజేపీకి తెలుసని వెల్లడించారు. చిన్నచిన్న కారణాలతో ఓట్లు తొలగిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లకు 5 లక్షలు ఇవ్వాలని డిసైడ్ అయిందని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు.. బ్రోకర్లకు అమ్ముకొని దళారీ వ్యవస్థ తెచ్చారని మండిపడ్డారు. 'మేం ఏం చేస్తున్నామో అదే చెప్తున్నాం' అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 70 శాతం ఎస్ఐఆర్ పూర్తయిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రక్షాళన పేరుతో ఓట్లు తొలగించే అవకాశం ఉందని.. అలా జరగకుండా ఉండేందుకు బీఎల్‌వోలను పెట్టామన్నారు. ఓట్లు లేకుంటే ప్రభుత్వ పథకాలు ఎలా వస్తాయని సీఎం ప్రశ్నించారు. గతంలో జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న ఆంధ్ర ఓట్లన్నీ తొలగించారు. కాంగ్రెస్ పార్టీ కోర్టుకు వెళితే.. జీహెచ్ఎంసీ కమిషనర్‌పై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. హైడ్రా బాగా పనిచేస్తోంది.. చాలా ఆస్తులు స్వాధీనం చేసుకుంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యతకు తిలోదకాలు ఇచ్చారు. ఆ ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతికి పాల్పడినందుకే హరీశ్‌రావుకు కొన్నాళ్లు మంత్రి పదవి ఇవ్వకుండా కేసీఆర్ పక్కన పెట్టారు. గత ప్రభుత్వంలో ఇంటర్ పేపర్ల మూల్యాంకనంలో జరిగిన తప్పిదాలతో 27 మంది విద్యార్థులు బలయ్యారు. గ్లోబరీనా సంస్థ విషయంలో కేటీఆర్ నిజాయతీ నిరూపించుకోవాలన్నారు. విద్యార్థుల మృతికి కారణమైన ఆయన క్షమాపణ చెప్పాలి. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు బీఆర్ఎస్ ఎందుకు డిమాండ్ చేయలేదని అన్నారు. పేదలకు ఇచ్చే ఇళ్లను బీఆర్ఎస్ నేతలు దళారులకు అమ్ముకున్నారు. జన్వాడ ఫాంహౌస్ భూములపై కేటీఆర్ విచారణ కోరాలి. మేం అధికారంలోకి వచ్చాకే ఇందిరాపార్కు వద్ద ధర్నా చౌకనుతిరిగి ఓపెన్ చేశాం. నాడు వాళ్లు మూసిన ధర్నా చౌకలోనే కేటీఆర్ ధర్నా చేస్తామంటున్నారని రేవంత్ వ్యాఖ్యానించారు.

### కాలు తెగిపోయినోడు 'ఫిట్'...

# అన్నీ బాగున్నోడు 'అన్ ఫిట్'!

వాడు ఏం చేస్తున్నాడని అయితే 'సింగరేణిలో మెడికల్ చేయిస్తున్నాడని' ఒక క్రేజ్ గా చెప్పుకోవడం కూడా కనిపిస్తున్నదంటే ఈ దందా ఎంత వేళ్ళూనుకు పోయిందో అర్థమవుతున్నది. కార్మికులే కొంతమంది అలా ఉండడంతో గని పిట్ నాయకులు, ఏరియా నాయకులు, రీజనల్, సెంట్రల్ నాయకులతో పాటు డాక్టర్లు కూడా ఈ వ్యవహారంలో కుమ్మక్కైపోయారట. వద్దంటే 'లక్షలు లంచం'గా వస్తుండడంతో అందరూ మునిగి తేలుతున్నారు. అందువల్ల నిజమైన అనారోగ్య కార్మికులకు అన్యాయం జరుగుతున్నది అనేది జగమెరిగిన సత్యం. ఇప్పటికైనా సింగరేణి సంస్థలో ప్రశాంతత ఉండాలంటే వెంటనే ప్రక్షాళన చేయడం అవసరం.

**విచారణకు డిమాండ్.**

ప్రజా సంఘాలు, యువజన సంఘాలు, నిరుద్యోగ సంఘాలు ఈ విషయమై విచారణకు డిమాండ్ చేస్తున్నాయి. ప్రతి స్థాయిలో అవినీతి ఏర్పడడంతో అసలు బయటికి రావడం లేదని, ప్రభుత్వం,యూని



యన్ నాయకులు,సింగరేణి అధికారులు ఖచ్చితంగా ఓ ప్రణాళికతో ఇలాంటి దాన్ని రూపుమాపాలని కోరుతున్నారు.నిజమైన కార్మికులకు అన్యాయం జరిగితే పారిశ్రామిక అశాంతి నెలకొని తీవ్ర పరిస్థితికి దారి తీసే అవకాశం ఉందని మేధావులు భావిస్తున్నారు. అవినీతి పై పోరాటం చేయాల్సిన అవసరం ఉందని, కార్మికుల పక్షాన మాట్లాడే వారు, పోట్లాడేవారు సింగరేణి విదిలిస్తున్న తాయిలాలకు ఆశపడవద్దని వారంటున్నారు. సింగరేణి స్థలాలలో, క్వార్టర్లలో ప్రముఖులు, రాజకీయ,కార్మిక నాయకులు ఉండడం పై కూడా ఆక్షేపణలు వస్తున్నాయి. అలాంటి వారి వల్లనే కార్మికుల కోసం, నిజమైన బాధితుల కోసం కొట్లాడేవారు కరువయ్యారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఈ వ్యవహారాలపై సింగరేణిలో సమగ్ర విచారణ అవసరమని పరిశీలకులు భావిస్తున్నారు.

**టాప్ టు బాటమ్ కరప్షన్..**
**తరువాతి సంచికలో..**

### గొడ్డలి పార్టీ కుట్రల పట్ల

## అప్రమత్తంగా ఉండాలి

అనంతరం మరికొన్ని అంశాలపై మంత్రులకు సీఎం దిశానిర్దేశం చేశారు. జిల్లాల్లో ఇన్‌ఛార్జ్ మంత్రి, కలెక్టర్ కలిసి పనిచేస్తే మెజారిటీ సమస్యలు పరిష్కారమవుతాయని చంద్రబాబు అన్నారు. మంగళగిరిలో ఇళ్ల పట్టాల పంపిణీకి మంత్రి లోకేశ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారని కొనియాడారు. ప్రతి లబ్ధిదారుడికి స్వయంగా ఇళ్ల పట్టా ఇచ్చారన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు అన్ని చోట్లా సమన్వయంతో ఈ తరహా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. శాఖాపరంగా ఉన్న సమస్యల పరిష్కారానికి మంత్రులే బాధ్యత తీసుకోవాలని చెప్పారు. కూటమి ప్రభుత్వ రెండేళ్ల విజయాలపై మంత్రులు ప్రెస్‌మీట్‌లు పెట్టి చేతులు దులుపుకొన్నారని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. విజయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లే విషయంలో వెనుకబడ్డారన్నారు. పలాసలో రోడ్డు ప్రమాద ఘటన, తిరుపతిలో ఆంజనేయస్వామి విగ్రహం చోరీ నిందితుల్ని సీసీ టీవీ ఫుటేజ్‌ల ద్వారా పట్టించిన తీరును మంత్రులకు సీఎం వివరించారు. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో ఈసారి క్లిష్ట పరిస్థితులు రావొచ్చని సీఎం అన్నారు. తాగునీటికి తీవ్ర సమస్య ఎదురు కావొచ్చని చెప్పారు. ఈ పరిస్థితుల్లో కృష్ణా, గుంటూరు డెల్టాలో వరిసాగు చేయకుండా రైతులను మంత్రులు చైతన్యపరచాలన్నారు. వర్షాభావ పరిస్థితులపై రైతులకు అర్థమయ్యేలా వివరించేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. గోదావరి-బనకచర్ల అనుసంధానానికి కేంద్రం సహకారం ఉంటుందని వివరించారు. త్వరలోనే మదనపల్లెలో ఉద్యాన హబ్‌ను ప్రారంభిస్తున్నామని చంద్రబాబు ప్రకటించారు. ఆగస్ట్ మొదటి వారంలో ఉత్తరాంధ్రలో భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవం.. చివరి వారంలో రాయలసీమలో ఉద్యాన హబ్ ప్రారంభం ఉంటుందన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్టుతో ఉత్తరాంధ్ర ఆశలకు రెక్కలు కల్పించామని.. ఇక ఆ ప్రాంతంలో వెనుకబాటుతనం ఉండరాదన్నారు. రెండో త్రైమాసికంలో అడుగుపెట్టినందున శాఖల వారీగా సమీక్షలు చేసుకోవాలని మంత్రులకు సీఎం సూచించారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై దృష్టిసారించాలన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో 3,120 పోస్టుల భర్తీకి సంబంధించి కేబినెట్ ఆమోదం కోసం వచ్చిన ప్రతిపాదనను మరోసారి అధ్యయనం చేయాలని ఆదేశించారు. అవసరమైన ఉద్యోగాలు కోసం మరోసారి అధ్యయనం చేసి ప్రతిపాదనలు పంపాలని కోరారు. మంత్రులు తమ శాఖల పనితీరుపై మరింత దృష్టి సారించాలని సీఎం సూచించారు. చాలా అంశాల్లో మంత్రులు వెనుకబడిపోతున్నారని సీఎం అన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించిన తర్వాత, ఆ అంశంపై ఎమ్మెల్యేలు, మంత్రులు బాధ్యత తీసుకుని ప్రజలకు వివరించాలని ఆదేశించారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, కలెక్టర్ కలిసి పనిచేస్తే అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, ఇద్దరూ కలిసి క్షేత్రస్థాయిలోపర్యటించాలని సూచించారు. రాష్ట్ర పెట్టుబడి ప్రోత్సాహక మండలిలో ఆమోదం పొందిన ప్రాజెక్టులను జిల్లా స్థాయిలో సమీక్షించాలని సీఎం ఆదేశించారు. అలాగే ప్లానింగ్ బోర్డు సమావేశాలను తరచూ నిర్వహిస్తూ, అభివృద్ధి పనులపై క్రమం తప్పకుండా సమీక్షలు చేయాలని సూచించారు. 'మీ శాఖల్లో ఉన్న సమస్యలను మీరే పరిష్కరించే విధంగా చొరవ చూపాలి. రెండేళ్ల ప్రభుత్వ విజయాలపై మంత్రులు మీడియా సమావేశాలు నిర్వహించినప్పటికీ, వాటిని ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లలేకపోయారు' అని చెప్పుకొచ్చారు. పలాసలో మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు కుమారుడికి సంబంధించిన ఘటన, తిరుపతిలో ఆంజనేయస్వామి విగ్రహం చోరీ కేసుల్లో సీసీటీవీ కెమెరాల ఆధారంగా నిందితులు దొరికిపోయారని ముఖ్యమంత్రి చెప్పారు. డీఎస్సీ పరీక్షల అంశంలో ప్రతిపక్షం చేసిన ఆరోపణలను ప్రజలు నమ్మలేదని, కోర్టులోనూ వారికి అనుకూల ఫలితం రాలేదని వ్యాఖ్యానించారు. ఈ అంశాన్ని ఢిల్లీలో జరిగిన నీట్ ఉద్యమంతో ముడిపెట్టే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఇలాంటి అంశాల్లో మంత్రులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.

## తెలంగాణ శాసనసభకు ఆధునిక హంగులు

**హైదరాబాద్,జూలై23 (సింగిడి):**

తెలంగాణ శాసనసభ భవనంలో కొనసాగుతున్న మరమ్మతు పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం పరిశీలించారు. ప్రజాస్వామ్యానికి ప్రతీకగా నిలిచిన శాసనసభ ప్రాంగణాన్ని మరింత మెరుగైన మౌలిక సదుపాయాలతో తీర్చిదిద్దే లక్ష్యంతో చేపట్టిన పనుల పురోగతిని ఆయన అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, అద్దంకి దయాకర్, బల్మూర్ వెంకట్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, జైవీర్ రెడ్డి తదితరులు ముఖ్యమంత్రితో కలిసి మరమ్మతు పనులను పరిశీలించారు. పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిర్దేశించిన గడువులోగా అన్ని పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. శాసనసభకు వచ్చే ప్రజాప్రతినిధులు, అధికారులు, సందర్శకులకు మెరుగైన వసతులు కల్పించేలా అన్ని ఏర్పాట్లు ఉండాలని ఆదేశించారు. సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యానికి ప్రతీక అయిన తెలంగాణ శాసనసభ ప్రాంగణాన్ని మరింత మెరుగైన మౌలిక సదుపాయాలతో తీర్చిదిద్దేందుకు చేపట్టిన పనులు వేగంగా, నాణ్యతతో పూర్తయ్యేలా అధికారులను ఆదేశించామని తెలిపారు. శాసనసభ భవనం ఆధునిక అవసరాలకు అనుగుణంగా ఉండేలా ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందని ఆయన పేర్కొన్నారు.

### కాంగ్రెస్, కమ్యూనిస్టుల

## జంతర్ మంతర్ రాజకీయాలు

**న్యూఢిల్లీ,జూలై23 (సింగిడి):**

జంతర్ మంతర్‌లో జరుగుతున్న విద్యార్థుల ఆందోళనలు పట్టుకుని కాంగ్రెస్, కమ్యూనిస్ట్ పార్టీల నేతలు రాజకీయాలు చేస్తున్నారని కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నుకున్న ప్రభుత్వాలను కూల్చాలని చూస్తున్నారంటూ ప్రతిపక్ష పార్టీలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో పేపర్లు లీక అయినప్పుడు కాంగ్రెస్‌లోని నేతలు ఏ రోజైన రాజీనామా చేశారా అని ఆ పార్టీ నేతలను నిలదీశారు. యూపీఏ హయాంలో ప్రశ్న పత్రాలు లీక అయ్యాయనే విషయాన్ని గుర్తు ఉంచుకోవాలని ఆ పార్టీ నేతలకు కేంద్ర మంత్రి ఈ సందర్భంగా సూచించారు. దేశ రాజధాని న్యూఢిల్లీలోని జంతర్ మంతర్‌తోపాటు రాష్ట్రాల్లో జరుగుతున్న సంఘటనలు దురదృష్టకరమని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ సంఘటనలు రాజకీయ ప్రేరేపితమైనవని అభివర్ణించారు. గురువారం న్యూఢిల్లీలో ఆయన మాట్లాడుతూ.. గతంలో షాహీన్‌బాగ్‌లో ఆందోళనలు చేసిన నిరసనకారులు దీని వెనుక ఉన్నట్లు అనిపిస్తుందని అన్నారు. నీట్ పేపర్ లీక చేసిన వారిని అరెస్ట్ చేసి కేంద్ర ప్రభుత్వం జైలులో పెట్టిందని తెలిపారు. విద్యార్థులకు నష్టం జరగ వద్దని మరోసారి నీట్ పరీక్షను నిర్వహించామని వివరించారు. పేపర్ లీకపై2024 చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కేంద్రాన్ని ప్రశ్నించే హక్కు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఉందా అని బల్లగుద్దీ ప్రశ్నించారు. ఏ ముఖం పెట్టుకొని ప్రధాని ఇంటి ముందు ధర్నా చేస్తున్నారంటూ కాంగ్రెస్ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. ఫాస్ట్ ట్రాక ద్వారా చట్టాన్ని మరింత కఠినం చేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## కాళేశ్వరం అవినీతికి అండగా రేవంత్ చర్యలు

కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం సీబీఐ విచారణకు ఎందుకు ఇవ్వలేదని తెలంగాణ సీఎంను ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు. గురువారం న్యూఢిల్లీలో బీజేపీ ఎంపీ మాట్లాడుతూ.. రూ.30 వేల కోట్ల విలువైన పనులు జరిగిన తర్వాత ఎన్డీఎస్ఏ దగ్గరకు వచ్చారని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో రూ. లక్ష కోట్లు నీళ్లలో పోయాయని కేంద్ర జలశక్తి మంత్రి పార్లమెంట్‌లో చెప్పారని గుర్తు చేశారు. రూ. లక్ష కోట్లు ముంచిన కేసీఆర్‌ను రేవంత్ రెడ్డి కాపాడుతున్నాడని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో కేసీఆర్, కేటీఆర్ దోచుకున్న పైసలను ప్రస్తుతం వారి నుంచి సీఎం రేవంత్ దోచుకుంటున్నారా అని అనుమానం వ్యక్తం చేశారు. కేసీఆర్ కుటుంబం వద్ద సీఎం రేవంత్ రెడ్డి ఎంత తీసుకున్నాడు.. ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి ఎంత ఇచ్చాడని ఎంపీ ధర్మపురి అర్వింద్ ప్రశ్నించారు. తెలంగాణలో సాగు, తాగు, థర్మల్ పవర్ ప్లాంట్లకు నీరు అందడం లేదని అరవింద్ ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రజల సంపద లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టును ఏం చేద్దామను కుంటున్నారని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి చేసినవారు, ప్రస్తుతం కాపాడే వ్యక్తి బాగానే ఉన్నారని వ్యంగ్యంగా అన్నారు. కానీ మధ్యలో రైతులను ఎందుకు ఇబ్బంది పెడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. 2023లోనే కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చిందని వివరించారు. 2019లోనే మూడు బ్యారేజీల వద్ద పనులు ప్రారంభించిన వెంటనే పగుళ్లు వచ్చాయని పేర్కొందని తెలిపారు. 2023, అక్టోబర్‌లో మేడిగడ్డ బ్యారేజీ వద్ద పిల్లర్లు ఇసుక కారణంగా కుంగిపోయాయని ఎన్డీఎస్ఏ వివరించిందని అన్నారు. డీపీఆర్ అనుమతులు లేకుండానే కాళేశ్వరం నిర్మించారని విమర్శించారు. ఈ బ్యారేజీలను ముందస్తు ప్రణాళిక ప్రకారం కాకుండా వేరే చోట నిర్మించారని ఆరోపించారు. కాంట్రాక్టర్లకు కమీషన్లు ఇవ్వాలనే ఆతృతతో ఆగం ఆగంగా నిర్మించారని తెలిపారు. డిజైన్లు ఎందుకు మార్చారు.. అందుకు సంబంధించిన ◌Öల్లు అడిగితే జవాబు ఇవ్వలేదని బీజేపీ ఎంపీ మండిపడ్డారు. అన్నారం, సుందిళ్ల కూడా మేడిగడ్డ మాదిరిగానే ఉన్నాయని అన్నారు. మూడు బ్యారేజీలను పూర్తిగా పరిశీలించి, అవసరమైన చోట తిరిగి రిపేర్లు చేయాలని ఎన్డీఎస్ఏ సూచించిందని వివరించారు.

## 100 డాలర్ల దిశగా క్రూడ్ ఆయిల్

### మళ్లీ భగ్గుమన్న చమురు ధరలు

**న్యూఢిల్లీ, (సింగిడి)**

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు నానాటికీ తీవ్రమవుతుండటంతో అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు మళ్లీ ఆకాశన్నంటుతున్నాయి. బ్రెంట్ క్రూడ్ ఆరు వారాల గరిష్ఠానికి చేరింది. గురువారం ఉదయం బ్యారెల్ ధర 1.5శాతానికి పైగా పెరిగి 95 డాలర్లు దాటి ట్రేడ్ అవుతోంది. ఇక, వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియెట్ క్రూడ్ బ్యారెల్ ధర 88 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఈ ఒక్క నెలలో బ్రెంట్ క్రూడ్ ధర ఇప్పటివరకు దాదాపు 30శాతం పెరగడం గమనార్హం. ఉద్రిక్తతలు ఇలాగే కొనసాగితే చమురు మంటలు మరింత పెరుగుతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. అమెరికా-ఇరాన్ పరస్పర దాడులతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఇప్పట్లో తగ్గేలా కన్పించట్లేదు. ఈ పరిణామాలతో హర్మూజ్‌లో నౌకల రవాణా మళ్లీ నెమ్మదించింది. మరోవైపు, ఎర్ర సముద్రం లో సౌదీ అరేబియాకు చెందిన రెండు చమురు ట్యాకర్లపై హూతీలు దాడులు చేశారు. దీంతో అంతర్జాతీయంగా చమురు సరఫరాకు అంతరా యం వాటిల్లుతుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ చమురు మంటలు, అంతర్జాతీయ పరిణామాలతో దేశీయంగా స్టాక్ మార్కెట్లు గురువారం కూడా నష్టాల్లో కొనసాగుతున్నాయి. ఉదయం 9.40 గంటల సమయంలో సెన్సెక్స్ 300 పాయింట్లు తగ్గి 76,454 వద్ద ట్రేడ్ అవుతోంది. నిఫ్టీ 83 పాయింట్ల నష్టంతో 23,913 వద్ద కొనసాగుతోంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 5 పైసలు పెరిగి 96.48గా ట్రేడ్ అవుతోంది.

### ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కారణంగా

## అమెజాన్, ఉబర్‌లో లేఆఫ్‌లు

అమెజాన్ కొన్ని నెలల క్రితమే వివిధ విభాగాల్లో సుమారు 16 వేల మంది ఉద్యోగులను తొలగించింది. ఈ సారి ఆర్టిఫిషియల్ జనరల్ ఇంటెలిజెన్స్ విభాగంలో లేఆఫ్‌లు ప్రకటించింది. తర్వాతి తరం ఏఐ సిస్టమ్స్‌ను డెవలప్ చేయడం ఈ విభాగం బాధ్యత. వనరులను సమర్థంగా వినియోగించుకోవడం, వినియోగదారులకు మంచి విలువను అందించడంలో భాగంగా ఈ లేఆఫ్‌లు చేపడుతున్నట్లు అమెజాన్ పేర్కొంది. ఏఐ మోడళ్లపై పెద్దమొత్తంలో నిధులు గుమ్మరిస్తున్న వేళ అమెజాన్ ఈ ప్రకటన చేయడం గమనార్హం. మరోవైపు ప్రముఖ రైడ్-హెయిలింగ్ సంస్థ ఉబర్ టెక్నాలజీస్.. తన కస్టమర్ సర్వీస్ విభాగంలో 10 శాతం ఉద్యోగులను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఈ సేవల్లో ప్రక్రియను సులభతరం చేయడం, సామర్థ్యాన్ని పెంచడమే లక్ష్యంగా ఈ లేఆఫ్‌లు చేపడుతున్నట్లు పేర్కొంది. తొలగించిన ఉద్యోగుల స్థానంలో కస్టమర్లతో ఏఐ సంప్రదింపులు జరపనుంది. ఒకప్పుడు కస్టమర్ సర్వీస్ విభాగం పూర్తిగా మనుషులతో నడిచేది. జనరేటివ్ ఏఐ అందుబాటులోకి వచ్చాక ఈ విభాగంలో ఉద్యోగాలు చాలా వరకు ఏఐతో భర్తీ అయ్యాయి.

### పేపర్ లీక్ కేసుల విచారణకు

## ఫాస్ట్-ట్రాక్ కోర్టు

పేపర్ లీక ఘటనల్లో ప్రమేయం ఉన్నవారికి త్వరితగతిన కఠిన శిక్షలు పడేలా చూసేందుకు ఫాస్ట్-ట్రాక కోర్టులను ఏర్పాటు చేయాలని నిర్ణయించామని పేర్కొన్నారు. ఈ విషయంలో అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. విద్యార్థుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు తాము కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. అలాగే మన యువత భవిష్యత్తుకు హాని కలిగించే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు అని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల ప్రయోజనాలను కాపాడటమే తమ తొలి ప్రాధాన్యమని పేర్కొన్నారు. 'మన యువత సంక్షేమం, వారి భవిష్యత్తు కంటే.. ఏదీ ముఖ్యం కాదు! పేపర్ లీకేజీల్లో ప్రమేయం ఉన్నవారికి త్వరితగతిన కఠిన శిక్షలు పడేలా ఫాస్ట్ ట్రాక కోర్టులను ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. దీనికి సంబంధించి అవసరమైన అన్ని చర్యలు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించాను. విద్యార్థు ల ప్రయోజనాలను కాపాడేందుకు మేము తీసుకుంటున్న వరుస చర్యల్లో ఇది భాగం. యువత భవిష్యత్తును దెబ్బతీసేందుకు ప్రయత్నించే వారిని వదిలిపెట్టేది లేదు' అని ప్రధాని చెప్పారు.

ప్రభాతనవ
SINGIDI తెలుగు దినపత్రిక
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
శుక్రవారం
24-7-2026



## విద్యార్థినుల సంక్షేమమే..
# ప్రభుత్వ లక్ష్యం

### యాదగిరిగుట్ట బాలికల వసతిగృహాన్ని మంత్రి ఆకస్మిక తనిఖీ



**ఆలేరు, జూలై 23(సింగిడి):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రభుత్వ బాలికల వసతి గృహాన్ని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, తెలంగాణ రాష్ట్రప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థినులకు అందుతున్న వసతి, ఆహారం, పారిశుధ్యం, భద్రతా ఏర్పాట్లపై క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. తనిఖీలో భాగంగా విద్యార్థినుల విశ్రాంతి గదులు, భోజన శాల, వంటగది, నిల్వ ఉంచిన బియ్యం, పప్పులు, నూనె తదితర వంట సామగ్రి, కూరగాయల నాణ్యతను పరిశీలించారు. అలాగే తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల పరిశుభ్రత, విద్యుత్ సదుపాయం, భద్రతా ఏర్పాట్లు, వసతి గృహ పరిసరాల పరిశుభ్రతపై ఆరా తీశారు. అనంతరం విద్యార్థినులతో మాట్లాడిన మంత్రి కొండ సురేఖ, వారికి అందుతున్న ఆహారం, వసతి, విద్యా వాతావరణం, ఇతర సౌకర్యాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉంటే నిర్భయంగా తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రభుత్వ వసతి గృహాల్లో నాణ్యమైన ఆహారం, పరిశుభ్రమైన వాతావరణం, సురక్షితమైన వసతి కల్పించడం అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, విద్యార్థినుల ఆరోగ్యం, విద్య, సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. వసతి గృహాల్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించి, మెరుగైన సౌకర్యాలు అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో చదువుకునే పరిస్థితులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. అధికారులు ఎప్పటికప్పుడు వసతి గృహాలను తనిఖీ చేస్తూ సేవల నాణ్యతను మెరుగుపర్చాలని సూచించారు.

## మోడీ నివాసం ముందు ధర్నా సిగ్గుచేటు

**అల్వాల్, జూలై 23(సింగిడి):** ఢిల్లీలో జరిగిన లాఠీచార్జి నిరసనగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నివాసమును ముందు విద్యార్థులు కాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, సంఘవిద్రోహ శక్తులుముట్టడించే ప్రయత్నం చేసిన సందర్భంగా నిరసనగా అల్వాల్ బిజెపి శ్రేణులు ఈ సేవవద్ద ఆందోళన నిర్వహించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం చర్చలకు సిద్ధంగా ఉందని దానిని పట్టించుకోకుండా విధ్వంసానికి పాల్పడుతున్నారని నిరసన తెలిపారు. ఈ



కార్యక్రమంలో సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా గోరింటాకు వేడుకలు

**సిద్ధిపేట బ్యూరో , జూలై 23(సింగిడి):** జిల్లా కేంద్రంలోని భారత్ నగర్ లో గల వివేకానంద విద్యాలయంలో గురువారం రోజున ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని విద్యార్థినులకు గోరింటాకు వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను నేటి తరానికి పరిచయం చేయడంలో భాగంగా పాఠశాల యాజమాన్యం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆషాఢ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం వెనుక ఉన్న సాంప్రదాయ, ఆరోగ్యకరమైన ప్రాముఖ్యతను వివరించారు. వర్షాకాలంలో వచ్చే పలు రకాల చర్మ వ్యాధులు, ఇన్ఫెక్షన్ల నుండి గోరింటాకు శరీరానికి రక్షణ



కల్పిస్తుందని సైంటిఫిక్ రీజన్ తెలిపారు. పూర్వీకులు అందించిన ఆచారాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల కరెస్పాండెంట్ లిఖిత, ఉపాధ్యాయులు రత్నమాల, భాగ్యమ్మ, దివ్యవాణి,ఫిర్దోజ్, రింశ,మానుష, అరుణ, భారతి పాల్గొన్నారు.

## సర్ ప్రచార వాహనాన్ని ప్రారంభం

**నాచారం, జూలై 23 (సింగిడి):** నాచారం డివిజన్ బొడ్రాయి వద్ద ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వరలక్ష్మి మరియు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి సర్ అవగాహన ప్రచార వాహనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని టిపిసిసి లేబర్ సెల్ వైస్ ప్రెసిడెంట్ వి.ఎస్. ప్రకాష్ రెడ్డి నిర్వహించారు. అనంతరం పరమేశ్వర్ రెడ్డి నాచారం మరియు హెచ్‌ఎంటీ డివిజన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు ఏర్పాటు చేసిన వివిధ సర్ క్యాంపులను సందర్శించి, ప్రజలకు సర్ ప్రక్రియ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి అర్హులైన ఓటరు తమ వివరాలను సరిచూసుకుని, అవసరమైన ఫారాలను పూర్తి చేసి సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జి. కృష్ణారెడ్డి, హెచ్.ఆర్. మోహన్, రమేష్ గౌడ్, రామ్ రెడ్డి, నాచారం డివిజన్ అధ్యక్షులు రాజు, శ్రీకాంత్ గౌడ్, హెచ్‌ఎంటీ డివిజన్ అధ్యక్షులు



మహేష్ గౌడ్, అశ్వత్థామ రెడ్డి, ఎం. రాజిరెడ్డి, షరీఫుద్దీన్, నర్సింగ్ రావు, రఘు, అజీమ్, ఫిరోజ్, సంతోష్ రెడ్డి, ఖయ్యాం, షాహిద్, రవి యాదవ్, కృష్ణ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, జి. రాకేష్, నిఖిల్ సాయి, శ్రీధర్, బాలరాజ్ తదితర కాంగ్రెస్ నాయకులు, అలాగే మహిళా కాంగ్రెస్ నాయకులు ఉమ, భాతమ్మ, భూలక్ష్మి, భావనా గౌడ్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి అండగా చారిటబుల్ ట్రస్ట్



**ఆమనగల్లు, జూలై 23(సింగిడి):** ఆమనగల్లు మున్సిపాలిటీ 12వ వార్డులో నిరుపేద కుటుంబానికి ఉప్పల వెంకటేష్ చారిటబుల్ ట్రస్ట్ అం డగా నిలిచింది. పసుపులేటి లక్ష్మమ్మ, వెంక టేష్ దంపతుల ఇంటి నిర్మాణంలో భాగంగా, మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తన ట్రస్ట్ ద్వారా స్లాబ్ నిర్మాణానికి అవసరమైన స్టీల్, సిమెంట్ సామగ్రిని 12వ వార్డు కౌన్సిలర్ నాగిళ్ల జగన్ ద్వారా అంద జేశారు.. తమ కష్ట సమయంలో సాయం అందించిన ఉప్పల వెంకటేష్‌కు లక్ష్మమ్మ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్ఐఆర్‌లో పాల్గొనండి.. అభివృద్ధిలో భాగస్వాములు కండి

ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు అమూల్యమైనది

పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

ఎస్ఐఆర్ అవగాహన కోసం 30 ప్రచార రథాలను ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్





**పటాన్చెరు, జూలై 23 (సింగిడి):** ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రతి ఓటు ప్రాణాధారమని, ఓటు హక్కును పరిరక్షించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు నియోజక వర్గంలో అభివృద్ధి నిరంతరం కొనసాగాలంటే అర్హులైన ప్రతి ఓటరు ఎస్ఐఆర్ ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొని, ఆగస్టు 3వ తేదీ లోపు తమ దరఖాస్తులను పూర్తి వివరాలతో సమర్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గురువారం పటాన్చెరు డివిజన్‌లోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్ఐఆర్‌పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 30 ప్రచార రథాలను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజల భాగస్వామ్యంతోనే ఒక ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని, ఆ భాగస్వామ్యానికి తొలి మెట్టు ఓటు హక్కేనని స్పష్టం చేశారు. పటాన్చెరులో శాశ్వతంగా నివసిస్తున్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును కాపాడుకునేందుకు ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో పూర్తి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ ప్రక్రియలో పాల్గొనని వారు తమ విలువైన ఓటు హక్కును కోల్పోయే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజాస్వామ్య బలోపేతానికి, పటాన్చెరు అభివృద్ధి ప్రస్థానంలో భాగస్వాములు కావాలంటే ప్రతి ఓటరు బాధ్యతగా ఎస్ఐఆర్‌లో పాల్గొనాలని కోరారు. నియోజకవర్గ పరిధిలోని తొమ్మిది డివిజన్లు, మూడు మున్సిపాలిటీలు, రెండు మండలాల్లోని ప్రతి వార్డు వరకు ఈ ప్రచార రథాలు చేరుకుని ప్రజలకు ఎస్ఐఆర్‌పై అవగాహన కల్పిస్తాయని తెలిపారు. అలాగే ప్రార్థనా స్థలాలు, క్రీడా ప్రాంగణాలు, విద్యా సంస్థలు, పార్కులు, మార్కెట్లు, పారిశ్రామిక ప్రాంతాలు తదితర ప్రజా ప్రదేశాల్లో వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా ఎస్ఐఆర్ ప్రాముఖ్యతను విస్తృతంగా తెలియజేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దేశంలో కల్లోలం సృష్టించేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలు చేస్తున్నది

- అంబటి బాలేష్ గౌడ్



**దుబ్బాక, జూలై 23 (సింగిడి):** విదేశీ శక్తులతో చేతులు కలిపి దేశంలో అల్లర్లు సృష్టించేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తోందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్ ఆరోపించారు. రాష్ట్ర బీజేపీ పిలుపు మేరకు, కాంగ్రెస్ ఎంపీలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసాన్ని ముట్టడించడాన్ని నిరసిస్తూ దుబ్బాకలో మున్సిపల్ అధ్యక్షుడు గొల్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా అంబటి బాలేష్ గౌడ్ మాట్లాడుతూ, పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సమయంలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న రాహుల్ గాంధీ సభలో చర్చల్లో పాల్గొనకుండా ప్రధానమంత్రి నివాసాన్ని ముట్టడించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రపంచవ్యాప్తంగా భారతదేశ ప్రతిష్ఠ పెరుగుతున్న తరుణంలో, దేశ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా కొందరు దేశ వ్యతిరేక శక్తులతో కలిసి కాంగ్రెస్ పార్టీ దేశంలో అల్లర్లు సృష్టించే ప్రయత్నం చేస్తోందని ఆయన ఆరోపించారు. ఢిల్లీలో జరుగుతున్న నిరసనలపై ప్రతి పౌరుడు ఆలోచించాలని ఆయన కోరారు. పేపర్ లీక్ వంటి ఘటనలపై నిష్పక్షపాత విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. అయితే ఏ నిరసన అయినా శాంతియుతంగా, చట్టబద్ధంగా జరగాలని, హింస, ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం, భద్రతా సిబ్బందిపై దాడులు లేదా ప్రజల్లో ఉద్రిక్తతలు పెంచే చర్యలను ప్రభుత్వం సహించదని హెచ్చరించారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కిష్టంగారి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో విభేదాలను వ్యక్తం చేయడానికి ఎన్నికలు, చట్టబద్ధ నిరసనలు, న్యాయపరమైన ప్రక్రియలు వంటి రాజ్యాంగబద్ధ మార్గాలు ఉన్నాయని అన్నారు. దేశ ప్రతిష్ఠ, సామాజిక శాంతి, ప్రజల ఐక్యతకు భంగం కలిగించేచర్యలను ఏపరిస్థితుల్లోనూ సమర్థించకూడదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు సుంకోజు ప్రవీణ్, అంబటి శివప్రసాద్, గాజుల భాస్కర్, పోగుల భూపాల్, గవ్వల రమేష్, రమేష్ రెడ్డి, రమణారెడ్డి, పెంటం కిషన్, నేహాల్ గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

- రాష్ట్ర నాయకులు కమ్మరి శ్రీను



**దుబ్బాక జూలై 23(సింగిడి):** తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త, నాయకుడు కృషి చేయాలని జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు కమ్మరి శ్రీను పిలుపునిచ్చారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణ కేంద్రంలో జనసేన పార్టీ దుబ్బాక నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం దుబ్బాక జనసేన పార్టీ నాయకులు మరోజు లక్ష్మణ్ చారి ఆధ్వర్యంలో పలువురికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కమ్మరి శ్రీను మాట్లాడుతూ, తెలంగాణ జనసేన పార్టీ ఆదేశాల మేరకు పార్లమెంటరీ నియోజక వర్గ స్థాయిలో సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గజ్వేల్ పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలో సమావేశాల నిర్వహణకు రూట్ మ్యాప్ రూపొందించి, వాటిని విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో జనసేన పార్టీ లేదని విమర్శించే వారికి దుబ్బాకలో జరుగుతున్న భారీ చేరికలే సమాధానమని అన్నారు. "తెలంగాణ ఎవరి జాగీరు?" అనే రాజకీయ విమర్శలకు బదులుగా, "ప్రజల కోసం ఎవరు ఏమి చేశారు, భవిష్యత్తులో ఏమి చేయబోతున్నారు" అనే అంశాలపై చర్చ జరగాలని సూచించారు. గత 50 సంవత్సరాల కాంగ్రెస్ పాలన, 10 సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం కొనసాగుతున్న కాంగ్రెస్ పాలనలోనూ రాష్ట్రానికి ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని ఆయన విమర్శించారు. తెలంగాణ ప్రజలు జనసేన పార్టీకి అవకాశం కల్పిస్తే రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు. రానున్న సమావేశాలను విజయవంతం చేయడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలకు వివిధ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. పార్టీ విస్తరణ, సభ్యత్వ నమోదు, ప్రజా సమస్యలపై పోరాటాల ద్వారా జనసేనను మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సబ్‌స్టేషన్ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలి

- భావన ఋషి సొసైటీ అధ్యక్షుడు సీత ఆంజనేయులు
- హైకోర్టు స్టేటస్ కో ఆదేశాలను పట్టించుకోకుండా పనులు చేపట్టడంపై ఆందోళన



**దమ్మాయిగూడ, జూలై 23 (సింగిడి):** దమ్మాయిగూడ భావన ఋషి కోపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ కి చెందిన సర్వేనెంబర్ 158 లోని స్థలంలో సబ్ స్టేషన్ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని భావన ఋషి సొసైటీ అధ్యక్షుడు సితాంజనేయులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహిం చారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాప్రా సర్కిల్ పరిధి దమ్మాయిగూడ భావన ఋషి కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీకి చెందిన సర్వే నంబర్ 158లోని 2.10 గుంటల స్థలానికి సంబంధించి 2001 నుంచి వివిధ కోర్టుల్లో సాయిబాబా వెల్ఫేర్ అసోసియేషన్, రెవెన్యూ శాఖల మధ్య న్యాయ వివాదాలు కొనసాగుతున్నాయని సొసైటీ అధ్యక్షుడు సీత ఆంజ నేయులు తెలిపారు. 2009లో జీహెచ్‌ఎంసీ లేఅవుట్ ఆమోదం ఇచ్చిన మేరకు ఆ స్థలం సొసైటీ ఆధీనంలో ఉందని ఆయన పేర్కొన్నారు. అయితే రెండేళ్ల క్రితం అప్పటి తహసీల్దార్ సొసైటీ స్థలాన్ని స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించారని, సొసైటీ నుంచి ఎలాంటి అక్రమ డబ్బులు ఇవ్వక పోవడంతో తమకు వ్యతిరేకంగా చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడ్డారని ఆరోపిం చారు. ఇందులో భాగంగా సర్వే నంబర్ 710గా బోర్డు ఏర్పాటు చేయించారని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై జాయింట్ కలెక్టర్ జారీ చేసిన జు2/1774/2025 ఉత్తర్వులను సవాలు చేస్తూ హైకోర్టులో దాఖలు చేసిన డబ్ల్యూ.పీ. నెం. 2225/2026లో 2026 జనవరి 27న స్టేటస్ కో ఆదేశాలు పొందామని తెలిపారు. ఆ ఆదేశాల ప్రకారం సర్వే నంబర్ 158 సర్వేనెంబర్ 710/1లకు సంబంధించిన స్థలంలో ఎలాంటి పనులు చేపట్టకూడదని చెప్పారు. అయితే తహసీల్దార్ సూచనల మేరకు విద్యుత్ శాఖ అధికారులు నిన్న, ఈరోజు జేసీబీలతో భూమి తవ్వించి విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. 25 ఏళ్లుగా కోర్టు వివాదంలో ఉన్న స్థలంలో, అంతేకాక ఇళ్ల మధ్యలో సబ్‌స్టేషన్ నిర్మించడం ప్రజల భద్రతకు ముప్పుగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. హైకోర్టు స్టేటస్ కో ఆదేశాలను గౌరవిస్తూ సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఇచ్చిన కేటాయింపును వెంటనే రద్దు చేసి, చేపడుతున్న పనులను నిలిపివేయాలని భావన ఋషి కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షుడు సీత ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే కోర్టు తీర్పు వెలువడే వరకు వివాదాస్పద స్థలంలో ఎలాంటి నిర్మాణ కార్యకలాపాలు చేపట్టవద్దని సంబంధిత అధికారులను కోరారు.

## అంతర్జాతీయ స్థాయిలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లును అగ్రగామిగా నిలబెడతాం

- క్లబ్ అధ్యక్షుడు లయన్ ఎంగలి బాలకృష్ణ

**ఆమనగల్లు, జూలై 23(సింగిడి):** నాలుగు దశాబ్దాలుగా సమాజ సేవలో విశిష్ట సేవలందిస్తున్న లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లును జిల్లా స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలబెట్టేందుకు కృషి చేస్తామని క్లబ్ అధ్యక్షుడు లయన్ ఎంగలి బాలకృష్ణ అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని లయన్స్ క్లబ్ భవనంలో నిర్వహించిన క్లబ్ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ సేవలను మరింత విస్తృతం చేయడమే తమ లక్ష్యమని, సమాజంలోని నిరుపేదలు, అవసరమైన వారికి నాణ్యమైన సేవలు అందించడం క్లబ్ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ లయన్ సందడి నరేందర్ రెడ్డి, మాజీ జిల్లా గవర్నర్ లయన్ జి. చెన్నకేశవ రెడ్డి, లయన్ ఐ హాస్పిటల్ చైర్మన్ డా. వి. దామోదర్ రెడ్డి హాజరై క్లబ్ చేపట్టనున్న సేవా కార్యక్రమాలను అభినందిస్తూ సభ్యులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా లయన్ ఎంగలి బాలకృష్ణ మాట్లాడుతూ, క్లబ్ సభ్యుల




సహకారంతో నియోజకవర్గ స్థాయిలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరాలు, ఆరోగ్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీటి సౌకర్యం కోసం వాటర్ ట్యాంకుల ఏర్పాటు, విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేయడం, అవసరమైన ప్రాంతాల్లో బస్ షెల్టర్ల ఏర్పాటు వంటి ప్రజోపయోగ కార్యక్రమాలను చేపడతామని వెల్లడించారు. అంతేకాకుండా విద్య, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, యువత ప్రోత్సాహం, సామాజిక సేవ రంగాల్లో వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూ లయన్స్ క్లబ్ సేవలను మరింత విస్తృత స్థాయికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి లయన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి లయన్ జి. శ్రీనివాస్ గుప్తా, జిల్లా చైర్మన్ లయన్ జూలూరి రమేష్, జే. లింగయ్య, ఎం. చంద్రశేఖర్, కంటే ఓంకారం, కే. రామిరెడ్డి, క్లబ్ పీఆర్వో పాషా, సభ్యులు గోవర్ధన్ రెడ్డి, డా. వి. వెంకట్ రెడ్డి, కృష్ణమూర్తి, క్లబ్ సమన్వయకర్త వీరబొమ్మ భిక్షపతి, చేగురి వెంకటేష్, రాజేందర్ యాదవ్, వినోద్, పిప్పళ్ల వెంకటేష్, జల్కం రమేష్, మల్లేష్, జిల్లా చైర్మన్ ఎం. అంజయ్య, సునంద, గుజ్జరి నరసింహ, పురుషోత్తం రెడ్డి, చుక్క అల్లాజీ గౌడ్, రాజేందర్ పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించి సమస్యల పరిష్కారానికి చైర్మన్ హామీ



**ఆమనగల్లు, జూలై 23(సింగిడి):** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని కమల నగర్ ప్రభుత్వ పాఠశాలను మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డి, కౌన్సిలర్ అనూష శ్రీశైలం పాల్గొన్నారు. పాఠశాల ప్రాంగణాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన చైర్మన్, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, మౌలిక వసతుల లోపాలపై ఉపాధ్యాయులతో చర్చించారు. పాఠశాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసి, తక్షణమే సమస్యలను పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఆంజనేయులు, కౌన్సిలర్ మహేష్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## తీజ్ పండుగకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



**ఆమనగల్లు, జూలై 23(సింగిడి):** కడ్తాల్ మండలం, బోయినిగుట్ట తండా సరికొండ గ్రామపంచాయతీ నుండి సర్పంచి అద్దాల మహేందర్ ఆధ్వర్యంలో బోయినిగుట్ట తండానాయకులు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ నెల 26న జరగనున్న మొలకల పండుగ, తిజ్ పండుగ వేడుకలకు ఎమ్మెల్యేతో పాటు కడ్తాల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బోయినిగుట్ట కాంగ్రెస్ పార్టీ నాయకులు, తాండా పెద్దలు, సరికొండ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటీసీ, ఎంపీటీసీ అద్దాల రాములు, నేనావత్ చంద్రు, చినావత్ కిషన్, గోపాల్, నేనావత్ మోతిలాల్, నేనావత్ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల సేవలను వినియోగించుకోవాలి

జిల్లా వైద్యాధికారి డాక్టర్ ధనరాజ్



**మిరుదొడ్డి , జూలై 23(సింగిడి):** అంటు వ్యాధులు, కీటక జనిత వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి ధనరాజ్ ఆదేశించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన గురువారం రోజున ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రిలో మందుల నిల్వ, రోగులకు అందుతున్న సేవలను ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో అధికంగా వ్యాప్తి చెందు డెంగ్యూ, విరేచనాల విషయంలో ప్రజలను అప్రమత్తం చెయ్యాలని, వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పారిశుధ్యం అవశ్యకతపై అవగాహన పెంచాలని సూచించారు. జ్వరం కేసులకు అవసరమైన పరీక్షలు నిర్వహించాలని, టిడి హబ్ కు రక్త నమూనాలను పంపాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల వ్యాప్తి నిరోధానికి పంచాయితీ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శితో పాటు గ్రామస్థాయి అధికారుల సహకారం తీసుకోవాలని చెప్పారు. ఇంటింటికి జ్వరం సర్వేను పకడ్బందీగా నిర్వహించడానికి ఆశ వర్కర్ లను ప్రోత్సహించాలని సూచించారు. జ్వరము కేసులకు రాపిడ్ పరీక్షలు చేసి మందులు అందించాలని, జ్వరం తగ్గే వరకు ఫాలో అప్ చేయాలన్నారు. వర్షాలతో ఈగలు, దోమల వ్యాప్తి పెరుగుతుందని, దీనితో ప్రజలు రోగాల బారిన పడతారని చెప్పారు. దోమల వ్యాప్తిని లార్వా దశలోనే అరికట్టాలన్నారు. దోమల నియంత్రణకు పంచాయతీ సిబ్బంది సహకారంతో మురుగు నీటి నిల్వలు, నీటి గుంతల నిర్మూలనకు చర్యలు చేపట్టాలని సూచించారు. అనం తరం ఆసుపత్రిలో ల్యాబ్, ఫార్మసీ రికార్డులను పరిశీలించి, చికిత్సలు పొందుతున్న రోగులతో మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రుల సేవలను వినియోగించుకోవాలని, ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి డబ్బులు వృధా చేసుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో ఆయుష్ డాక్టర్, ఎమ్ ఎల్ ఎచ్ పి మౌనిక, ఫార్మసీ శ్రీనివాస్, టెక్నిషియన్ రవీందర్, ఎస్ ఎన్ కవిత, సిబ్బంది ఉన్నారు.

# విశ్వ నరుడు గుర్రం జాషువా

## నేడు కవి కోకిల వర్ధంతి

ఒక అంటరాని వాడు, పవిత్రమైన హిందూ గ్రంథాలు ,కావ్యాలు చదువు తున్నాడని ఇటు హిందూ ఛాందసులు కన్నెర్రజేస్తే, క్రైస్తవుడై వుండి హిందూ నాటకాలు రాసి హిందూ మత ప్రచారానికి తోడ్పడు తున్నాడని క్రైస్తవ మతాధిపతుల ఆగ్రహానికి గురైనాడు జాషువా. ఒక వంక దారిద్ర్యం, మరోవంక కుల మత వివక్ష. బాల్యంనుంచే జాషువా ఎన్నో అవమానాల్ని, అవ హేళనల్ని, ఛీత్కారాలను ఎదుర్కొన్నాడు. చిన్నతనం నుంచే తిరగబడే తత్త్వంతో వీటన్నింటినీ అధిగమించిన జాషువా, విద్యార్థి దశనుంచే వ్యంగ చిత్రాలు గీయడం, గొల్లసుద్దులు పాడుకోవడం, లలిత కళల పట్ల ఆసక్తి పెంచు కొన్నాడు. దీపాల పిచ్చయ్యశాస్త్రి, జూపూడి హనుమచ్ఛాస్త్రి వంటి కొందరు జాషువా ఉన్నతికి తోడ్పడితే, మరి కొందరు జాషువాను కులం పేరుతో తీవ్రంగా అవమానించారు. జీవితంలో ఎన్నోసార్లు, ఎన్నోచోట్ల జాషువా కులం తెలుసుకొని అవమానించినా, ఆవేదనకు లోనైనా, నిరుత్సాహ పడక, "కళకు కుల మతాలున్నాయా?" అని ప్రశ్నిస్తూ, ఆత్మస్థైర్యంతో ఎదుర్కొని గొప్పకవిగా ఖ్యాతిని పొందారు. "విశ్వనరుడ నేను" అని సామాజిక వాస్తవికతను



నిర్భయంగా చాటాడు. పుట్టుకతో దళితుడైనా, పట్టుదలతో కవిశేఖరుడై, నవయుగ కవిచక్రవర్తై, తమ కవితా ప్రతిభతో తెలుగు సాహితీ లోకంలో ప్రజ్వరిల్లిన తేజోమూర్తి జాషువా. ఆయన సమకాలీన కవిత్వ ఒరవడి యైన భావ కవిత్వపు రీతి నుండి పక్కకు జరిగి, సామాజిక ప్రయోజనం ఆశించి రచనలు చేశాడు. జాషువా 1895, సెప్టెంబర్ 28 న గుర్రం వీరయ్య, లింగమ్మ దంపతులకు ఆంధ్ర ప్రదేశ్ లోని గుంటూరు జిల్లా వినుకొండ మండలం చాట్రగడ్డపాడులో జన్మించాడు. తండ్రి యాదవులు, తల్లి మాదిగ. మూఢాచారాలతో నిండిన నాటి సమాజంలో అవమానాలకు లోనైనాడు. అయినా జాషువా ఊరుకొనే వాడు కాదు, తిరగ బడేవాడు. అగ్రవర్ణాల పిల్లలు కులం పేరుతో హేళన చేస్తే, తిరగబడి వాళ్ళను కొట్టాడు. 1910లో మేరీని పెళ్ళి చేసు కున్నాడు. అయినా ఆయన కుటుంబాన్ని క్రైస్తవ సమాజం నుండి బహిష్కరించారు. మిషనరీ పాఠశాలలో నెలకు మూడు రూపాయల జీతంపై ఉద్యోగం చేసేవాడు. తర్వాత రాజమండ్రి వెళ్ళి 1915-16 లలో అక్కడ సినిమా వాచకుడిగా పని చేసాడు. టాకీ సినిమాలు లేని ఆ రోజుల్లో తెరపై జరుగుతున్న కథకు అనుగుణంగా నేపథ్యంలో కథను, సంభాషణలను చదువుతూ పోవడమే ఈ పని. తరువాత గుంటూరులోని లూథరన్ చర్చి నడుపుతున్న ఉపాధ్యాయ శిక్షణాలయంలో ఉపాధ్యాయుడిగా 10 సంవత్సరాల పాటు పనిచేసాడు. తరువాత 1928 నుండి 1942 వరకు గుంటూరు లోనే ఉన్నత పాఠశాలలో తెలుగు పండితుడిగా పనిచేసాడు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో యుద్ధ ప్రచారకుడిగా కూడా పనిచేసాడు. 1957-59 మధ్య కాలంలో మద్రాసు రేడియో కేంద్రంలో కార్యక్రమ నిర్మాతగా పని చేసాడు. చిన్నతనం నుండి జాషువాలో సృజనాత్మక శక్తి ఉండేది. బాల్య స్నేహితుడూ, తరువాతి కాలంలో రచయితా అయిన దీపాల పిచ్చయ్య శాస్త్రి సాహచర్యంలో ఆయనకు కవిత్వంపై ఆసక్తి కలిగింది. జూపూడి హనుమచ్ఛాస్త్రి వద్ద మేఘసందేశం,రఘువంశం, కుమార సంభవం నేర్చుకున్నాడు. జాషువా 36 గ్రంథాలు, మరెన్నో కవితా ఖండికలు రాసాడు. కళకు కులమతాలున్నాయా? అంటూ జాషువా ప్రశ్నిస్తూ-- "నా కవితా వధూటి వదనంబు నెగాదిగ జూచి, రూపు రేఖా కమనీయ వైఖరులు గాంచి భళీభళీ; యన్నవారే, మీదేకుల మన్న ప్రశ్న వెలయించి, చివాలున లేచిపోవుచో బాకున గ్రుమ్మినట్లగున్ పార్థివ చంద్ర! వచింప సిగ్గగన్!" అంటూ వెంకటగిరి రాజా గారికి తన ఆవేదన చెప్పుకున్నాడు. "కుల మతాలు గీచుకున్న గీతలు జొచ్చి పంజరాన గట్టు వడను నేను నిఖిలలోక మెట్లు నిర్ణయించిన నాకు తరుగు లేదు విశ్వనరుడ నేను'. అయితే కవిత్వాన్ని ఆయుధంగా చేసుకుని ఈ మూఢాచారాలపై తిరగబడ్డాడు. జాషువా, ఛీత్కారాలు ఎదురైన చోటే సత్కారాలు పొందాడు. అగ్రవర్ణ దురహంకారాలను చవి చూసిన జాషువా సౌమ్య పదజాలం తోనే వాటిని ఎదిరించాడు. ఓ సందర్భంలో ఆయనే చెప్పినట్లు "నాకు గురువులు ఇద్దరు... పేదరికం, కులమత బేధం. ఒకటి సహనాన్ని నేర్పితే, రెండవది నాలో ఎదిరించే శక్తిని పెంచింది. "ఆయన కవిగా, వ్యక్తిగా విరాట్రూప ప్రదర్శనకు నేపథ్యాలు. ఆయన క్రమంగా ఆయన నాస్తికత్వం వైపు జరిగాడు. బాల్య స్నేహితుడు, తరువాతి కాలంలో రచయిత అయిన దీపాల పిచ్చయ్య శాస్త్రి సాహచర్యంలో ఆయనకు కవిత్వంపై ఆసక్తి కలిగింది. జూపూడి హనుమచ్ఛాస్త్రి వద్ద మేఘసందేశం, కుమార సంభవం, రఘు వంశం నేర్చుకున్నాడు. జాషువా 36 గ్రంథాలు, మరెన్నో కవితా ఖండికలు వ్రాశాడు. వాటిలో ప్రముఖమైనవి... క్రీస్తుచరిత్ర , గబ్బిలం, పిరదౌసి, రుక్మిణీ కళ్యాణం, శ్మశాన వాటిక, వివేకానంద, జేబున్నీసా, నాగార్జున సాగరం, కాందిశీకుడు. 'నా కథ' పేరుతో ఆత్మకథను కూడా వ్రాసు కున్నారు. ఆయన మనో భావాన్ని దళిత యువకుడి ద్వారా చక్కగా చెప్పాడు."వాని నుద్ధరించు భగవంతుడే లేడు, మనుజెడెట్లు వాని గనికరించు, వాడు జేసికొన్న పాపకారణ మేమో యింత వరకు వాని కెరుకలేదు."''ఆ యభాగ్యుని రక్తంబు నాహరించి యినుపగజ్జెల తల్లి జీవనము సేయు, గసరి బుసకొట్టు నాతని గాలిసోక నాల్గు పడగల హైందవ నాగరాజు". ఇలా చెప్పుకుంటూ పోతే, ప్రతి పద్యాన్ని ఉదహరించ వచ్చు."సుకవి జీవించు ప్రజల నాల్కల యందు" అనే ఈ పద్యంలో కవిలోకానికి జాషువా సముచిత స్థానం కల్పించాడు. తిరుపతి వెంకట కవులలో ఒకరైన చెళ్ళపిళ్ళ వెంకట శాస్త్రి, జాషువా కాలికి గండ పెండేరం తొడిగి "ఈ కవీశ్వరుని పాదం తాకి నా జన్మ ధన్యం చేసుకున్నాను" అన్నాడు. అది తనకు లభించిన "అత్యున్నత పురస్కారం"గా జాషువా భావించాడు. 1964లో క్రీస్తు చరిత్రకు "కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు" లభించగా, ఆంధ్ర ప్రదేశ్ శాసన మండలి సభ్యునిగా నియమితుడయ్యాడు.

1970లో ఆంధ్ర విశ్వ విద్యాలయము కళాప్రపూర్ణ బిరుదుతో సత్కరించింది. భారత ప్రభుత్వము పద్మభూషణ పురస్కారం అందజేసింది. విశ్వనాథ సత్యనారాయణ, జాషువా ఒక మధుర కవి అని, ఒకానొక మాధుర్యం ఆయన కవిత్వంలో శారదాదేవి అనుగ్రహం చేత లభించిందని అన్నాడు. "ఆయన వ్రాసిన శిశువు (పాపాయి) అనే ఖండికను ఘంటసాల అద్భుతంగా గానం చేశారు. ఈ సందర్భంలో ఈ పాట రికార్డింగ్ జరిగే సమయంలో జాషువా, ఘంటసాల యింటికి వెళ్ళి, బయట అరుగు మీద కూర్చున్నారట. ఘంటసాల, బయటకు వచ్చి, "ఏమిటండీ! బయటనే కూర్చున్నారు" అని అడిగితే, "నేను అంటరాని కులమునకు చెందిన వాడను, మీరు బ్రాహ్మణులు, మీ అనుమతి లేకుండా లోపలి ఎలా రాగలను?" అన్నారట జాషువా. అందుకు, ఘంటసాల "నాకు అటువంటి పట్టింపులు లేవు, మీరు స్వేచ్ఛగా లోపలి రావచ్చు. పైగా మీరు సరస్వతీ పుత్రులు. మీరు అంటరాని వారైతే, సరస్వతీ దేవి కూడా అంటరానిదనే కదా అర్థం!" అని చెప్పియింటి లోకి సాదరంగా తీసుకొని వెళ్ళి, తన సహృదయాన్ని చాటుకొన్న ధన్యజీవి ఘంటసాల. కవితా విశారద, కవికోకిల, కవి దిగ్గజ - నవయుగ కవి చక్రవర్తి, మధుర శ్రీనాథ, విశ్వకవి సామ్రాట్ గా ప్రసిద్ధు డయ్యాడు. "వడగాల్పు నా జీవితమైతే, వెన్నెల నా కవిత్వం" అని జాషువా అన్నది అక్షర సత్యం. "రాజు మరణించె నొక తార రాలిపోయె, సుకవి మరణించె నొక తార గగనమెక్కె, రాజు జీవించు రాతి విగ్రహముల యందు, సుకవి జీవించు ప్రజల నాల్కల యందు". "సత్కవీంద్రుని కమ్మని కలము, నిప్పులలోన గఱగిపోయె ! యిచ్చోట; నే భూము లేలు రాజన్యుని యధికార ముద్రిక లంతరించె! యిచ్చోట; నే ల్గంత యిల్లాలి నల్లపూసల సౌరు, గంగలో గలిసిపోయె! యిచ్చోట; నెట్టి పేరెన్నికం గన్నఁగొన్న చిత్ర లేఖకుని కుంచియ, నశించె! ఇది పిశాచులతో నిటాలేక్షణుండు గజ్జె గదలించి యాడు రంగస్థలంబు; ఇది మరణ దూత తీక్షణమౌ దృష్టు లొలయ నవనీఁ బాలించు భస్మ సింహాసనంబు". స్మశాన వాటిక లోని ప్రతి పద్యం మన గుండెలను పిండుతుంది. చివరికి జూలై 24, 1971న గుర్రం జాషువా లోకం వదిలి వెళ్ళారు. కాని ఆయన మరణవార్త బయటి ప్రపంచానికి చెప్పని ఇంటి వాతావరణం. అంతిమ యాత్ర అయిన వారు వెంట లేకుండా సాగింది. సమాజం ఆయనను చిన్న చూపు చూసింది, దూరంగా పెట్టిందని మధనపడిన జాషువా చివరి దశలో కుటుంబ సభ్యులు ఆయనను దూరం చేశారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండి పెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**

# ఎడిటోరియల్

Editorial

యువత ఆక్రోశానికి..

## సమాధానమేదీ?

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం ప్రారంభం అయ్యాయి. వరుసగా నాలుగోరోజు కూడా ఉభయ సభల్లో గందరగోళం నెలకొంది. సమావేశాలు సజావుగా సాగడం లేదు. నీట్ లీకేజీపై ధర్మేంధ్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో కాక్రోచ్ జనతాపార్టీ ఆందోళనలకు దిగింది. నీట్ లీకేజీకి బాధ్యతగా కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో సంసద్ చలో ఆందోళనకు పిలుపునిచ్చింది. వారి ఆందోళనలో వందశాతం న్యాయం ఉంది. ఎందుకంటే పరీక్షలను కూడా సక్రమంగా నిర్వహించలేని అసమర్థులు... పాలకులు అయినప్పుడు ప్రజలు స్పందిస్తారు. నిలదీస్తారు. నీట్ పరీక్ష వల్ల జరిగిన గందరోగళం ఎందరినో బలితీసుకుంది. ఎందరో తల్లిదండ్రులు క్షోభకు గురయ్యారు. దీనిని ఓ చిన్న సమస్యగా ప్రభుత్వం భావించి ఉండవచ్చు. కానీ విద్యార్థులకు మాత్రం ఇది జీవన్మరణ సమస్య. ఇకపోతే నాలుగు రోజులుగా గందరగోళం జరుగుతున్నా ప్రధాని మోడీ మౌనం వీడడం లేదు. కేవలం ఎక్స్ వేదికగా కఠినంగా వ్యవహరిస్తామని, నీట్ దోషుల కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేస్తామని ప్రకటించి చేతులు దులుపుకున్నారు. దేశంలో ఓ పెద్ద ఆందోళన జరుగుతంటే ఇదేనా ప్రధానిగా ఉన్న వ్యక్తి చేయాల్సిన పని. మణిపూర్ అల్లర్లు, ఢిల్లీలో రైతుల ఆందోళన, నీట్ పరీక్షా పేపర్ లీకేజీ, అయోధ్య విరాళాల చోరీ..ఇటీవల వరుసగా జరిగిన సంఘటనలు దేశాన్ని కుదిపేస్తున్నాయి. వీటిపై పార్లమెంటులో చర్చించడం జరగాలి. ప్రధాని మోడీ మౌనం వీడి పార్లమెంట్‌కు వచ్చి, నేరుగా సమాధానం చెప్పాల్సిన ముఖ్యమైన అంశాలు. దివంగత ప్రధాని మన్మోహన్ సింగ్‌ను మౌనమునిగా విమర్శించిన మోడీ ఇప్పుడు అంతకు మించి మౌనంగా మారారు. పార్లమెంట్ జరుగుతన్నా రాకుండా చోద్యం చూస్తూ ఎక్స్‌లో పోస్టులు పెట్టడం సరికాదు. ఇక్కడ సమాధానం చెప్పడం అంటే దేశప్రజలకు సమాధానం చేరవేయడంగా గుర్తించాలి. బాధ్యతగల ప్రధానిగా మోడీ పార్లమెంట్‌కు వచ్చి సమాధానం ఇవ్వాలి. కానీ అలా జరగడం లేదు. ఇంతకన్నా దౌర్భాగ్యం మరోటి లేదు. ఆయన వందిమాగధులు ఇదంతా విపక్షాలతో తమకున్న పంచాయితీలాగా సవాళ్లు విసరుతున్నారు. దేశం తీవ్ర ఆందోళనలో ఉంటే ఇదేనా పాలక పార్టీ వ్యవహరించే తీరు. ఇకపోతే దేశంలోని వ్యవస్థల్లో అవినీతి పాతుకుపోయిందనడానికి నీట్ పేపర్ లీకేజీ వంటివి పరాకాష్టగా చూడాలి. అవినీతి అన్నది రాజకీయ నాయకుల హక్కుగా మారింది. ప్రజలను ఏమార్చి, అధికారం చేపట్టగానే, ఓటు బ్యాంకు రాజకీయాలు తప్ప దేశహితం, దేశాన్ని ముందుకు తీసుకుని వెళ్లేందుకు అసవరమైన నిర్ణయాలు తక్కువే జరుగుతున్నాయి. ఇటీవల రామమందిరంలో విరాళాల చోరీ ఘటన తెలిసిందే. అవినీతి కేసుల్లో దోషులకు మరణశిక్ష విధించాలి. అవినీతి సాధారణమేనని సగటు భారత పౌరులు ఆలోచించే పరిస్థితి నెలకొన్నది. దొరికే వరకు కూడా ఇది తప్పు అని కూడా భావించడంలేదు. వ్యవస్థలో అవినీతిని రూపుమాపాలని ప్రభుత్వం నిజంగా భావిస్తే, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి. చట్టాన్ని సవరించాలి. దోషులకు మరణ శిక్ష విధించేలా మార్పులు చేయాలి. ఉన్న చట్టాలతోనే కఠిన శిక్షలు విధించాలి. ఇకపోతే దేశంలో విద్యా వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందనడంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు. గత పదేళ్లలో ఏకంగా 152 పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. సగటున నెలకు ఒక పేపర్ లీక్ అవుతున్నా బాధ్యులైన వారికి పడిన శిక్షలు మాత్రం సున్నా అని ధ్వజమెత్తారు. నిజంగానే ఇది ముమ్మాటికీ నిజం. నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీకి నిరసనగా శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడానికి ముందే ప్రధాని మోడీ పార్లమెంటులో స్పందించి ఉంటే ఈ గందరగోళం చెలరేగేది కాదు. ప్రతి ఆందోళనను రాజకీయ కోణంలో చూడడం, విపక్షాలను తిట్టిపోయడం వల్ల సమస్యలను పాలకులు గుర్తించడం లేదు. ఒకప్పుడు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిన భారత విద్యా వ్యవస్థ.. అక్రమాలు, లీకేజీలకు నిలయంగా మారింది. దేశంలో పేపర్ లీకేజీలు ఒక పెద్ద మాఫియాగా మారాయి. దీని వెనుక ఉన్న బడాబాబులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతూ వస్తోంది. జంతర్ మంతర్ వద్ద భారతీయ యువత నిరసనలను సీరియస్‌గా తీసుకోవాల్సి ఉండగా, దానిని అణచివేయడం ఎలా అన్న ఆలోచననే అధికారపక్షం ఆలోచన చేయడం సరికాదు. నిరసనల్లో లక్ష మందికి పైగా యువకులు, విద్యార్థులు పాల్గొని ఉంటారని ఫోటోలు స్పష్టంగా సూచిస్తున్నాయి. తొలుత ఒక మార్చ్‌గా అనుకున్నది తరువాత నిరసన ప్రదర్శనగా పరిణమించింది. ఎంతోకాలంగా ఆగ్రహంతో ఉన్న యువత ఈ అవకాశాన్ని అనుకూలంగా తీసుకుని, వెల్లువెత్తి జనసంద్రంగా మారినట్లు మనకు కనిపిస్తోంది. మన దేశంలో రాజకీయ పార్టీల ర్యాలీలకు డబ్బులు, ఇతర ప్రలోభాలతో జనాన్ని సమీకరించడం పరిపాటి. అయితే ఈ నిరసన ప్రదర్శన అలా జరగలేదు. జంతర్ మంతర్‌కు చేరిన వారందరూ తమకు తాముగా స్వచ్ఛందంగా వచ్చినవారే.

ప్రతి ఒక్కరూ సామాజిక మాధ్యమాలలో విజ్ఞప్తులకు ప్రతిస్పందించి స్వచ్ఛందంగా వచ్చినవారే. ఎవరి ప్రయాణ ఏర్పాట్లు వారే చేసుకుని, సుదూర ప్రాంతాల నుంచి నడిచి వచ్చినవారు చాలామంది ఉన్నారు. ఇంకో ముఖ్య విషయమేమంటే వచ్చిన వారిలో యువ మహిళల శాతం అత్యధికంగా ఉండడం. ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొన్నవారిలో అత్యధికులు ఇటువంటి నిరసనలలో తొలిసారి పాల్గొన్నవారే కావడం మరో వాస్తవం. కేవలం నీట్ తదితర ప్రశ్నపత్రాల లీక్‌కు రగిలిపోయి మాత్రమే యువత జంతర్ మంతర్ వద్ద ధర్నాకు రాలేదని ఖచ్చితంగా చెప్పవచ్చు.

సమస్యలను గుర్తించి పాలకలు తమ తీరును మార్చుకోవాలి. ఇది కేంద్ర రాష్ట్రాల పాలకలుకు ఓ హెచ్చరిక కావాలి. అలాగే ఈ యువ నిరసన ఒక ఆరంభం మాత్రమే. ఇది దావానలంలా విస్తరించినా ఆశ్చర్య పోనవసరం లేదు. పాలకులు బుద్ధి తెచ్చుకుని మారకపోతే యువత చరిత్ర సృష్టిస్తుందని చెప్పక తప్పదు.

## ఆదాయ పన్ను ఎగవేత దారులు దేశ ద్రోహులే!

24 జూలై 1860 రోజున 'సర్ జేమ్స్ విల్సన్' చొరవతో తొలిసారి ఆదాయ పన్ను విధానాన్ని ప్రారంభించబడి, దేశ ఆర్థిక చరిత్రలో ఒక విప్లవాత్మక ఘట్టంగా నిలిచి పోయింది. వ్యక్తులు, వ్యాపార సంస్థల ఆదాయాన్ని బట్టి ప్రతి ఆర్థిక సంవత్సరం నిర్ణీత పన్నులను వసూలు చేయడాన్ని "ఆదాయ పన్ను" లేదా "ఇన్‌కమ్ ట్యాక్స్" అని అంటున్నాం. తర్వాత ఆదాయ పన్ను వసూళ్ల విధానంలో విప్లవాత్మక మార్పులు రావడానికి 1860 ఆదాయ పన్ను విధానం పునాదిగా "ఇన్‌కమ్ టాక్స్ చట్టం, 1922" అమలులోకి వచ్చింది.

**ఆదాయ పన్ను శాఖలో విప్లవాత్మక మార్పుల చరిత్ర:**

1946లో గ్రూప్ - ఏ స్థాయి అధికారులను నియమించి వారికి బొంబాయి, కలకత్తాల్లో శిక్షణ ఇవ్వడం జరిగింది. 1957లో "ఇండియన్ రెవిన్యూ సర్వీసెస్ స్టాఫ్ కాలేజీ" స్థాపనతో ఆదాయ పన్ను వృత్తిలో విప్లవాత్మక మార్పులకు అవకాశం ఏర్పడింది. 1981లో ఎలక్ట్రానిక్ చాలాన్ విధానం, కంప్యూటరైజేషన్ ప్రక్రియ ప్రవేశపెట్టబడింది. 2009లో బెంగుళూరులో "సెంట్రల్ ప్రాసెసింగ్ సెంటర్" రావడంతో ఒకే సారి అనేక ప్రక్రియలు చేయడం సుసాధ్యం అయ్యింది. 2014లో జాతీయ స్థాయిలో ఆదాయ పన్ను వెబ్‌సైట్ రావడం, 2020లో "వివాద్? సె విశ్వాస్ స్కీమ్" ప్రవేశ పెట్టడంతో పలు సమస్యలకు పరిష్కారాలను సులభంగా ఇవ్వడం జరుగుతున్నది. 2021లో ఈ-ఫైలింగ్ పోర్టల్‌ను ప్రారంభించారు.

**సాలీనా రూ: 20 లక్షల కోట్లకు పైగా పన్ను వసూళ్లు:**

నేడు అర్హత కలిగిన పౌరుల నుంచి వేతనాలు, గృహ ఆస్తులు, వ్యాపారాలు, వృత్తులు, క్యాపిటల్ గేయిన్స్, ఇతర మార్గాల్లో ఆదాయాల నుంచి నిర్ణయించిన నిష్పత్తిలో ఇన్‌కమ్ టాక్స్ వసూలు చేయడం జరుగుతోంది. ఒక నాడు భారత కేంద్ర ప్రభుత్వం సాలీనా రూ: 30 లక్షల పన్ను వసూళ్లు నమోదు కాగా, 2023-24లో రూ: 12.01 లక్షల కోట్లు, నేడు దాదాపు రూ: 20 లక్షల కోట్ల ఆదాయ పన్నుల వరకు వసూలు చేసే స్థాయి వచ్చింది. దేశాభివృద్ధి, దేశ భద్రత, పౌర సేవలు, ఆర్థికాభివృద్ధి రంగాలకు ఈ ఆదాయ పన్ను వసూళ్లను ఖర్చు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నది.

నేటి ఆధునిక పౌర సమాజంలో ఆదాయ పన్నులను ఎగవేత ఓ గర్వంగా తీసుకోబడుతున్నది. ఏ ఇతర ప్రభుత్వ రంగ విభాగంలో లేని నేరస్థులు నేడు ఆదాయ పన్నుల శాఖలో ఉన్నట్లు విశ్లేషిస్తున్నారు. ఒక దేశభక్తి కలిగిన పౌరుడిగా అర్హత కలిగిన ప్రతి పౌరుడు తన వార్షిక ఆదాయాన్ని బట్టి పన్నులు చెల్లించడానికి ముందుకు రావాలని కోరుకుందాం, ఆదాయ పన్ను చెల్లించే పౌరులను మనసుల్లోన సన్మానించుకుందాం.

**ఆచార్య : బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

# ప్రశ్నించే యువత... పరీక్షకు నిలిచిన ప్రజాస్వామ్యం

"చరిత్ర గమనాన్ని మార్చడానికి గొప్ప శక్తులు అవసరం లేదు. తమ లక్ష్యంపై మొక్కవోని విశ్వాసంతో రగిలిపోయే కొద్దిమంది వ్యక్తుల సమూహం కూడా మార్పును సాధ్యం చేయగలదు" అనే మహాత్మా గాంధీ మాటలు నేటి భారత పరిస్థితుల్లో మరింత ప్రాసంగికంగా కనిపిస్తున్నాయి. ప్రజాస్వామ్యంలో మార్పు అధికార కేంద్రాల నుంచి కాదు, ప్రజల ఆవేదన నుంచి పుడుతుంది. అన్యాయం ఎదురైనప్పుడు ప్రశ్నించే గొంతులోనే ప్రజాస్వామ్య స్ఫూర్తి ప్రతిధ్వనిస్తుంది.



నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారం కేవలం ఒక పరీక్షలో జరిగిన అవకతవక మాత్రమే కాదు. అది లక్షలాది మంది విద్యార్థుల శ్రమ, కుటుంబాల ఆశలు, విద్యా వ్యవస్థపై ఉన్న నమ్మకానికి తగిలిన గట్టి దెబ్బ. ఇలాంటి సంఘటనలు రాజ్యాంగం హామీ ఇచ్చిన సమాన అవకాశాల సూత్రాన్నే ప్రశ్నార్థకం చేస్తాయి. అందుకే ఈ వ్యవహారంపై బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో ప్రారంభమైన నిరసన దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

ఈ ఉద్యమానికి ముందున్న "కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ)" ఎన్నికల రాజకీయాల కోసం ఏర్పడిన పార్టీ కాదు. నిరుద్యోగం, పరీక్షలలో అవకతవకలు, అవకాశాల కొరత, పెరుగుతున్న అసమానతలు, ప్రభుత్వ నిర్లక్ష్యంతో విసిగిపోయిన యువతకు ఇది ఒక భావోద్వేగ వేదికగా మారింది. ఈ ఉద్యమంలో పాల్గొన్న యువత స్వచ్ఛందంగా, తమ ఖర్చులతో, సోషల్ మీడియా ద్వారా పరస్పరం సమన్వయం చేసుకుని ఢిల్లీ చేరుకోవడం నేటి యువతలో పెరుగుతున్న పౌర చైతన్యానికి నిదర్శనం. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఇచ్చిన "సంసద్ చలో" పిలుపుతో వేలాది మంది యువత పార్లమెంట్ వైపు కదలడం ప్రభుత్వాన్ని అప్రమత్తం చేసింది. భారీ పోలీసు బందోబస్తు, బారికేడ్లు, మెట్రో స్టేషన్ల మూసివేత, ఇంటర్నెట్ సేవల నిలిపివేత, లాఠీచార్జి, టియర్ గ్యాస్ వంటి చర్యలు చోటుచేసుకున్నాయి. అనేక మంది గాయపడ్డారు. ఈ పరిణామాలు ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసన హక్కు ఎంతటి పరీక్షను ఎదుర్కొంటుందో గుర్తు చేశాయి.

ప్రజాస్వామ్య ప్రభుత్వాల బలం కేవలం చట్టాలలో ఉండదు; ప్రజల విశ్వాసంలో ఉంటుంది. లాఠీలు భయాన్ని కలిగించవచ్చు కానీ విశ్వాసాన్ని కాదు. టియర్ గ్యాస్ ప్రజలను చెదరగొట్టవచ్చు కానీ వారి మనసుల్లోని ప్రశ్నలను చెరిపేయలేదు. అందువల్ల ప్రజల అసంతృప్తిని అణచివేయడం కన్నా వినడం ప్రభుత్వ బాధ్యత.

ఈ ఉద్యమంలో పాల్గొంటున్న యువతను సంప్రదాయ రాజకీయ విభజనలతో అర్థం చేసుకోవడం సాధ్యం కాదు. వారు వామపక్షమా, దక్షిణపక్షమా అన్నది కాదు, తమ భవిష్యత్తు భద్రంగా ఉందా అన్నదే వారి ప్రధాన ప్రశ్న. ఉద్యోగాల కొరత, పోటీ పరీక్షలలో అవకతవకలు, పెరుగుతున్న జీవన వ్యయం, అవకాశాల అసమానత, ప్రభుత్వ వ్యవస్థలపై తగ్గుతున్న నమ్మకం వంటి అంశాలే వారి ఆందోళనలకు కారణం. ఈ ఉద్యమంలో లడఖ్‌కు చెందిన పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన నిరాహార దీక్ష దేశవ్యాప్తంగా దృష్టిని ఆకర్షించింది. ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించినా నిరసన కొనసాగించడం ఉద్యమానికి నైతిక బలం చేకూర్చింది. వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం కన్నా వారు లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పడమే ప్రభుత్వ బాధ్యత అనే భావన మరింత బలపడింది.

**"కాక్రోచ్" అనే పదాన్ని అవమాన సూచికగా ఉపయోగించిన సందర్భాన్ని ఉద్యమకారులు తమ ఆత్మగౌరవానికి ప్రతీకగా మార్చుకోవడం కూడా గమనార్హం. చరిత్రలో అనేక ఉద్యమాలు అవమానకర పదాలనే ప్రతిఘటనకు చిహ్నాలుగా మలుచుకున్నాయి. సామాజిక మాధ్యమాల యుగంలో నిరసనలు కొత్త రూపాలు దాలుస్తున్నాయనే విషయాన్ని ఇది స్పష్టం చేస్తోంది. ఇటీవలి కాలంలో ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత ప్రజలు ప్రశ్నించే హక్కును కోల్పోయినట్లుగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయనే విమర్శలు పెరుగుతున్నాయి.**

ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు ప్రభుత్వ పెద్దలను కలిసే అవకాశాలు కూడా తగ్గిపోవడం ప్రజాస్వామ్య ఆరోగ్యానికి మంచిది కాదు. సమస్యలు వీధుల్లోకి వచ్చిన తర్వాతే స్పందించడం పరిపక్వ ప్రజాస్వామ్య లక్షణం కాదు. 2020లో మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా రైతులు సాగించిన ఉద్యమం ప్రజాస్వామ్యంలో ప్రజల సంకల్ప శక్తికి నిదర్శనం. శాంతియుత పోరాటం, ప్రజల మద్దతుతో చివరకు కేంద్ర ప్రభుత్వం మూడు చట్టాలను ఉపసంహరించుకోవాల్సి వచ్చింది. నేటి యువత ఉద్యమాన్ని కూడా అదే ప్రజాస్వామ్య దృక్పథంతో పరిశీలించాల్సిన అవసరం ఉంది.

అయితే ఏ ఉద్యమమైనా శాంతియుతంగా సాగాలి. నిరసన హక్కు రాజ్యాంగబద్ధమైనదే అయినప్పటికీ హింసకు, ప్రజా ఆస్తుల విధ్వంసానికి తావివ్వకూడదు. అదే విధంగా శాంతియుత నిరసనలను అణచివేయడానికి అధిక బలప్రయోగం చేయడం కూడా సమర్థనీయం కాదు. ప్రజాస్వామ్యం సంభాషణపై నిలబడుతుంది, సంఘర్షణపై కాదు. ఉద్యమ ప్రతినిధులను చర్చలకు ఆహ్వానించడం సానుకూల పరిణామమే. అయితే ఆ చర్చలు కాలయాపనగా కాకుండా బాధ్యతను నిర్ధారించే చర్యలకు దారితీయాలి. ప్రజల అసంతృప్తిని రాజకీయ కుట్రగా కాకుండా ప్రజాస్వామ్యం పంపుతున్న హెచ్చరికగా ప్రభుత్వం అర్థం చేసుకోవాలి. అధికారాన్ని ప్రశ్నించే ప్రతి స్వరం ప్రభుత్వ వ్యతిరేకతకు సంకేతం కాదు; అది పాలనను మరింత బాధ్యతాయుతంగా మార్చే అవకాశం కూడా. భారత రాజ్యాంగం "మేము భారత ప్రజలం" అనే మాటలతో ప్రారంభమవుతుంది. ప్రజలే సార్వభౌమాధికారానికి మూలం. పార్లమెంట్ ప్రజల తరఫున చట్టాలు చేసే వేదిక మాత్రమే, ప్రభుత్వం ప్రజల తరఫున పరిపాలన నిర్వహించే యంత్రాంగం మాత్రమే. ప్రజల విశ్వాసాన్ని కోల్పోతే ఏ ప్రభుత్వానికీ నైతిక బలం మిగలదు.

ప్రజాస్వామ్యంలో నిరసన వైఫల్యానికి సంకేతం కాదు; సమాజం ఇంకా సజీవంగా ఉందనే నిదర్శనం. ప్రజలు ప్రశ్నించడం మానేసినప్పుడే ప్రజాస్వామ్యం నిజమైన ప్రమాదంలో పడుతుంది. ప్రశ్నించే పౌరుడు ప్రజాస్వామ్యానికి శత్రువు కాదు, అతడే దాని రక్షకుడు. ప్రభుత్వానికి వినే సంస్కారం, ప్రతిపక్షానికి బాధ్యతాయుత రాజకీయ దృష్టి, పౌర సమాజానికి ప్రశ్నించే ధైర్యం,ఈ మూడు కలిసి ఉన్నప్పుడే ప్రజాస్వామ్యం బలపడుతుంది. దేశ వీధుల్లో వినిపిస్తున్న యువత స్వరాలను శత్రుత్వంగా కాకుండా ప్రజాస్వామ్య సంభాషణగా వినగలిగితేనే భారతదేశం మరింత బలమైన గణతంత్రంగా ముందుకు సాగుతుంది. ఎందుకంటే నిరంతరం ప్రశ్నించే పౌర చైతన్యమే ప్రజాస్వామ్యానికి శాశ్వత ప్రాణవాయువు.

**మన్నారం నాగరాజు**
**సామాజిక, రాజకీయ విశ్లేషకులు**



## దూదేకుల కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించండి



- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు నూర్ భాషా కులస్తుల వినతి
- సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ

**జమ్మికుంట, జూలై 23 (సింగిడి):** ఇటీవల మన రాష్ట్ర ప్రభుత్వం వివిధ రకాల కుల కార్పొరేషన్లను ఏర్పాటు చేసిందని దీనిలో దూదేకుల నూర్ భాషా కుల కార్పొరేషన్ ఏర్పాటు చేయకుండా పక్కన పెట్టిందని దీనిని తక్షణమే కార్పొరేషన్ ఏర్పాటు చేసేలా ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావాలని దూదేకుల నూర్ భాషా జేఏసీ లీగల్ సెల్ ఇంచార్జ్ మహమ్మద్ అంకూస్ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాదులో ఎమ్మెల్సీ మల్లన్న కార్యాలయం లో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ రానున్న వర్షాకాలపు శాసనసభ సమావేశాల్లో నూర్భాష కులస్తుల కార్పొరేషన్ ఏర్పాటుపై ప్రశ్నిస్తానని ఏర్పాటు చేసేంతవరకు వదిలి పెట్టనని ఈ సందర్భంగా మల్లన్న హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో నూర్భాష జేఏసీ జాయింట్ సెక్రెటరీ రంజాన్, ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు చంద్రమౌళి పాల్గొన్నారు.

## రాజ్‌ఠాకూర్ వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యం

- బీజేపీ నాయకురాలు సోమారపు లావణ్య



**గోదావరిఖని , జూలై 23(సింగిడి):** కేంద్ర ప్రభుత్వంపై ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చేసిన వ్యాఖ్యలను బీజేపీ సీనియర్ నాయకురాలు సోమారపు లావణ్య ఖండించారు. నీట్ అంశాన్ని రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించుకోవడం సరికాదని ఆమె అన్నారు. విద్యార్థులను ఉద్యమాల పేరుతో రెచ్చగొట్టి బీజేపీ నాయకత్వాన్ని విమర్శించడం కాంగ్రెస్ పార్టీ రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని పేర్కొన్న ఆమె, మోదీపై నిరాధార ఆరోపణలు సహించబోమని హెచ్చరించారు.

## రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దహనం



**జమ్మికుంట, జూలై 23 (సింగిడి):** జమ్మికుంట పట్టణ శాఖ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద బిజెపి శ్రేణులు దహనం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు మాట్లాడుతూ సంఘ విద్రోహ శక్తులు కాక్రోచ్ పార్టీ పేరుతో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ దేశ అత్యున్నతమైన పార్లమెంట్ ముట్టడి కార్యక్రమం,ప్రధాని నివాసం ముందు ధర్నా కార్యక్రమాల పేరుతో విద్యార్థుల ముసుగులో సంఘ విద్రోహులను ప్రోత్సహిస్తూ విధ్వంసాలు సృష్టిస్తుందని ఆరోపించారు. విదేశాల నుండి వచ్చిన సొమ్ముతో కాక్రోచ్ పార్టీ నాయకులు దేశంలో విద్వేషాలు రెచ్చగొట్టి, బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్ లాంటి పరిస్థితులు దేశంలో తీసుకువస్తామని, పోలీసుల పై, ప్రభుత్వ ఆస్తులపై దాడులు చేస్తూ, వాహనాలు ధ్వంసం చేస్తూ దేశ రాజధాని లో అలజడి సృష్టించే ప్రయత్నం మానుకోవాలని వారు డిమాండ్ చేశారు. జమ్మికుంట పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు జీడి మల్లేష్, రాజేష్ ఠాకూర్, కైలాసకోటి గణేష్, అడువాల శ్రీధర్, కొమ్ము అశోక్, కేస స్వరూప, ఇటుకాల స్వరూప, గంగాభవాని, రాకేష్ ఠాకూర్, సతీష్, సురేష్, నగేష్, బల్సుకూరి రాజేష్, శ్రీవర్తి ప్రవీణ్, ఆకుల పోచయ్య, నసీరుద్దీన్, బొనగిరి ప్రణీత్, పనికారి రమేష్, అనిల్, ఉడుగుల మహేందర్, కొండపర్తి ప్రవీణ్, నెల్లి రాజు, సమ్మిరెడ్డి, యాంసాని సమ్మయ్య, అప్పాల రవిందర్, కొలకాని అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం పెంపొందించుకోవాలి

- లక్ష్యసాధనతో విద్యార్థులు ముందుకు సాగాలి
- సాన్వి నవోత్సవం. 2026 ప్రారంభం
- కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్



**కరీంనగర్, జులై23 (సింగిడి):** విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతను అలవర్చుకుని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. గురువారం కొత్తపల్లి రోడ్‌లోని రేకుర్తి స్వాగత్ ఫంక్షన్ హాల్‌లో సాన్వి జూనియర్ కళాశాల, రక్షణ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన "సాన్వి నవోత్సవం--2026" సాంస్కృతిక కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, నేటి విద్యార్థులే రేపటి భారత నిర్మాణ శిల్పులని పేర్కొన్నారు. చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు, దేశభక్తి, సేవా దృక్పథాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులను విద్యా, క్రీడా, సాంస్కృతిక రంగాల్లో తీర్చిదిద్దుతున్న సాన్వి జూనియర్ కళాశాల, రక్షణ అకాడమీ కృషిని అభినందించారు. లయన్స్ క్లబ్ నాయకుడు మధుసూదన్ రెడ్డి విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని కోరగా, సామాజిక సేవకుడు నాగేశ్వర్ యువత సమాజాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని అన్నారు. పచ్చునూరి సురేందర్ వ్యక్తిత్వ వికాసం అవసరాన్ని వివరించగా, యోగా గురువు మెహర్ కుశల్ యోగా వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. పోలీసు సంఘం అధ్యక్షుడు మామిడాల సురేందర్ క్రమశిక్షణ, చట్టాల పట్ల గౌరవం ప్రతి విద్యార్థిలో ఉండాలని సూచించారు. కళాశాల చైర్మన్ అరంశెట్టి మునీందర్ మాట్లాడుతూ, విద్యార్థులను కేవలం పరీక్షల్లో విజేతలుగానే కాకుండా దేశానికి సేవ చేసే బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దడమే సంస్థ లక్ష్యమని అన్నారు. నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, దేశభక్తి పెంపొందించేలా ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు నవోత్సవం వంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకోగా, వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అతిథులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో శేఖర్, గుంటుపల్లి స్వామి, వంశీధర్ రెడ్డి, అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, ప్రముఖులు పాల్గొన్నారు.

# ఆరుతడి పంటలు, కూరగాయల సాగుకు ప్రాధాన్యం

- చిగురుమామిడి, సైదాపూర్ మండలాల్లో 'జలసిరి' కార్యక్రమం పకడ్బందీగా అమలు
- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్, జులై23(సింగిడి):** ఎల్‌నినో ప్రభావంతో తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని జిల్లాలోని చిగురుమామిడి, సైదాపూర్ మండలాల్లో 'జలసిరి' కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు, కూరగాయల సాగు వైపు రైతులను ప్రోత్సహిస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. గత ఏడాది చిగురుమామిడి మండలంలో 22 వేల ఎకరాల్లో సాగైన వరిని ఈసారి 8 వేల ఎకరాలకు, సైదాపూర్ మండలంలో 19 వేల ఎకరాల నుంచి 8 వేల ఎకరాలకు పరిమితం చేసినట్లు వెల్లడించారు. ఈ నెల 14వ తేదీ నుంచి గ్రామాల వారీగా మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల అభివృద్ధి అధికారులు రైతులతో అవగాహన సమావేశాలు నిర్వహిస్తూ వేరుశనగ, పొద్దుతిరుగుడు వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుపై సూచనలు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ రెండు మండలాల్లో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో 170 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా నిర్ణయించామని, రైతుల ఆదాయం తగ్గకుండా పశుపోషణకు కూడా ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. ఎల్ఎండీ జలాశయంలో నీటి నిల్వలను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్ తాగునీటి అవసరాల కోసం ముందస్తు చర్యలు చేపడుతున్నామని, ప్రతి 15 రోజులకు ఒకసారి భూగర్భ జలాల పరిస్థితిని సమీక్షిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. నీటిపారుదల, మిషన్ భగీరథ, గ్రామీణ నీటి సరఫరా శాఖలతో సమన్వయం చేసి తాగునీటి సరఫరాపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కొనేందుకు అధికారులు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో గ్రామ, మండల స్థాయిలో కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తామని తెలిపారు. వీబీజీ--ఆర్‌జీ పథకం కింద గ్రామాల్లో ఇంకుడు గుంతలు, పంట కుంటలు, ఊట కుంటల నిర్మాణానికి చర్యలు చేపడతామని వెల్లడించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కరీంనగర్ ఆర్డీవో షర్మిల, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి గీత, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్‌తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎన్‌ఎస్‌యూఐ ఆధ్వర్యంలో నిరసన



**జమ్మికుంట, జూలై 23 (సింగిడి):** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎన్ఎస్‌యుఐ,ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలో నిరసన కార్యక్రమం ఎన్ ఎస్ యు ఐ జిల్లా మాజీ అధ్యక్షుడు ఎండి ఇమ్రాన్ ఆధ్వర్యంలో భారీ నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మలను దహనం చేసి, రోడ్డుపై బైఠాయించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ ఇమ్రాన్ మాట్లాడుతూ, దేశంలో ప్రజాస్వామ్య విలువలను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తోందని విమర్శించారు. జంతర్ మంతర్ వద్ద తమ భవిష్యత్తుకు సంబంధించిన న్యాయమైన డిమాండ్లతో శాంతియుతంగా ఆందోళన చేపట్టిన విద్యార్థులపై లాఠీ చార్జ్ జరగడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. నీట్ పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న వివాదాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్న కేంద్ర ప్రభుత్వం పరీక్షా వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేసి, పారదర్శకతను తీసుకురావాలని కోరారు. ఈ అంశంపై పార్లమెంట్ లో చర్చ జరపాలని లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో పాటు ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేస్తుండగా, వారిని అక్రమంగా అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యానికి తూట్లు పొడవడమేనని అన్నారు. ప్రజల గొంతును అణచివేయడం ద్వారా సమస్యలు పరిష్కారం కావని, విద్యార్థుల హక్కుల కోసం ఎన్ఎస్‌యుఐ, పోరాటం మరింత ఉధృతం అవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మహమ్మద్ ఇమ్రాన్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు అజ్మత్, చేతన్ రెడ్డి, విక్రమ్, అలీ షరీఫ్ , సాయి చరణ్, సాగర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ విధానం

ఆర్టీసీ బస్సులో సురక్షితంగా ప్రయాణం చేద్దాం

జమ్మికుంట గద్దపాక బస్ సర్వీస్‌ను ప్రారంభించిన ప్రణవ్





**జమ్మికుంట జూలై 23 (సింగిడి):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి ఉచిత బస్ సౌకర్యాన్ని కల్పించామని,మహిళల చుట్టే కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. గురువారం జమ్మికుంట నుండి గద్దపాక వరకు నడిచే బస్ సర్వీసును బొంతుపల్లి గ్రామంలో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ప్రణవ్ కు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మహిళలతో కలిసి టికెట్ తీసుకొని బస్ లో ప్రయాణించారు. మహాలక్ష్మీ,ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని మహిళలను అడగగా అందుతున్నాయని చాలా సంతోషంగా ఉన్నామని వారు తెలిపారు. అంతకు ముందు ఇదే గ్రామంలో 8 లక్షల ఎస్డియఫ్ నిధులతో నిర్మించిన కల్వర్టును ప్రణవ్ ప్రారంభించారు. ఈ కల్వర్టు ద్వారా సుమారు 60 ఎకరాల పై చిలుకు రైతులకు ఇది ఉపయోగపడుతుందని,ఈ విషయంపై హుజురాబాద్ ఇంచార్జి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే మంజూరు చేపించిన ప్రణవ్ కు గ్రామస్థులు, రైతులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ కోటి మంది మహిళలు కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ముందుకు వెళ్తున్నారని,ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళలకు ప్రయోజనం చేకూరే పనులు చేస్తున్నామని,గ్రామాల్లో రవాణా వ్యవస్థను మెరుగు పరిచేందుకు రవాణా సౌకర్యం కల్పిస్తున్నామని దీన్ని గ్రామాల ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ సర్వీసు మంజూరుకు కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,జిల్లా ఇంచార్జి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వీణవంక మండల అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి తోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## విలువలతో కూడిన విద్యతోనే విద్యార్థుల భవిష్యత్ ఉజ్వలం

ట్రినిటీ జూనియర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

ట్రినిటీ విద్యాసంస్థల వ్యవస్థాపక అధ్యక్షుడు, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



**కరీంనగర్, జులై23(సింగిడి):** ట్రినిటీ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో 2026--28 విద్యాసంవత్సరానికి ఇంటర్మీడియట్‌లో కొత్తగా ప్రవేశం పొందిన విద్యార్థులకు ఘన స్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్ డే వేడుకలను గురువారం రోజున వైభవంగా నిర్వహించారు. విద్యార్థినుల కోసం రాజశ్రీ గార్డెన్‌లో, విద్యార్థుల కోసం శుభం గార్డెన్‌లో వేర్వేరుగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ట్రినిటీ విద్యాసంస్థల వ్యవస్థాపక అధ్యక్షుడు, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. ప్రత్యేక అతిథులుగా ట్రినిటీ పూర్వ విద్యార్థినులు, జగిత్యాల జిల్లా డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి, వేములవాడ ఎంపీడీఓ బింగి కీర్తన, పెద్దపల్లి ఎంపీడీఓ సాధనేని ప్రియాంక పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, 1984లో కేవలం 70 మంది విద్యార్థులతో ప్రారంభమైన ట్రినిటీ విద్యాసంస్థలు నేడు రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు సాధించాయని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ ప్రాంత విద్యార్థులు ఉన్నత విద్య కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని 1998లో కరీంనగర్‌లో ట్రినిటీ జూనియర్ కళాశాలను స్థాపించామని చెప్పారు. ఇంటర్మీడియట్ పరీక్షలతో పాటు జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలు, రాష్ట్ర స్థాయి ఇంజినీరింగ్, వైద్య ప్రవేశ పరీక్షల్లో ట్రినిటీ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారని పేర్కొన్నారు. ఎలాంటి అదనపు దీర్ఘకాలిక శిక్షణ లేకుండానే నాణ్యమైన బోధన, ఒత్తిడి లేని విద్యా వాతావరణంతో విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్తున్నామని తెలిపారు. గత నాలుగు దశాబ్దాలుగా ట్రినిటీలో చదివిన అనేక మంది విద్యార్థులు సివిల్ సర్వీసులు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలతో పాటు విదేశాల్లోనూ ఉన్నత స్థానాల్లో రాణిస్తున్నారని వెల్లడించారు. డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ జీవితం మలుపుతిప్పే కీలక దశ అని, ట్రినిటీలో చదివిన పునాదితోనే తాను ఇంజినీరింగ్ పూర్తి చేసి గ్రూప్-1 ద్వారా డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికయ్యానని తెలిపారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి లక్ష్యసాధనకు అవసరమైన మార్గదర్శకత్వం అందించే విద్యాసంస్థగా ట్రినిటీ నిలుస్తోందని కొనియాడారు. ఎంపీడీఓలు సాధనేని ప్రియాంక, బింగి కీర్తన మాట్లాడుతూ, పోటీ పరీక్షలకు ట్రినిటీ ఉత్తమ వేదికగా నిలిచిందని, తమ విజయానికి కళాశాల యాజమాన్యం, అధ్యాపకుల ప్రోత్సాహమే కారణమని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ రెండు సంవత్సరాలను సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదువుకోవాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండి తల్లిదండ్రులు, అధ్యాపకుల ఆశయాలను నెరవేర్చాలని అతిథులు సూచించారు. ఈ సందర్భంగా గ్రూప్ 1లో ప్రతిభ కనబర్చి ప్రస్తుతం ఉన్నత పదవుల్లో ఉన్న పూర్వ విద్యార్థినులు, వారి తల్లిదండ్రులను కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. అలాగే ఇంటర్మీడియట్, వైద్య, ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పురస్కారాలతో అభినందించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకోగా, విద్యార్థులు సాంప్రదాయ, జానపద నృత్యాలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యబద్ధమైన చర్చలకు ప్రభుత్వం సిద్ధం

- నీట్ అంశాన్ని రాజకీయాలకు వాడుకోవడం దురదృష్టకరం
- బీజేపీ అధికార ప్రతినిధి,డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు



**కరీంనగర్, జూలై 23(సింగిడి):** నీట్ పరీక్ష అంశాన్ని సాకుగా చేసుకుని కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు చేస్తోందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ఆరోపించారు. గురువారం రోజున కరీంనగర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఢిల్లీలో జరిగిన నిరసనల పేరుతో పార్లమెంట్, పోలీసులపై జరిగిన హింసాత్మక ఘటనలను తీవ్రంగా ఖండించారు. నీట్ పరీక్షలు ఇప్పటికే పూర్తై, ఫలితాలు కూడా ప్రకటించిన తర్వాత విద్యార్థులు ప్రవేశాల ప్రక్రియలో ఉండగా, కొందరు విద్యార్థుల ముసుగులో హింసకు పాల్పడటం దుర్మార్గమని అన్నారు. 118 మంది పోలీసులపై దాడులు జరగడం, పోలీసు వాహనాల ధ్వంసం ప్రజాస్వామ్య నిరసన కాదని పేర్కొన్నారు. నిరసనకారుల వద్ద ఆయుధాలు, మిరియాల పొడి, రాళ్లు ఎలా చేరాయో దర్యాప్తు జరగాలని డిమాండ్ చేశారు. లోక్‌సభలో చర్చలకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పటికీ, ప్రతిపక్షాలు రాజకీయ ప్రయోజనాల కోసం ఆందోళనలను ప్రోత్సహిస్తున్నాయని విమర్శించారు. విదేశీ శక్తుల ప్రోత్సాహంతో దేశంలో అస్థిరత సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న అనుమానాలను కూడా వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో గత 12 ఏళ్లుగా అవినీతి మచ్చలేని పాలన కొనసాగుతోందని, దేశాభివృద్ధిని అడ్డుకునే కుట్రల్లో భాగంగానే ఇలాంటి ఆందోళనలు జరుగుతున్నాయని ఆరోపించారు. నీట్ వ్యవహారంలో ఒక్క విద్యార్థికీ నష్టం జరగకుండా కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించి, నిందితులను అరెస్టు చేసి చర్యలు తీసుకుందని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో అనేక పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీలు జరిగినప్పటికీ, అప్పట్లో ఏ మంత్రి నైతిక బాధ్యత వహించి రాజీనామా చేశారో చెప్పాలని సవాల్ విసిరారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఉద్యోగాల క్యాలెండర్ అమలు, ఉద్యోగాల భర్తీ, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి హామీల అమలు ఎక్కడ ఉందని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై ప్రజాస్వామ్యబద్ధంగా చర్చించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందని, అయితే హింసాత్మక చర్యలను బీజేపీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని స్పష్టం చేశారు. దేశాన్ని అస్థిరపరిచే ప్రయత్నాలను ప్రజలు అప్రమత్తంగా గమనించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ కార్పొరేటర్లు గాజ రామ-శివరాం, ఎన్నం లక్ష్మి-ప్రకాశ్, భూపతి రవీందర్, మాసం గణేష్, పొన్నం లక్ష్మి-మొండయ్య గౌడ్, కొలిపాక రమ-శ్రీనివాస్, దేవసాని సరస్వతి-సత్యనారాయణ, కర్రె పద్మ-అనిల్, మేకల వెంకటేష్, వంగల పవన్, కొంపెల్లి శ్వేత-రామణ్, కె. చంద్ర, సహనియామక సభ్యులు కన్న కృష్ణ, బల్వీర్ సింగ్, మాజీ కార్పొరేటర్ చంద్రమౌళి, బీజేపీ మీడియా ఇన్‌చార్జి లోకేష్, మాజీ ఎంపీటీసీ శివతో పాటు పార్టీ నాయకులు శ్రీకాంత్ నాయక్, బండి ప్రశాంత్, వెంకట్ రెడ్డి, పండుగ నాగరాజు, భాస్కర్, రాజ్ ప్రభాకర్, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు బిఆర్ఎస్ అండగా ఉంటుంది

వ్యాల్ల హరీష్ రెడ్డి

42 కుటుంబాలకు రూ.10 వేల చొప్పున ఆర్థికసాయం



**గోదావరిఖని, జూలై 23(సింగిడి):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో డ్రైవర్ల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, రోడ్డున పడ్డ ఆటో డ్రైవర్లను ఆదుకోవడానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, వి. హెచ్. ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాల్ల హరీష్ రెడ్డి అన్నారు. కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రామగుండం ప్రాంతానికి చెందిన 42 మంది మరణించిన, అనారోగ్యంతో బాధపడుతున్న ఆటో డ్రైవర్ల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 10 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, వి. హెచ్. ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాల్ల హరీష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో డ్రైవర్ల జీవనోపాధి దెబ్బతిందని విమర్శించారు. ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందన్నారు. ఆటో డ్రైవర్ల సంక్షేమానికి బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.


## సర్‌లో నియోజకవర్గం మొదటిస్థానంలో ఉండాలి

- బిఎల్ఎల సమీక్షా సమావేశంలో ప్రణవ్



**జమ్మికుంట, జూలై 23 (సింగిడి):** హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హుజురాబాద్ మండల,పట్టణ బిఎల్ఏలతో సమగ్ర ప్రత్యేక ఓటరు నమోదు ప్రక్రియ(సర్) పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్. ఇప్పటి వరకు వార్డు,గ్రామాల్లో మ్యాపింగ్,అన్ మ్యాపింగ్ సంబంధించి పూర్తి వివరాలు బిఎల్ఏ దగ్గర ఉండాలని, సమస్యలు ఉన్న దగ్గర సంబంధిత కోఆర్డినేటర్లకు సమాచారం అందజేయాలని, త్వరితగతిన ప్రక్రియ పూర్తి చేసి హుజురాబాద్ నియోజక వర్గాన్ని అగ్ర స్థానంలో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని, కౌన్సిలర్లు, మండల,పట్టణ అధ్యక్షులు, వార్డ్ అధ్యక్షులు, బిఎల్ఏలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల తనిఖీ



**అమరచింత, జూలై 23, (సింగిడి):** ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఇంటర్మీడియట్ విద్యాధికారి నరేంద్ర కుమార్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా ఆయన కళాశాలలోని రికార్డులను తనిఖీ చేసి ప్రిన్సిపల్ సైదులు తో విద్యార్థుల హాజరు శాతాన్ని సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లెక్చరర్స్ భాగ్య వర్ధన్ రెడ్డి, టి.జే. విశ్వేశ్వర్, ఎన్ఎస్ఎస్ యూనిట్ -2 ప్రోగ్రాం అధికారి కురుమూర్తి, రాఘవేందర్ రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభాతవని సింగిడి ప్రతి రంగూ ఓ నిజం
Singidi శుక్రవారం 24-7-2026

# గంజా నిర్మూలనే లక్ష్యం

## నార్కోటిక్ డాగ్‌తో సీసీఎస్ పోలీసుల ఆకస్మిక తనిఖీలు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, జూలై 23 (సింగిడి):** జిల్లాలో గంజా, ఇతర మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు జిల్లా పోలీసులు తెలిపారు. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ ఆదేశాల మేరకు గురువారం ఉదయం సీసీఎస్ పోలీసులు నార్కోటిక్ డాగ్ సహాయంతో భూపాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంనగర్, కాకతీయ కాలనీ, జంగేడు, భాంపల్లి ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గతంలో గంజా కేసుల్లో నిందితులుగా ఉన్న వ్యక్తులు, గంజా వినియోగదారుల ఇళ్లు, పరిసర ప్రాంతాల్లో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా గంజా నిందితులు, వినియోగదారులు, వారి కుటుంబ సభ్యులతో పోలీసులు మాట్లాడి గంజా విక్రయం, రవాణా, నిల్వ, వినియోగం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. గంజా వినియోగం, అక్రమ రవాణాపై పోలీసులు నిరంతరం నిఘా కొనసాగిస్తున్నారని, ఎవరైనా గంజా సేవించడం లేదా మాదకద్రవ్యాలకు సంబంధించిన నేరాల్లో పాల్గొన్నట్లు గుర్తిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయని, గంజా విక్రయం, రవాణా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం ప్రజలకు తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా జిల్లా పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని సీసీఎస్ పోలీసులు విజ్ఞప్తి చేశారు. మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా నార్కోటిక్ డాగ్‌ల సహాయంతో ప్రత్యేక తనిఖీలు, నిరంతర నిఘా, అవగాహన కార్యక్రమాలు చేపడుతూ గంజా నిర్మూలనకు పటిష్టమైన చర్యలు కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు.




# 6 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం స్వాధీనం

- కిరాణా వ్యాపారి అరెస్ట్..
- చిట్యాల పోలీసులకు అప్పగింత



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, జూలై 23 (సింగిడి):** ప్రభుత్వ ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా పేద ప్రజలకు అందాల్సిన బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేసిన వ్యక్తిని భూపాలపల్లి జిల్లా సీసీఎస్ పోలీసులు పట్టుకున్నారు. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ ఆదేశాల మేరకు విశ్వసనీయ సమాచారం ఆధారంగా పోలీసులు దాడి నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్యాల మండలం ముచినిపర్తి గ్రామానికి చెందిన కిరాణా వ్యాపారి గోరిశెట్టి సత్యనారాయణ (48), తండ్రి వైకుంఠం, వద్ద అక్రమంగా నిల్వ చేసిన సుమారు 6 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని, స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం చిట్యాల పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేయడం, రవాణా చేయడం, విక్రయించడం వంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా పోలీసులు హెచ్చరించారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై ప్రజలు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కోరారు.

## ములుగు సర్కిల్‌లో విద్యుత్ శాఖ సమీక్ష

### డైరెక్టర్ మధుసూదన్ అధ్యక్షతన సమావేశం



**ములుగు (ప్రతినిధి, జూలై 22 (సింగిడి):** విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని టి. మధుసూదన్, డైరెక్టర్ (ఆపరేషన్) అధికారులను ఆదేశించారు. మంగళవారం ములుగు సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ స్థాయి సమీక్షాసమావేశం ఆయన అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సాంకేతిక మరియు వాణిజ్య నష్టాలను తగ్గించే దిశగా సమర్థవంతమైన చర్యలు అమలు చేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు త్వరితగతిన లైన్ నిర్మాణం పూర్తి చేసి విద్యుత్ సరఫరా కల్పించాలని ఆదేశించారు. రాబోయే విద్యుత్ లోడ్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రతిపాదిత నూతన ఉపకేంద్రాలు, 33 కేవీ మరియు 11 కేవీ లైన్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యుత్ అంతరాయాలను తగ్గించడం, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడం ప్రతి అధికారి ప్రాధాన్యతగా తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో కె రాజ్ చౌహాన్, చీఫ్ ఇంజనీర్ (ఆపరేషన్), వి. విక్రమ్ సూపరింటెండింగ్ ఇంజనీర్, కన్నా రాజు డివిజనల్ ఇంజనీర్ (టెక్నికల్ & ఆపరేషన్) ములుగు, ఎన్. సదానందం డివిజనల్ ఇంజనీర్ (ఎం ఆర్ టి మరియు కన్స్ట్రక్షన్) భూపాలపల్లి, జె. పురుషోత్తం డివిజనల్ ఇంజనీర్ (ఆపరేషన్) ఏటూరునాగారం, సంతోష్ సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ ములుగు, అలాగే అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

## సర్ ప్రోగ్రాంను విజయవంతంగా పూర్తి చేయాలి

### హుజూరాబాద్ ఆర్డీవో జలకుమారి



**జమ్మికుంట, జూలై 23 (సింగిడి):** సర్ ప్రోగ్రాంను విజయవంతంగా పూర్తి చేయాలని ఎక్కడ ఎలాంటి తప్పులు లేకుండా పూర్తిస్థాయిలో ఓటర్లకు అవగాహన కల్పించి హుజూరాబాద్ నియోజకవర్గం పరిధిలో ఈ కార్యక్రమాన్ని నెంబర్ వన్ స్థానంలో నిలిపేలా బీఎల్వోలు నిబద్ధతతో పనిచేయాలని హుజూరాబాద్ ఆర్డీవో జలకుమారి అన్నారు. గురువారం జమ్మికుంట మండలంలోని పలు గ్రామాలలో ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా బీఎల్ఓ ల పనితీరును ఆమె పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే ఉత్సాహంతో పూర్తిస్థాయిలో సర్ ప్రోగ్రాంను విజయవంతం చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం జమ్మికుంట తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్ఓ లకు రాబోయే వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని రైన్ కోట్స్ ను అందించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి జమ్మికుంట తహసిల్దార్ గడ్డం సుధాకర్ డిప్యూటీ తహసిల్దార్ ఏకలకర్ రెడ్డి వార్లు జె శంకర్ సత్యనారాయణ కార్యాలయ సిబ్బంది పలువురు బీఎల్వోలు పాల్గొన్నారు.

## నిషేధిత గుట్కా, పొగాకు ఉత్పత్తులపై సీసీఎస్ పోలీసుల దాడులు

**రూ.1.96 లక్షల విలువైన పొగాకు ఉత్పత్తులు స్వాధీనం.. ఒకరి అరెస్ట్**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, జూలై 23 (సింగిడి):** భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిషేధిత పొగాకు ఉత్పత్తుల అక్రమ నిల్వలు, విక్రయాలపై సీసీఎస్ పోలీసులు దాడులు నిర్వహించారు. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లాలో నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వాములు జనరల్ స్టోర్స్, దుర్గా జనరల్ స్టోర్స్, పవన కృష్ణ కిరాణం దుకాణాల్లో సీసీఎస్ పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో అంబర్, ఆరెంజ్, అవార్, జేకే, మీరాజ్ తదితర నిషేధిత పొగాకు ఉత్పత్తులను అక్రమంగా నిల్వ ఉంచి విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఈ దాడుల్లో మొత్తం రూ. 1,96,430 విలువైన గుట్కా, నిషేధిత పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి వాములు జనరల్ స్టోర్స్ నిర్వాహకుడు ఛత్రారం సతీష్‌ను పోలీసులు అరెస్టు చేశారు. స్వాధీనం చేసుకున్న నిషేధిత పొగాకు ఉత్పత్తులతో పాటు నిందితుడిని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం భూపాలపల్లి పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు అప్పగించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ ప్రజారోగ్యానికి హానికరమైన నిషేధిత పొగాకు ఉత్పత్తులను అక్రమంగా నిల్వ చేయడం, విక్రయించడం, రవాణా చేయడం వంటి చర్యలకు పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిషేధిత పొగాకు ఉత్పత్తుల అక్రమ వ్యాపారాలపై ప్రజలు పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని కోరారు.



## చిట్యాల పోలీస్ స్టేషన్‌లో ఎస్పీ ఆకస్మిక తనిఖీ



- పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలి
- ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, జూలై 23 (సింగిడి):** ప్రజలకు పోలీసు సేవలను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా అందించడమే లక్ష్యంగా భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ గురువారం చిట్యాల పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని వివిధ రికార్డులు, పెండింగ్ కేసుల పురోగతి, సీసీ కెమెరాల పనితీరు, స్టేషన్ పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, కేసులను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజలు సమస్యలతో స్టేషన్‌కు వచ్చే వారి నుంచి అందే ఫిర్యాదులను సత్వరమే స్వీకరించి, వాటిపై సమర్థవంతంగా స్పందించాలని ఆదేశించారు. అనంతరం పోలీసు సిబ్బందితో సమావేశమైన ఎస్పీ, జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టడంతో పాటు, ప్రజలకు న్యాయమైన, పారదర్శకమైన పోలీసు సేవలు అందించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతా యుతంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు.

## ఖో-ఖో పోటీలకు ఆల్ఫోర్స్ ఈ-టెక్నో స్కూల్లో సర్వం సిద్ధం

**తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుంచి 155 జట్లు.. జూలై 24న ఘనంగా ప్రారంభం**

**ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి**



**కరీంనగర్, జూలై23(సింగిడి):** కరీంనగర్ కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఈ-టెక్నో పాఠశాలలో జూలై 24 నుంచి ప్రారంభమయ్యే సీబీఎస్ఈ క్లస్టర్-7 ఖో-ఖో పోటీల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి తెలిపారు. పోటీల ఏర్పాట్లను ఖో-ఖో ప్రతినిధులతో కలిసి పరిశీలించిన ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల్లో మానసిక ఉల్లాసం, ఒత్తిడి నివారణతో పాటు క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తిని పెంపొందించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇస్తూ అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నాయని పేర్కొన్నారు. పాఠశాల మౌలిక సదుపాయాలను దృష్టిలో ఉంచుకుని సీబీఎస్ఈ ఈ టోర్నీ నిర్వహణ బాధ్యతలను అప్పగించిందన్నారు. అండర్-14, అండర్-17, అండర్-19 బాలికల విభాగాల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి మొత్తం 155 జట్లు పాల్గొంటున్నాయని తెలిపారు. వీటిలో అండర్-14లో 87 జట్లు, అండర్-17లో 55 జట్లు, అండర్-19లో 13 జట్లు ఉన్నాయి. క్రీడాకారిణులకు వసతి, భోజనం తదితర అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. జూలై 24 ఉదయం 11 గంటలకు జరిగే ప్రారంభోత్సవానికి చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా (ఐఏఎస్), సీబీఎస్ఈ ప్రాంతీయ అధికారి జంగం సునీల్ కుమార్ హాజరుకానున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర, కరీంనగర్ జిల్లా ఖో-ఖో సంఘాల ప్రతినిధులు కూడా పాల్గొంటారని చెప్పారు. సీబీఎస్ఈ పరిశీలకుడు ఇప్పటికే పాఠశాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ ఖో-ఖో సంఘం రిఫరీ బోర్డు కన్వీనర్ బి. సూర్యప్రకాశ్, అంతర్జాతీయ ఖో-ఖో రిఫరీ ఏ. రవీందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వివిధ జట్ల నిర్వాహకులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న కేబుల్ ఆపరేటర్స్



- మృతిచెందిన కేబుల్ ఆపరేటర్ కుటుంబానికి ఆర్థిక చేయూత

**జమ్మికుంట, జూలై 23 (సింగిడి):** కరీంనగర్ జిల్లాలోని జమ్మికుంట హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన కేబుల్ ఆపరేటర్ దాసరి రామ్మూర్తి ఇటీవల మృతి చెందగా మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన కేబుల్ ఆపరేటర్లు.. రూ. 50,016 ఆర్థికసాయం అందజేశారు. జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక ప్రాంతాలకు చెందిన కేబుల్ ఆపరేటర్లు మానవత్వాన్ని చాటుకున్నారు. ఇటీవల మృతిచెందిన కేబుల్ ఆపరేటర్ దాసరి రామ్మూర్తి గౌడ్ కుటుంబానికి అండగా నిలుస్తూ ఆయన కుటుంబ సభ్యులకు రూ. 50,016 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. రామ్మూర్తి గౌడ్‌కు ఇద్దరు కుమార్తెలు ఉండటంతో వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కేబుల్ ఆపరేటర్లు స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి ఈ సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. ఇలాంటి క్లిష్ట సమయంలో తోటి కేబుల్ ఆపరేటర్ కుటుంబానికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ నెట్వర్క్ ఇన్‌ఛార్జ్ పల్లిగొండ నరేంద్ర రావు, మంచు వీరేశం, కట్టంగూరి సచిన్ రెడ్డి, దూలం అంజి గౌడ్, సరసానీ విశ్వనాథ్ గౌడ్, వొడ్డె రవీందర్, అరెల్లి సురేష్ తోపాటు ఇల్లందకుంట వీణవంక జమ్మికుంట మండలాలకు చెందిన కేబుల్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో సర్‌పై సమీక్ష సమావేశం

**పాల్గొన్న హుజూరాబాద్ ఆర్డీవో జల కుమారి**



బీఎల్ఓలు పరస్పర సమన్వయంతో క్షేత్రస్థాయిలో ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్

**జమ్మికుంట, జూలై 23 (సింగిడి):** జమ్మికుంట తహసీల్దార్ కార్యాలయంలో హుజూరాబాద్ ఆర్డీఓ జల కుమారి ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో ఇంకా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు, ప్రతి అర్హుడైన ఓటరుకు అవకాశం కల్పించేలా స్థానిక కౌన్సిలర్స్, కుమార్ మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ సమన్వయంతో జమ్మికుంట పట్టణ పరిధిలోని 30 వార్డుల కౌన్సిలర్లు బీఎల్ఓలతో కలిసి గ్రౌండ్ లెవెల్‌లో ప్రతి ఓటరును గుర్తించి, ఒక్క అర్హుడైన ఓటరు కూడా జాబితాలో మిస్ కాకుండా ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను వంద శాతం విజయవంతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, ఎమ్మార్వో గడ్డం సుధాకర్, కౌన్సిలర్లు బి ఎల్ వో లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## విద్యార్థుల ఉద్యమానికి అండగా ఉంటాం

### మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి (ప్రతినిధి, జూలై 23 (సింగిడి) :** విద్యార్థుల ఉద్యమానికి అండగా ఉంటామని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని తన నివాసంలో విద్యార్థి యువత విభాగం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీట్ పరీక్ష పేపర్ లీకేజీని నిరసిస్తూ నెల రోజులుగా ప్రజాస్వామ్య యుతంగా ఉద్యమిస్తున్న విద్యార్థి, యువతపై కేంద్ర ప్రభుత్వ అణిచివేతను, దాష్టీకానికి, దౌర్జన్యంను తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ఢిల్లీలో విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వ అణిచివేతను నిరసిస్తూ శుక్రవారం హైదరాబాద్ లో బీఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో జరిగే నిరసన కార్యక్రమానికి నియోజకవర్గం నుండి విద్యార్థి, యువత భారీగా తరలివెళ్లాలని నిరంజన్ రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాల ద్వారా దేశవ్యాప్తంగా 7 కోట్ల 50 లక్షల మంది విద్యార్థులు నష్టపోయారని, దీనికి నైతిక బాధ్యత వహించి కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉద్యమించడం హక్కు అని, అటువంటి హక్కులను హరిస్తూ కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అణిచివేతను ప్రజాస్వామ్య వాదులందరూ ఖండించాలని నిరంజన్ రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, చెన్నారం రమేష్, మహిమూద్, బండారు కృష్ణ, చంద్రశేఖర్, డాక్టర్ ధ్యానియల్, భాగ్యరాజ్, సయ్యద్ జమీల్, బాబునాయక్, అస్లాం, ఇమ్రాన్, జిల్లా విద్యార్థి కోఆర్డినేటర్ హేమంత్ ముదిరాజ్, యువత అధ్యక్షులు సూర్యవంశం గిరి, మైనార్టీ సెల్ అధ్యక్షులు జోహెబ్ హుస్సేన్, యూసుఫ్, మండల యువత అధ్యక్షులు చిట్యాల రాము, తదితరులు ఉన్నారు.

## సైబర్ మోసాల నియంత్రణకు సాంకేతికతతో పాటు

# ప్రజల్లో అవగాహనే కీలకం

- రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్



**వనపర్తి (ప్రతినిధి, జూలై 23 (సింగిడి):** సైబర్ మోసాల నియంత్రణకు సాంకేతికతతో పాటు ప్రజల్లో అవగాహన కీలకమని రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ అన్నారు. గురువారం డీజీపీ కార్యాలయం నుండి రాష్ట్రంలోని పోలీసు కమిషనర్లు, జిల్లా ఎస్పీలు, క్షేత్రస్థాయి పోలీసు అధికారులతో రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ సైబర్ నేరాలపై దృశ్య సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో ఎలాంటి తరహా సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయో వాటికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు, సైబర్ నేరాల నివారణలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయం నుండి జిల్లా ఎస్పీ సునీత రెడ్డి, జిల్లా పోలీసు అధికారులతో పాల్గొని జిల్లాలో నమోదైన సైబర్ నేరాలపై డీజీపీకి వివరించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ రాష్ట్రంలో సైబర్ నేరాలు రోజురోజుకూ కొత్త రూపాలు దాలుస్తున్న నేపథ్యంలో ప్రతి పోలీసు అధికారి అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. పెట్టుబడుల పేరుతో మోసాలు, డిజిటల్ అరెస్ట్, ట్రేడింగ్ యాప్‌లు, పార్ట్‌టైమ్ ఉద్యోగాలు, ఆన్‌లైన్ లోన్ యాప్‌లు, సోషల్ మీడియా, ఫేక్ వెబ్‌సైట్లు, క్యూఆర్ కోడ్‌లు, ఓటీపీలు, యూపీఐ, క్రెడిట్ కార్డు మోసాలు వంటి సైబర్ నేరాలపై ప్రజల్లో విస్తృతస్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. సైబర్ నేరం జరిగిన వెంటనే బాధితులు ఆలస్యం చేయకుండా 1930 హెల్ప్‌లైన్ లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేస్తే మోసపోయిన నగదును వెంటనే ఫ్రీజ్ చేసే అవకాశం ఉంటుందని, బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేసే ప్రక్రియను అత్యంత వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి నిమిషం విలువైనదని, వెంటనే స్పందిస్తే బాధితుల డబ్బును కాపాడే అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. ఫ్రీజ్ చేసిన మొత్తాన్ని దర్యాప్తు పూర్తయ్యాక చట్టపరమైన ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి కోర్టుల అనుమతితో బాధితుల బ్యాంకు ఖాతాలకు త్వరితగతిన విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని డీజీపీ ఆదేశించారు. మోసపోయిన ప్రతి రూపాయి బాధితులకు తిరిగి అందించేందుకు దర్యాప్తు అధికారులు, సైబర్ క్రైమ్ పోలీసులు, బ్యాంకులు, ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ సంస్థలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. జిల్లాలో నమోదయ్యే ప్రతి సైబర్ కేసును అత్యంత ప్రాధాన్యతతో దర్యాప్తు చేసి నేరస్తుల బ్యాంకు ఖాతాలు, మొబైల్ నంబర్లు, డిజిటల్ లావాదేవీలు, ఐపీ అడ్రస్‌లు, సాంకేతిక ఆధారాలను విశ్లేషించి నిందితులను గుర్తించి చట్టం ముందు నిలబెట్టాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ బాధితులకు న్యాయం అందించడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలు అపరిచిత వ్యక్తులకు ఓటీపీలు, పాస్‌వర్డులు, బ్యాంకు వివరాలు, యూపీఐ పిన్‌లు తెలియజేయవద్దని, అనుమానాస్పద లింకులు, యాప్‌లు, పెట్టుబడి ఆఫర్లు, డిజిటల్ అరెస్ట్ పేరుతో వచ్చే కాల్స్‌ను నమ్మవద్దని డీజీపీ హెచ్చరించారు. సైబర్ నేరాలను అరికట్టడంలో పోలీసుల కృషితో పాటు ప్రజల అప్రమత్తత కూడా అత్యంత కీలకమని, అప్రమత్తతే సైబర్ మోసాలకు శాశ్వత పరిష్కారం అని డీజీపీ వెల్లడించారు. ఈ దృశ్య సమీక్ష సమావేశంలో వనపర్తి డీసీఆర్బీ డీఎస్పీ బాలాజీ నాయక్, సైబర్ క్రైమ్ సీఐ శ్రీను నాయక్, సైబర్ క్రైమ్ ఎస్సై రవి ప్రకాష్, స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు మంజునాథ్ రెడ్డి, నరేష్, డీసీఆర్బీ ఎస్సై తిరుపతిరెడ్డి, ఐటీకోర్ సిబ్బంది గోవిందు, రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతున్న కాంగ్రెస్



- బీజేపీ జిల్లా అధ్యక్షుడు దుప్పల్లి నారాయణ

**వనపర్తి (ప్రతినిధి, జూలై 23 (సింగిడి):** ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతున్నదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దుప్పల్లి నారాయణ అన్నారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు నరపరాజు రామచందర్ రావు శాంతియుతంగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సమయంలో పోలీసులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్‌లో ధర్నా నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు దుప్పల్లి నారాయణ మాట్లాడుతూ ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతూ నియంతృత్వ చర్యలకు పాల్పడుతున్నదని, తెలంగాణలో మాత్రం శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నరపరాజు రామచందర్ రావును అరెస్టు చేయడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ పిరికిపంద చర్య అని విమర్శించారు. పోలీసు నిర్బంధాలు, అక్రమ అరెస్టులతో బీజేపీ నాయకులు, కార్యకర్తలను భయపెట్టలేరని, కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న అప్రజాస్వామిక విధానాలకు వ్యతిరేకంగా బీజేపీ పోరాటం మరింత ఉధృతంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్. లోకనాథ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. శ్రీశైలం, కేతూరి బుచ్చన్న, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు హనుమాన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు పెద్దిరాజు, శ్రీనివాస్ గౌడ్, వారణాసి కల్పన, జిల్లా కోశాధికారి బండారు కుమారస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు కొత్తకాపు శివారెడ్డి, గోర్ల బాలూరావు, చిత్రాల ప్రభాకర్, బాశెట్టి శ్రీనివాస్, కొమ్ము సామెల్, కదిరే మధు, భోయిల రాము, దాసరాజు ప్రవీణ్, గోపీనాథ్ యాదవ్, సుగూరు రాములు, ఎండి. ఖలీల్, జిల్లా కార్యదర్శులు జంగం సురేందర్, కృష్ణ గౌడ్, సరోజ, మోర్చాల జిల్లా అధ్యక్షులు అరవింద్ రెడ్డి, కవిత, గంధం ప్రవీణ్, కొమ్ము శ్రీనివాస్, మండల అధ్యక్షులు బుచ్చిబాబు గౌడ్, చెన్నయ్య, రాజశేఖర్ గౌడ్, కంద రవి, గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ సవరణపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి (ప్రతినిధి, జూలై 23 (సింగిడి):** ఓటర్ జాబితా సవరణపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కోరారు. గురువారం వనపర్తి పట్టణంలోని (బాలభవన్) 22వ వార్డులో సర్ ప్రక్రియను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఏర్పుల అరుణ శ్రీనివాసులు నిరంజన్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో సర్ ప్రక్రియ మందకొడిగా సాగుతుందని, అధికారులు ప్రత్యేక దృష్టి సారించి 100శాతం ఓటర్ నమోదు జరిగేవిధంగాకృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. 22వ వార్డు కౌన్సిలర్ ఏర్పుల అరుణ శ్రీనివాసులు సర్ ప్రక్రియ ప్రారంభం నుండి ప్రజలకు అందుబాటులో ఉంటూ సర్ ప్రక్రియ సజావుగా సాగడానికి చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. అన్ని వార్డులలో నాయకులు శ్రద్ధ వహించి అర్హులైన ఓటర్లు తుది జాబితాలో ఉండేవిధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. నిరంజన్ రెడ్డి వెంట బీఆర్ఎస్ నాయకులు నందిమల్ల అశోక్, జోహెబ్ హుస్సేన్, హేమంత్ ముదిరాజ్, చిట్యాల రాము, లక్ష్మణ్ గౌడ్, క్రాంతి, గొనికాడి యాదయ్య, యూసుఫ్, హరీష్, బీఎల్ఓ ఖాతున్, అంగన్వాడీ టీచర్ ఈశ్వరమ్మ, యువరాజ్ ఉన్నారు.



## రోజూ నిమ్మకాయ నీళ్లు తాగితే...

# బరువు తగ్గుతారా..?

అతివ Athiva

నిమ్మకాయ.. విటమిన్-సికి కేరాఫ్ అడ్రస్. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు, సిట్రిక్ యాసిడ్ శరీరానికి మేలు చేస్తాయనేది వంద శాతం నిజం. శరీరానికి అవసరమైన కొన్ని మైక్రో న్యూట్రియెంట్స్ దీని ద్వారా అందుతాయి. ముఖ్యంగా రోజూ సరిగ్గా నీళ్లు తాగని వారికి, నిమ్మరసం ఒక బూస్టర్‌లా పనిచేస్తుంది. బాడీని డీహైడ్రేషన్ బారిన పడకుండా కాపాడుతుంది.



నిమ్మకాయలోని ఆమ్ల గుణాలు పొట్టలోని జీర్ణరసాలను ఉత్తేజపరుస్తాయి. దీనివల్ల ఆహారం సులభంగా అరిగి.. అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తగ్గుతాయి. నిమ్మలోని సిట్రిక్ యాసిడ్ మూత్రంలో ఉండే ఖనిజాలను కరిగించడానికి సహాయపడుతుంది. దీనివల్ల కిడ్నీలో రాళ్లు ఏర్పడే ప్రమాదం తగ్గుతుందని వైద్య పరిశోధనలు చెబుతున్నాయి. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి, చర్మాన్ని తాజాగా ఉంచుతాయి.

**బరువు తగ్గడం:**
చాలామంది నిమ్మరసం తాగితే ఫ్యాట్ కరిగిపోతుందని అనుకుంటారు. కానీ నిజానికి, చక్కెరతో కూడిన కూల్ డ్రింక్స్ లేదా ఆర్టిఫిషియల్ జ్యూస్‌ల స్థానంలో నిమ్మరసాన్ని ప్రత్యామ్నాయంగా ఎంచుకోవడం వల్ల.. శరీరంలోకి క్యాలరీల లభ్యత తగ్గి, బరువు తగ్గడానికి పరోక్షంగా సాయపడుతుందే తప్ప.. నిమ్మరసం ఫ్యాట్‌ను నేరుగా కరిగించలేదు.

**సైడ్ ఎఫెక్ట్స్:**
ఏదైనా మితిమీరితే ప్రమాదమే. నిమ్మరసం ఎక్కువగా తాగడం వల్ల కొన్ని తీవ్రమైన నష్టాలు ఉన్నాయి. నిమ్మకాయలో యాసిడ్ కంటెంట్ ఎక్కువ. రోజూ ఎక్కువగా నిమ్మరసం తాగడం వల్ల దంతాల పైపొర అరిగిపోతుంది.



ఫలితంగా దంతాల సెన్సిటివిటీ పెరిగి.. చల్లని లేదా వేడి పదార్థాలు తిన్నప్పుడు పళ్లు జివ్వుమంటాయి. గ్యాస్ట్రిక్ లేదా +జు=ఱ సమస్యలతో బాధపడేవారు పరగడుపున స్ట్రాంగ్ నిమ్మరసం తాగితే.. కడుపులో మంట, అసౌకర్యం మరింత ఎక్కువవుతాయి. సిట్రస్ ఫలాలు పడని కొందరిలో చర్మంపై దద్దుర్లు, దురద వంటి అలర్జిక్ రియాక్షన్స్ రావచ్చు.

### సరైన పద్ధతి ఏంటి...

నిమ్మరసం వల్ల నష్టాలు జరగకుండా, పూర్తి లాభాలు పొందాలంటే ఆరోగ్య నిపుణులు కీలక సూచనలు చేస్తున్నారు. ఒక గ్లాసు నీటిలో అర చెక్క నిమ్మరసం మాత్రమే పిండుకోవాలి. అంతకంటే ఎక్కువ వాడకూడదు. నిమ్మరసం నేరుగా దంతాలకు తగలకుండా స్ట్రా ద్వారా తాగడం వల్ల దంతాల ఎనామెల్‌ను కాపాడుకోవచ్చు. నిమ్మరసం తాగిన వెంటనే సాదా నీటితో నోటిని బాగా పుక్కిలించి ఉమ్మేయాలి. నిమ్మరసాన్ని కేవలం ఒక ఫ్యాట్ బర్నర్‌గా చూడటం తప్పు. సరైన సమతుల్య ఆహారం, క్రమబద్ధమైన వ్యాయామం ఉన్నప్పుడే ఇది ఒక మంచి హెల్త్ సప్లిమెంట్‌గా ఉపయోగపడుతుంది.



## గౌతమ్ ఆదానీ, ముఖేష్ అంబానీ..

# ఎంత సంపాదిస్తారో తెలిస్తే..!



స్టాక్ మార్కెట్ Stock Market

బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ఇటీవల విడుదల చేసిన ఒక నివేదిక ప్రకారం, ఈ ఏడాది గౌతమ్ అదానీ రోజుకు సగటున రూ. 1,897 కోట్లు సంపాదించారు. అదే సమయంలో ముఖేష్ అంబానీ రోజుకు సగటున రూ. 1,352 కోట్లు నష్టపోయారు.

**అదానీ ఆసియాలోనే అత్యంత ధనవంతుడిగా..**
అంతటి భారీ రోజువారీ ఆదాయంతో గౌతమ్ అదానీ మరోసారి ముఖేష్ అంబానీని అధిగమించి ఆసియాలోనే అత్యంత ధనవంతుడిగా అవతరించారు. ఆయన ప్రస్తుతం బ్లూమ్‌బెర్గ్ ప్రపంచ ధనవంతుల సూచీలో 19వ స్థానంలో ఉండగా, ముఖేష్ అంబానీ ఒక స్థానం దిగజారి 20వ స్థానానికి పడిపోయారు.

**ఆదాయ వనరు ఏమిటి?**
జూన్ 2026 నాటి ఇటీవలి నివేదిక ప్రకారం.. అదానీ పోర్ట్‌ఫోలియో జుదీ×ుణూా (నిర్వహణ లాభం) రూ. 94,834 కోట్లతో సర్వకాలిక గరిష్ట స్థాయికి చేరుకుంది. అదానీ గ్రూప్ మౌలిక సదుపాయాలు, హరిత ఇంధన రంగాలపై దృష్టి సారిస్తుంది. ఈ రంగాలలో దాని వార్షిక పెట్టుబడి రూ. 1.53 లక్షల కోట్లు. ఇది ఏ భారతీయ కంపెనీలోనైనా అత్యధికం. ఫలితంగా దాని షేర్లపై పెట్టుబడిదారుల విశ్వాసం బలంగా ఉంది. దాని మార్కెట్ క్యాప్ వేగంగా పెరుగుతోంది.

**అంబానీ ఎందుకు నష్టపోయారు?**
ముఖేష్ అంబానీ ఆదాయంలో గణనీయమైన భాగం రిలయన్స్ ఇండస్ట్రీస్ నుండే వస్తుంది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద చమురు శుద్ధి కర్మాగారాన్ని నిర్వహిస్తోంది. మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న ఉద్రిక్తతలు అంబానీ గ్రూప్ వ్యాపారాలను దెబ్బతీశాయి. ఫలితంగా నిఫ్టీలో కీలక పాత్ర పోషిస్తున్న పెద్ద కంపెనీ అయిన రిలయన్స్ నుండి విదేశీ పెట్టుబడిదారులు తమ నిధులను ఉపసంహరించుకుని, ఇతర స్టాక్ మార్కెట్ల వైపు మళ్లుతున్నారు. ఇది దాని షేర్ల విలువలో తీవ్రమైన పతనానికి దారితీస్తోంది.

ఒక త్రైమాసికంలో రిలయన్స్ పెట్రోకెమికల్స్, ఆయిల్ లేదా రిటైల్ రంగాల పనితీరు పేలవంగా ఉంటే, ఒక్క రోజులోనే షేరు ధర 2-3% వరకు పడిపోవచ్చు. రిలయన్స్ భారీ మార్కెట్ క్యాప్‌ను దృష్టిలో పెట్టుకుంటే, 2% క్షీణత కూడా అంబానీ నికర సంపదను వేల కోట్ల రూపాయల మేర తగ్గించగలదు.



## రైల్వే ప్రయాణికులకు

# బిగ్ అలర్ట్..

## వందే భారత్ సహా పలు రైళ్ల రూట్లు మార్పు..

**బెంగళూరు వెళ్లే ప్రయాణికులకు, ముఖ్యంగా హైదరాబాద్ నుండి ఐటీ హబ్‌కు క్రమం తప్పకుండా ప్రయాణించే టెక్కీలకు ఇది బిగ్ అలర్ట్. బెంగళూరు రైల్వే నెట్‌వర్క్‌లో అత్యవసర మెయింటెనెన్స్, టెక్నికల్ అప్‌గ్రేడ్ పనుల కారణంగా 7, 8 తేదీల్లో రైళ్ల రాకపోకల్లో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. కేఆర్ పురం - వైట్‌ఫీల్డ్ సెక్షన్ పరిధిలో రైల్వే శాఖ ఈ పనులను చేపట్టింది. ఐటీ కారిడార్‌ను సిటీ సెంటర్‌తో కలిపే అత్యంత బిజీ రూట్ ఇదే కావడంతో ప్రయాణికులు తమ ప్రయాణాలను ముందే ప్లాన్ చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.**

వందే భారత్ సహా పలు రైళ్లపై ప్రభావం టెక్నికల్ బ్లాక్ కారణంగా పలు ప్రీమియం రైళ్ల వేళల్లో మార్పులు జరిగాయి.
రూట్ల మళ్లింపు: హైదరాబాద్ - బెంగళూరు, చెన్నై - బెంగళూరు రూట్లలో నడిచే ప్రతిష్టాత్మక వందే భారత్ ఎక్స్‌ప్రెస్ సహా పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల రూట్లను మళ్లించారు.
ప్రత్యామ్నాయ స్టేషన్లు: కొన్ని ముఖ్యమైన రైళ్లను కేఎస్ఆర్ బెంగళూరు స్టేషన్‌కు కాకుండా ఎస్ఎంవీటీ బెంగళూరు వంటి ప్రత్యామ్నాయ స్టేషన్లకు మళ్లిస్తున్నారు.
నో హాల్టింగ్: పనులు జరుగుతున్న సమయంలో సాంకేతిక కారణాల వల్ల కొన్ని రైళ్లు కేఆర్ పురం స్టేషన్‌లో ఆగకపోవచ్చని రైల్వే వర్గాలు స్పష్టం చేశాయి.
ప్రయాణికులకు లాస్ట్ మినిట్ గైడ్
ఈ టెక్నికల్ మార్పుల వల్ల ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు రవాణా నిపుణులు ఈ సూచనలు చేస్తున్నారు.

లైవ్ స్టేటస్ చెక్ చేసుకోండి: మీరు స్టేషన్‌కు బయలుదేరే ముందే మీ రైలు ఎక్కడ ఉంది, ఏ స్టేషన్‌కు మళ్లించారు అనే విషయాలను చీజుూ లేదా ×=జుజ అఫీషియల్ యాప్‌లో ఒకటికి రెండుసార్లు క్రాస్ చెక్ చేసుకోండి.

బెంగళూరు మెట్రో బెస్ట్ ఆప్షన్: ఒకవేళ మీ రైలు రూట్ మారి ఐటీ కారిడార్‌కు దూరంగా ఉన్న ఎస్ఎంవీటీ లేదా కంటోన్మెంట్ స్టేషన్‌కు చేరుకుంటే.. అక్కడి నుండి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా మీ రూమ్‌లకు లేదా నివాస ప్రాంతాలకు వెళ్లేందుకు బెంగళూరు నమ్మ మెట్రో పర్పుల్ లైన్సేవలను ఉపయోగించుకోవడం చాలా సులభం. సమయం ఆదా అవుతుంది.

**కంటోన్మెంట్ - ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ:** వైట్‌ఫీల్డ్ ఏరియాలో పనులు జరుగుతున్నందున,



ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లే ప్రయాణికులు కంటోన్మెంట్ స్టేషన్ నుండి నడిచే ప్రత్యేక బీఎంటీసీ వాయు వజ్ర ఎయిర్‌పోర్ట్ బస్సు సర్వీసులను ఉపయోగించుకుని సురక్షితంగా చేరుకోవచ్చు.

**టికెట్ రీఫండ్ -- తత్కాల్ నియమాలు..**
ఆటోమేటిక్ రీఫండ్: రైల్వే పనుల కారణంగా ఒకవేళ రైళ్లు పూర్తిగా రద్దయితే, ప్రయాణికులు ఎలాంటి దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు. ఐఆర్‌సీటీసీ ద్వారా ఆటోమేటిక్‌గా పూర్తి డబ్బులు మీ అకౌంట్‌కు రీఫండ్ అవుతాయి.
**ఫైలింగ్:** రూట్ మళ్లింపు వల్ల మీ గమ్యస్థాన స్టేషన్ మారినట్లయితే మరియు మీరు ఆ ప్రత్యామ్నాయ స్టేషన్‌లో దిగడానికి ఇష్టపడకపోతే, మీరు ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్‌లో టికెట్ డిపాజిట్ రిసిప్ట్ ఫైల్ చేసి రీఫండ్ క్లెయిమ్ చేసుకోవచ్చు.

ఆల్టర్నేట్ బుకింగ్స్: అత్యవసరంగా ప్రయాణించాల్సిన వారు రైల్వే హెల్ప్‌లైన్ నంబర్ 139 ని సంప్రదించి, కరెంట్ బుకింగ్ లేదా తత్కాల్ కోటా స్టేటస్ చూసుకుని ప్రత్యామ్నాయ రైళ్లలో సీట్లు బుక్ చేసుకోవడం ఉత్తమం.

## మ్యాక్సీ స్కూటర్లకు పెరుగుతున్న పోటీ..
## టీవీఎస్ కూడా రెడీ

స్కూటర్.. అంటే ఒకప్పుడు ఫ్యామిలీ టూవీలర్ మాత్రమే. ఇటీవల కాలంలో వీటి రూపు మారుతోంది. సామర్థ్యమూ పెరుగుతోంది. కుర్రకారును ఆకట్టుకోవడానికి కంపెనీలు స్టైలిష్ లుక్‌లో పవర్‌ఫుల్ ఇంజిన్‌తో మ్యాక్సీ స్కూటర్లను లాంచ్ చేస్తున్నాయి. ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ టీవీఎస్ ఆ దిశగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే యమహా ఏరోక్స్ 155, హీరో జూమ్ 160 మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి. త్వరలో హోండా కూడాూఱఎ160 పేరిట కొత్త స్కూటర్‌ను లాంచ్ చేయడానికి సన్నాహాలు చేస్తోంది. దీంతో ప్రీమియం స్కూటర్ సెగ్మెంట్‌లో గట్టి పోటీ నెలకొనే అవకాశం ఉంది. ప్రస్తుతం టీవీఎస్ కంపెనీ జూపిటర్, ఎన్‌టార్క్ పేరిట స్కూటర్లను విక్రయిస్తోంది. ఇందులో స్పోర్టీ లుక్‌లో ఉండే ఎన్‌టార్క్ కుర్రకారును ఆకట్టుకుంటోంది. దీంతో ఎన్‌టార్క్ 150 సీసీని సైతం కంపెనీ లాంచ్ చేసింది. ఇప్పుడు మరింత పవర్‌ఫుల్ ఇంజిన్‌తో 160 సీసీ మ్యాక్సీ స్కూటర్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ స్కూటర్‌ను పూర్తి కొత్త ప్లాట్‌ఫామ్‌పై రూపొందుతున్నట్లు సమాచారం. లిక్విడ్ కూల్డ్ ఇంజిన్‌తో టీవీఎస్ పోర్ట్‌ఫోలియోలోనే అత్యంత అధునాతన స్కూటర్‌గా కాబోతోందని తెలుస్తోంది. యమహా ఏరోక్స్ 155, హీరో జూమ్‌కు పోటీగా ఇదే సామర్థ్యంలో టీవీఎస్ మ్యాక్సీ స్కూటర్ రాబోతోందని తెలుస్తోంది. అధిక వీల్ బేస్, బ్లూటూత్ కనెక్టివిటీ, నావిగేషన్, డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, డిస్క్ బ్రేక్స్‌తో వచ్చే ఏడాది లాంచ్ కాబోతోందని సమాచారం.

ప్రభాతనవ
సింగిడి
ప్రతి రంగు ఓ నిజం
Singidi
శుక్రవారం
24-7-2026

# తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక దాశరథి

### ఘనపురం మోడల్ స్కూల్‌లో ఘనంగా జయంతి వేడుకలు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (సింగిడి)** తెలంగాణ ఆత్మగౌరవాన్ని "నా తెలంగాణ కోటి రతనాల వీణ" అనే అమర వాక్యంతో ప్రపంచానికి చాటిచెప్పిన మహాకవి, అభ్యుదయ కవి దాశరథి కృష్ణమాచార్య జయంతిని ఘనపురం మోడల్ స్కూల్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. మూడు రోజులపాటు జరుగుతున్న తెలుగు, బయాలజీ శిక్షణ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ వేడుకలో దాశరథి చిత్రపటానికి ప్రిన్సిపాల్ ఈ. తిరుపతి, తెలుగు, బయాలజీ ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఈ. తిరుపతి మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం జూలై 22న దాశరథి జయంతిని ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని, ఆయన సాహిత్య స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. జయశంకర్ సారస్వత సమితి అధ్యక్షుడు గడ్డం లక్ష్మయ్య మాట్లాడుతూ, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా అక్షరాయుధంతో పోరాడిన గొప్ప సాహితీవేత్త దాశరథి కృష్ణమాచార్య అని కొనియాడారు. తెలుగు భాషాభివృద్ధికి ఆయన చూపిన మార్గంలో నేటి తరం ముందుకు సాగాలని సూచించారు. రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామిడి సతీష్ రెడ్డి మాట్లాడుతూ, దాశరథి రచించిన 'అగ్నిధార', 'రుద్రవీణ', 'తిమిరంతో సమరం' వంటి కావ్యాలు తెలుగు సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచాయని పేర్కొన్నారు. 'తిమిరంతో సమరం' గ్రంథానికి 1974లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించిందని గుర్తుచేస్తూ, మహబూబాబాద్ జిల్లాకు దాశరథి పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం ఆయన దాశరథి కవితలను చదివి వినిపించారు. బయాలజీ డీఆర్‌పీ బొక్క ప్రభాకర్ రెడ్డి మాతృభాష గొప్పదనాన్ని చాటిచెప్పే కవితను వినిపిస్తూ, దాశరథి పీడిత ప్రజల గొంతుకగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో రచయిత పాకాల శ్రీనివాస్ రెడ్డి, సంగోజు సతీష్, తెలుగు జిల్లా రిసోర్స్ పర్సన్స్ బైరి నరసింహస్వామి, కట్ట సుధాకర్, చంద్రమౌళి, రాజు నాయక్, నలగొండ సురేష్, రాజయ్య, రాజబాబు, భాస్కర్, వీరశర్మ, పూర్ణశర్మ, కుసుమ కుమారి, సంజీవ్, పరం సింగ్, జ్యోతి, కవిత, కుర్రి శ్రీనివాస్, శ్రీధర్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# చలో లోక్ భవన్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం



**యాదాద్రి భువనగిరి, (సింగిడి)** లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అప్రజాస్వామిక అరెస్టుకు నిరసనగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు హైదరాబాద్ లోని లోక్ భవన్ వద్ద నిర్వహించిన 'చలో లోక్ భవన్' కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలు, ప్రశ్నాపత్రం లీక్ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్ని తీవ్రంగా ఖండిస్తూ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని అణచివేసే చర్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, రాజ్యాంగ విలువలను పరిరక్షించడం ప్రతి ప్రజాస్వామ్యవాదిపై ఉన్న బాధ్యత అని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజల గొంతుకను అణచివేసే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ ఎన్నటికీ సహించదని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. అనంతరం పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి , నిరసన కార్యక్రమంలో పాల్గొని పోలీసులు అదుపులోకి తీసుకున్న మంత్రి వివేక్ వెంకటస్వామి మరియు ఎమ్మెల్యే మందుల శామ్యూల్ కలిసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్య హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం మరింత ఉద్ధృతంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చెరువుల్లో నీటిని తొలగిస్తే కఠినచర్యలు

### ఐబి డీఈ జనార్ధన్



**వేములపల్లి, (సింగిడి)** వేములపల్లి మండల పరిధిలోని గ్రామ చెరువుల నుంచి అక్రమంగా నీటిని తొలగిస్తే చట్టపరంగా తగిన చర్యలు తీసుకుంటామని ఐబీ డీఈ జనార్ధన్ హెచ్చరించారు. మంగళవారం మండలంలోని వేములపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల రెండు చెరువుల నుంచి నీటిని బయటకు వదలకుండా చూడాలని కోరుతూ సర్పంచ్ పుట్టల సందీప్‌కుమార్‌కు ప్రజా నోటీసు అందజేశారు. ఈ క్రమంలో ఐబీ డీఈ జనార్ధన్ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం కారణంగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడి వర్షాలు కురవకపోవడంతో చెరువులు నిండే అవకాశం లేకుండా పోయిందని తెలిపారు. దీనివల్ల నిల్వలు గణనీయంగా పడిపోయి నీటి కొరత తీవ్రస్థాయికి చేరిందని చెప్పారు. రాబోయే కాలంలో తాగునీటి అవసరాలకు ఇబ్బందులు ఎదురుకాకుండా ముందస్తు జాగ్రత్తగా చెరువుల నుంచి నీటిని తొలగించడం, మోటార్ల ద్వారా వ్యవసాయ అవసరాలకు తోడుకోవడం పూర్తిగా నిషిద్ధమని ఆంక్షలు విధించారు. ఆయకట్టు కింద రైతులు వరి విస్తీర్ణాన్ని వీలైనంత తగ్గించుకుని తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలని సూచించారు. నిబంధనలను ధిక్కరించి ఎవరైనా నీటిని తోడేందుకు పూనుకుంటే చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని అప్రమత్తం చేశారు. భూగర్భ జలాల పరిరక్షణతో పాటు తాగునీటి ఎద్దడిని నివారించడానికి గ్రామస్తులు, నీటి వినియోగదారుల సంఘం సభ్యులు నీటిపారుదల శాఖకు తమ సంపూర్ణ సహకారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐబీ అధికారులతో పాటు స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్‌సిడిఏలను వెంటనే విడుదల చేయాలి: తపస్



**అమరచింత, (సింగిడి)** పిఆర్సీ డీఏలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని తపస్ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు కృష్ణ డిమాండ్ చేశారు. మేరకు బుధవారం ఆత్మకూరు పట్టణంలోని జెడ్ పి హెచ్ స్ పాఠశాల ఆవరణలో కాంప్లెక్స్ హెచ్‌ఎం బాలస్వామి, ఎంఈఓ శ్రీనివాసులు తపస్ మండల అధ్యక్షులు ఉమా శంకర్ మాట్లాడుతూ పి ఆర్ సి డి ఏ లను విడుదల చేయడంలో నిర్లక్ష్య వహించడా నికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సమస్యల సాధన కోసం ఆగస్టు 1వ తేదీన హైదరాబాదులో మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ధర్నాకు సంబంధించిన గోడవ పత్రికలను విడుదల చేశారు. ఈ ధర్నాకు ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ శాంతన్న నారాయణ తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అమెరికా స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలి

### అంబేద్కర్ విగ్రహం ముందు ఏఐకేఎస్ ఏఐఏడబ్ల్యూయు నిరసన

**అమరచింత, (సింగిడి):** భారత్ అమెరికా స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలని ఐకేఎస్ ఏఐఏ డబ్ల్యూ యు నాయకులు భారత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం అమరచింతలోని అంబేద్కర్ విగ్ర హం మొదలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కోశాధికారి బి వెంకటేష్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అజయ్ డివైఎఫ్ఐ జిల్లా నాయకులు చంటి మాట్లాడుతూ భారత ప్రభుత్వం అమెరికా, యూరోపియన్ యూనియన్, యునైటెడ్ కింగ్‌డమ్, న్యూజిలాండ్ తదితర దేశాలతో కుదుర్చుకుంటున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు ( ఎఫ్ టి ఏ ఎస్)




భారత వ్యవసాయం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, పాడి పరిశ్రమ, చిన్న, సన్నకారు రైతులు, వ్యవసాయ కార్మికులు, సూక్ష్మ--చిన్న--మధ్య తరహా పరిశ్రమలు ( ఎం ఎస్ ఎం ఈ ఎస్) మరియు దేశ ఆహార భద్రతకు తీవ్రమైన ముప్పు వారన్నారు. భారీ సబ్సిడీలు పొందిన విదేశీ వ్యవసాయ ఉత్పత్తులు భారత మార్కెట్‌ను ఆక్రమించడం, దేశీయ పంటలకు గిట్టుబాటు ధరలు పడిపోవడం, రైతుల జీవనోపాధి నాశనం కావడం, విత్తనాలపై బహుళజాతి కంపెనీల గుత్తాధిపత్యం పెరగడం, నిరుద్యోగం అధికమవడం వంటి పరిణామాలను మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. రానున్న రోజుల్లో ఈ ఒప్పందాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున రైతులను సమీకరించి పోరాటాలు చేస్తామని వారు హెచ్చరించారు. లిఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు అంజిరెడ్డి రాజు శ్రీను వెంకన్న రాజు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నాగరాజు నిశాంత్ డివైఎఫ్ఐ మండల నాయకులు కరుణాకర్ షారుక్ రాజిక్ తప్పు ప్రెస్ శ్రీను అంజి ఇస్మాయిల్ జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై 27న "ఛలో పార్లమెంట్

- జంతర్ మంతర్ వద్ద ఒక రోజు ధర్నా
- పోస్టర్ ఆవిష్కరించిన టీడబ్ల్యూజేఎఫ్



**కుత్బుల్లాపూర్, (సింగిడి):** కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన జర్నలిస్టుల సమస్యలపై ఈ నెల 27న "ఛలో పార్లమెంట్" కార్యక్రమం చేపడుతున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు వెల్లడించారు. బుధవారం హైదరాబాద్ హైదర్ గూడ లోని న్యూస్ సర్వీస్ సిండికేట్(ఎన్ ఎస్ ఎస్) లో జరిగిన మీడియా సమా వేశంలో ఫెడరేషన్ అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్‌లు ఛలో పార్లమెంట్ పోస్టర్ ను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పార్లమెంట్ వర్షాకాల సమా వేశాలు జరుతున్నందున దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి, పార్లమెంట్ సభ్యుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించాలని కోరుతూ ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పరిధిలో పరిష్కరించాల్సిన జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్‌ల పునరుద్ధరణ, జర్నలిస్టుల రక్షణకు పార్లమెంట్ లో ప్రత్యేక చట్టం చేయడం, రిటైర్డ్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం, జాతీయ మీడియా కమీషన్ ఏర్పాటు, ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియాకు చట్టబద్ధత వంటి డిమాండ్ల ను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ డిమాండ్ల సాధనకై 27న ఢిల్లీలోని పార్లమెంట్ (జంతర్ మంతర్) వద్ద ఒక రోజు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు రైలు ప్రయాణ చార్జీల్లో 50 శాతం రాయితీ కల్పిస్తూ దాదాపు పదిహేనేళ్ళ పాటు కొనసాగిన రైల్వే రాయితీని కేంద్ర ప్రభుత్వం కోవిడ్ సందర్భంగా నిలిపివేసిందని, ఈ సదుపాయాన్ని తిరిగి పునరుద్ధరించకపోవడంతో దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. జర్నలిస్టుల రైల్వే రాయితీ పాసులను పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా మీడియా రంగం విస్తరించిన నేపథ్యంలో వివిధ సమస్యలను పరిష్కరించేందుకు ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో "నేషనల్ మీడియా కమీషన్" ఏర్పాటు చేయాలని వారు కోరారు. వివిధ రాష్ట్రాలలో అనేకమంది రిటైర్డ్, సీనియర్ జర్నలిస్టులకు ఎటువంటి ఆదాయ వనరులు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయయని, కొన్ని రాష్ట్రాలలో రిటైర్డ్ జర్నలిస్టులకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ స్కీం అమలు చేస్తున్నప్పటికి జాతీయ స్థాయిలో పెన్షన్ స్కీం లేకపోవడం వల్ల మిగతా రాష్ట్రాలలో ఈ స్కీం అమలుకావడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ఒకే పెన్షన్ విధానం ఉండేలా "జాతీయ పెన్షన్ పథకం" అమలు చేయాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అనేక రాష్ట్రాలలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, హత్యలు, అక్రమ కేసులు వంటి వాటిని అరికట్టేందుకు పార్లమెంట్ లో "జర్నలిస్టుల రక్షణ చట్టం" తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియాలకు పూర్తి స్థాయిలో చట్టబద్ధత కల్పించాలని అన్నారు. పాత్రికేయ సంఘాలకు,జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలకు ప్రభుత్వ భూముల కేటాయింపును నిరాకరిస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును సమీక్షించి, దేశవ్యాప్తంగా పాత్రికేయులకు ఇళ్ళస్థలాలు కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ డిమాండ్ల సాధనకై 27న జరిగే "ఛలో పార్లమెంట్" కార్యక్రమంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి జర్నలిస్టులు, టీడబ్ల్యూజేఎఫ్ బాధ్యులు పాల్గొంటారని, ఢిల్లీ, యూపీ తదితర రాష్ట్రాలకు చెందిన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) నాయకులు కూడా ధర్నాలో పాల్గొంటారని తెలిపారు. ధర్నా అనంతరం పలువురు కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులను కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. మీడియా సమావేశంలో ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుంచం శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె. పాండురంగారావు, పి. అశోక్ కుమార్ గౌడ్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్, రంగారెడ్డి జిల్లా కో-కన్వీనర్ నంబి పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టు రైతులకు అవగాహన సదస్సు



**మహాదేవపూర్ (సింగిడి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని పట్టు పరిశ్రమ కార్యాలయంలో పట్టు రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టు పరిశ్రమ ఉమ్మడి వరంగల్ జిల్లా అధికారి రజిత, జెడి అనసూయ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని, వివిధ రకాల రాయితీలు అందిస్తుందని పట్టు పరిశ్రమ (సెరికల్చర్) ను ప్రోత్సహించడానికి రైతులకు తోటల పెంపకం, పట్టుపురుగుల యాజమాన్య పద్ధతులపై పట్టు పరిశ్రమ శాఖ అధికారులు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారని వారు వివరిం చారు. రైతులు సాగులో సేంద్రియ ఎరువుల వాడకం, ప్రభుత్వ రాయితీలు ఆధునిక పెంపకం పద్ధతులపై, పట్టు పరిశ్రమ ద్వారా వచ్చే ప్రయోజనాలు అందుబాటులో ఉన్న రాయితీలను సద్వినియోగం చేసుకొని లాభాలు పొందాలని వారు తెలిపారు. ప్రభుత్వం పట్టుపురుగుల పెంపకానికి అవసరమైన షెడ్ల నిర్మాణం, పరికరాలు మరియు మల్బరీ మొక్కల పెంపకానికి సబ్సిడీలు ప్రోత్సాహకాలు అందిస్తుందని అన్నారు. రాయితీల కోసం మీ జిల్లాలోని సహాయ పట్టు పరిశ్రమ శాఖ అధికారిని సంప్రదించాలని తెలిపారు. అనంతరం 24 మంది రైతులకు పంపులు, జీవనసుధ పిచికారి మందను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా ఏడి తిరుపతిరెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ రవికుమార్ తోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# దుందిగల్‌లో ప్రజాసమస్యలపై పాదయాత్ర





**కుత్బుల్లాపూర్, (సింగిడి):** 296 డివిజన్ దుందిగల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారానికి పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ వైస్ ప్రెసిడెంట్ అమరం ముత్యం రెడ్డి, టిపిసిసి క్యాంపెయిన్ కమిటీ సభ్యులు లద్దిపిర్ల నర్సింగ్ రావు గౌడ్, దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్, ఆకుల ప్రేమ్ కుమార్ పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుందిగల్ సర్కిల్ ఏఈ సురేందర్ నాయక్, శానిటేషన్ ఏఈ అశోక్ కుమార్ తో కలిసి గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్ల సమస్యలు, రోడ్ల మధ్యలో అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలు, ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ వైర్లు, రోడ్లపై ఏర్పడిన గుంతలు, మలిపెద్ది బస్తి వెనుక ఉన్న కందకం కట్టుకాలువ సమస్య, కొరివి బస్తిలో బోర్ ఫ్లషింగ్ సమస్య, డ్రైనేజీ మ్యాన్‌హోల్స్, అవుట్‌లెట్స్, నీటి నిల్వలు తదితర సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి అవసరమైన చర్యలు చేపట్టి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. సమస్యల పరిష్కారానికి అధికారులు సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పండుగ శ్రీశైలం ముదిరాజ్, ఉదయ్ గౌడ్, మహేష్ ముదిరాజ్, సిరగల్ల బాబు, ఆకుల మధుసూదన్, ఏలూరి నవీన్ గౌడ్, ఏలూరి సాయ్ కుమార్ తదితర నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భువనగిరిలో తాగునీటి ఎద్దడి నివారించాలని బీఆర్ఎస్ ధర్నా



**యాదాద్రి భువనగిరి, (సింగిడి):** భువనగిరి మున్సిపాలిటీలో నీటి సరఫరా చేసే పైప్ లైన్ రిపేరు లీకేజీ లు జరగడంతో గత నాలుగు రోజులుగా త్రాగునీటి సరఫరా అంతరాయం ఏర్పడింది. పట్టణ సమస్య నిర్లక్ష్యంతో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాలకులు పట్టించుకోవడంలేదని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట ఖాలి బిందెలతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత కొద్ది రోజుల క్రితం నీటి ఎద్దడి లేని ప్రాంతాలలో నామమాత్రంగా జనరల్ ఫండ్ నుండి చేతి పంపులు బోర్లు వేయించారని నీటి కొరత ఉన్న ఏరియాలో నీటి సరఫరా లేక పట్టణంలో అనేక వార్డ్ లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. భువనగిరి మున్సిపాలిటీలో కనీసం నీటి సరఫరా చేయలేని పాలకులు మాకెందుకు అంటూ నిరసనగళం విప్పారు. భువనగిరి మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో డిమాండ్ సరిపడా త్రాగునీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చెన్న స్వాతి మహేష్, నాకోటి నగేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ పెంట నరసింహ, పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్, కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి. మాజీ కౌన్సిలర్లు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో విద్యార్థులపై దాడిని ఖండించిన వర్షిత్



**ఆమనగల్లు, (సింగిడి):** ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థులపై జరిగిన దాడిని బీఆర్ఎస్వీ నాయకుడు మీసాల వర్షిత్ తీవ్రంగా ఖండించారు. బుధవారం ఆమనగల్లు పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వర్షిత్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు విద్యార్థులకు ఉందని, వారిపై బలప్రయోగం చేయడం అప్రజాస్వామికమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల గొంతు నొక్కడం మానేసి, సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై నిష్పాక్షిక విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# ఓటు హక్కును కాపాడుకోవాలి

### నేమూరి శ్రీధర్ గౌడ్



**అల్వాల్, (సింగిడి):** అర్హతులైన ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును కాపాడుకునేందుకు ప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగస్వాములు కావాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నేమూరి శ్రీధర్ గౌడ్ పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశానుసారం కానాజీ గూడ లో 15 రోజులుగా 18 బూతుల సర్ ప్రక్రియను నిర్వహిస్తున్నామని మంచిస్పందన వస్తుం దని నిర్వాహకులు నేమూరి శ్రీధర్ గౌడ్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించే బాధ్యత కార్యకర్తలపై బి ఎల్ వో లపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్,కల్లేపల్లి సంపత్, సురేష్, సురేష్ రెడ్డి, మురళి గౌడ్, కన్నా, ముత్యాలు, శంకర్, అమృత శ్రీలత బిఎల్‌ఓలు విజయ కుమార్, శివకుమార్, ఉషారాణి, జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సర్వే ప్రక్రియ పారదర్శకంగా జరగాలి

### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





**ఆమనగల్లు, (సింగిడి)::** కడ్తాల్ మండల పరిధిలోని టాక్రాజుగూడలో భూ భారతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భూ సర్వే, రీ-సర్వే ప్రక్రియను ఎటువంటి పక్షపాతం లేకుండా, పారదర్శకంగా పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. భూ యజమానులందరికీ న్యాయం జరగాలని, ప్రజలు అధికారులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏడీ రామ్‌రెడ్డి, ఎమ్మార్వో జయశ్రీతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులపై లాఠీచార్జి ప్రజాస్వామ్యానికి మచ్చ



**మంత్రి పొన్నం ప్రభాకర్**

నీట్ పేపర్ లీకేజీపై పార్లమెంట్‌లో చర్చ జరగాలి..
ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి
హుస్నాబాద్‌లో కాంగ్రెస్ మహాధర్నా..
రాహుల్ గాంధీ సహా అగ్రనేతల అరెస్టులను ఖండించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ (సింగిడి):** హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మహాధర్నా నిర్వహిం చింది. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై జరిగిన లాఠీచార్జిని నిరసిస్తూ లోకసభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీతో పాటు కాంగ్రెస్ ఎంపీలు చేపట్టిన శాంతియుత నిరసన కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం అక్రమ అరెస్టులకు పాల్పడటాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఈ మహాధర్నా చేపట్టారు. ఈ కార్యక్ర మంలో వివిధ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, సర్పంచులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిరసనకారులు చేతుల్లో ప్లకార్డులు ప్రదర్శిస్తూ నీట్ పేపర్ లీకేజీకి బాధ్యులైన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని, నీట్ అంశంపై పార్లమెంట్‌లో సమగ్ర చర్చ నిర్వహించాలని, పేపర్ లీక్ వ్యవహారంపై కేంద్ర హోంమంత్రి దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని, నీట్ పేపర్ లీక్ కారణంగా ఆత్మహత్యలకు పాల్పడిన విద్యార్థుల కుటుంబాలకు తగిన ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జిపై నిష్పక్షపాత విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, విద్యార్థులపై జరిగిన దాడిని ఖండిస్తూ వారికి మద్దతుగా రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీతో పాటు కాంగ్రెస్ ఎంపీలు శాంతియుతంగా నిరసన తెలియజేస్తే వారిని నిరంకుశంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. మొన్న జరిగిన విద్యార్థుల నిరసన స్వాతంత్ర్య ఉద్యమం లోని సత్యాగ్రహాన్ని గుర్తు చేసిందని, ఎలాంటి హింసకు తావులేకుండా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జి చేయడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. ఈ ఘటనలో అనేక మంది విద్యార్థులు గాయపడినా కేంద్ర ప్రభుత్వం కనీసం సంఘీభావం ప్రకటించలేదని, హోంమంత్రి ఇప్పటివరకు స్పందించకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా "ఛాత్రోంకి గంజ్" కార్యక్రమం ద్వారా రాహుల్ గాంధీ విద్యార్థుల సమస్యలను తెలుసుకుంటూ వారి గొంతుకగా నిలుస్తున్నారని, విద్యా వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపుతూ యువతకు అండగా ఉంటున్నారని తెలిపారు. అలాంటి నాయకులు శాంతియుతంగా నిరసన తెలియజేస్తే అక్రమ అరెస్టులు చేయడం కేంద్ర ప్రభుత్వ అహంకార వైఖరికి నిదర్శనమని అన్నారు.

నీట్ పేపర్ లీకేజీ దేశంలోని లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చిందని, దీనిపై పార్లమెంట్‌లో సమగ్ర చర్చ జరిపి నిజానిజాలను దేశ ప్రజలకు వెల్లడించాలని, ఈ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని, లీకేజీ కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు తగిన నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే లాఠీ చార్జికి బాధ్యులైన అధికా రులను సస్పెండ్ చేసి గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ప్రజాస్వామ్య హక్కులను అణచివేసే చర్యలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని, స్వాతంత్ర్యం కోసం పోరాడిన పార్టీగా రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను రాజకీయ కోణంలో కాకుండా మానవీయ దృక్పథంతో పరిష్కరించాలని, దేశ యువత భవిష్యత్తును కాపాడే నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మహాధర్నాలో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగు తుందని స్పష్టం చేశారు.

## జలసిరి విజయమే గ్రామాభివృద్ధికి బాట

వెల్లుల్లలో పనుల పరిశీలన చేసిన డీఆర్డీవో రఘువరన్
నీటి సంరక్షణ పనులపై అధికారులకు దిశానిర్దేశం



**మెట్‌పల్లి, (సింగిడి):** గ్రామాల్లో జలసిరి కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేసి, నీటి సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని డీఆర్డీవో రఘువరన్ అన్నారు. బుధవారం మెట్‌పల్లి మండలం వెల్లుల్ల గ్రామపంచాయ తీలో జలసిరి కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటి ఇంకుడు గుంతల వద్ద ముగ్గులు వేయడం, గ్రామంలోని అంతర్గత రహదారుల వెంట మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేయడం, ప్రజలకు మొక్కలను పంపిణీ చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గ్రామపం చాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావే శంలో పాల్గొని జలసిరి పనుల పురోగతిపై సమీక్షిం చారు. వర్షపు నీటిని ఒడిసిపట్టేలా ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు, గ్రామాల్లో నీటి సంరక్షణ పనులు చేపట్టాలని సూచించారు. అనంతరం మెట్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లతో సమావేశం నిర్వహించారు. జలసిరి కార్యక్రమ లక్ష్యాలు, వాటర్ కన్జర్వేషన్ పనుల ప్రాధాన్యం, అమలు విధానంపై సమగ్రంగా వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో భూగర్భ జలాల పెంపునకు దోహదపడే పనులను నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్ర మంలో వెల్లుల్ల గ్రామ సర్పంచ్ గూడూరు తిరుపతి, పంచాయతీ కార్యదర్శి నారాయణ, ఎంపీడీవో మహేందర్, ఏపీవో, టెక్నికల్ అసిస్టెంట్ సుమన్, ఈజీఎస్ ఈసీ లక్ష్మయ్య, వార్డు సభ్యులు భూమేష్, ముబీన్, వందన, సువర్ణ, ఐకేపీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

'ఎల్‌నినో' సన్నాహక సమీక్ష సమావేశం

## ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



**హుస్నాబాద్, (సింగిడి):** ఈనెల 23వ తేదీ గురువారం హుస్నాబాద్ ఐఓసీలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఏడు మండలాలకు సంబంధించి వానాకాలం--2026లో ఎల్-నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు నిర్వహించనున్న సమీక్ష సమావే శానికి సంబంధించిన ముందస్తు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ కె. హైమావతి బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సమావే శానికి మూడు జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయ, ఉద్యానవన, గ్రామపం చాయతీ, గ్రామీణాభివృద్ధి, నీటిపారుదల, విద్యుత్ తదితర శాఖల అధికారులు హాజరుకానున్నందున ఆయా శాఖలు తమ యాక్షన్ ప్లాన్‌ను వివరించేందుకు ప్రొజెక్టర్ ఏర్పాటు చేయాలని, జిల్లాల వారీగా అధికారులకు ప్రత్యేక సీటింగ్ ఏర్పాటు చేయాలని, మూడు జిల్లాలకు చెందిన అధికారులు హాజరుకానున్న నేపథ్యంలో తగినంత తాగునీటి సౌకర్యం కల్పించాలని కలెక్టర్ సూచించారు. సమావేశం ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగే అవకాశం ఉన్నందున మధ్యాహ్న భోజనం, టీ, స్నాక్స్, డ్రింకింగ్ వాటర్, ఫర్నిచర్, మైక్ వ్యవస్థ, నిరంతర విద్యుత్ సరఫరా తదితర ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని ఆర్డీఓ రామ్మూర్తిని ఆదేశించారు.

రాహుల్ అరెస్టుపై కదంతొక్కిన

## కాంగ్రెస్ పార్టీ శ్రేణులు...

కేంద్ర మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్..
గాంధీ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ..



**జమ్మికుంట (సింగిడి):** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేపర్ లీకులు చేసి విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటుందని, శాంతి యుతంగా ర్యాలీ చేస్తున్న విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేసి, విద్యార్థులకు మద్దతుగా లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని అరెస్ట్ చేయడం దుర్మార్గమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. బుధవారం రోజున కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, చొప్పదండి శాసన సభ్యుడు మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలోని గాంధీనగర్ కార్ఖానా గడ్డ గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్ర మానికి మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారా యణ, గ్రంథాలయ ఛైర్మెన్ సత్తు మల్లేశం, సుడా మాజీ ఛైర్మెన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, నగర అధ్యక్షుడు అంజన్ కుమార్, కరీంనగర్ అసెంబ్లీ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశానికి యువత ప్రధాన బలమని చెప్పిన ప్రధాని మోదీ ఆ యువతపై దాడి చేయించడం సమంజసం కాదని, వారి పక్షాన కొట్లాడుతున్న ప్రతిపక్ష నేతలను అరెస్ట్ చేయడం ఏంటని ప్రశ్నించారు. భేషరతుగా నీట్ ఎగ్జామ్ పేపర్ లేకు సంబంధించి వ్యవహారంపై పార్లమెంట్‌లో చర్చ జరగాలని, విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని అన్నారు. అనంతరం గాంధీ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ తీయగా, పార్టీ శ్రేణులు భారీగా పాల్గొని బీజేపీ అవలం భిస్తున్న తీరుపై వ్యతిరేక నినాదాలు చేశారు. స్థానికంగా ఉన్న కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఈ విషయంపై పార్లమెంట్ లో చర్చ జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అధ్వానంగా వెల్గటూర్ ఆర్టీసీ బస్టాండ్



**వెల్గటూర్, (సింగిడి):** నిత్యం వందల సంఖ్యలో ప్రయాణికులతో కిటకిట లాడే వెల్గటూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ సమస్యల వలయంలో కొట్టు మిట్టాడుతోంది. ఎండొస్తే దుమ్ము ధూళి, వానొస్తే బురదతో గుంతల మయంగా మారి ప్రయా ణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చిన్నపాటి వర్షానికే గుంతలు ఏర్పడడంతో నీరు నిల్వ ఉండి బస్సుల రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. బస్టాండ్ వెనకాల చెత్తా చెదారం పేరుకు పోవడంతో మురుగు నీరు నిలిచి దుర్గంధం వెదజల్లుతోంది. బస్సులు బస్టాండ్ లోపలికి వెళ్ళి వచ్చే దారి, కోటిలింగాల ఆర్ అండ్ ఆర్ కాలనీ కి వెళ్ళే దారి ఒకటే కావడంతో ఇరుకుగా మారి ప్రమా దాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంది. దీనిపై అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ఆర్టీసీ అధికారులు ఏటా మరమ్మ తుల పేరిట నిధులు ఖర్చు చేసి తూతూ మంత్రంగా పనులు చేయిస్తుండడంతో సమస్యలు పునరావృతం అవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

నీట్-యూజీ పేపర్ లీక్‌తో

# మోడీ సర్కార్‌కు మూడింది..!

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
విద్యార్థులపై లాఠీచార్జికి బాధ్యత వహిస్తూ ప్రధాని, హోంమంత్రి పదవులకు తప్పుకోవాలి



**జగిత్యాల ప్రతినిధి, (సింగిడి):** దేశవ్యా ప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే నీట్-యూజీ పరీక్ష ప్రశ్నాపత్రం లీక్ వ్యవహారం కేంద్రంలోని మోడీ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తీవ్ర విమర్శలు చేశారు. ప్రశ్నాపత్రం లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీ నామా చేయాలని, విద్యార్థులపై జరిగిన లాఠీచార్జికి బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసనగా తెలంగాణ ప్రదేశ్ కాం గ్రెస్ కమిటీ పిలుపు మేరకు జగిత్యాల జిల్లా కేంద్రంలో బుధ వారం నిర్వహించిన ధర్నాలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌తో కలిసి పాల్గొన్నారు. అనం తరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిం చారు. మంత్రి మాట్లాడుతూ, ప్రతి ఏడాది నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (NTA) నిర్వహించే నీట్-యూజీ పరీక్షకు దేశవ్యా ప్తంగా 20 లక్షలకు పైగా విద్యార్థులు హాజరవుతారని తెలి పారు. ఈ ఏడాది 22,79,743 మంది విద్యార్థులు నమోదు చేసు కోగా, దాదాపు 19,99,895 మంది పరీక్షకు హాజర య్యారని, తెలంగాణ నుంచి 73,084 మంది విద్యార్థులు పరీక్ష రాశారని చెప్పారు. ప్రశ్నాపత్రం లీకేజీతో దేశవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురయ్యారని, ఈ ఘటనల నేపథ్యంలో పలువురు విద్యార్థులు ఆత్మ హత్యలకు పాల్పడినట్లు వార్తలు వచ్చాయని పేర్కొం టూ, అలాంటి పరిస్థితులు ఏర్పడటం అత్యంత బాధాకరమన్నారు. లక్షలాది కుటుంబాల ఆశలు, విద్యార్థుల భవిష్యత్తు ముడిపడి ఉన్న పరీక్ష లను అత్యంత పారదర్శకంగా నిర్వహించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని, కానీ బీజేపీ ప్రభుత్వం ఆ బాధ్యతను విస్మరించిందని ఆరోపించారు. ప్రశ్నాపత్రాలను సామాన్య వస్తువుల్లా విక్రయించారని ఆరోపించిన మంత్రి, సోషల్ మీడియా, టెలిగ్రామ్, వాట్సాప్ వంటి వేదికల ద్వారా లీకైన ప్రశ్నాపత్రాల PDFలను రూ. 5లక్షల నుంచి రూ. 10 లక్షల వరకు విక్రయించినట్లు కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ దర్యా ప్తులో వెల్లడైందని పేర్కొ న్నారు. పరీక్ష రూపకల్పన, అనువా దం, కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు, సబ్జెక్ట్ నిపుణులు, దళా రులు ఈ కుట్రలో భాగమైనట్లు దర్యాప్తులో తేలిందని, ఢిల్లీ, జైపూర్, పుణే, లాతూర్, గురుగ్రామ్ తదితర ప్రాంతాల్లో పలు వురిని అరెస్టు చేయడం నిజం కాదా అని ప్రశ్నించారు. సీబీఐ దర్యాప్తులో లీకేజీకి సంబం ధించిన ఆధారాలు వెలుగులోకి వచ్చినప్పటికీ కేంద్ర విద్యాశాఖ మంత్రి ఇప్పటికీ ఎందుకు రాజీనామా చేయడం లేదని ప్రశ్నించారు. పరీక్షా వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసిన ఘటనకు బాధ్యత వహించే ధైర్యం కేంద్ర ప్రభుత్వానికి లేదా అని నిలదీశారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు ప్రశ్నా పత్రం లీకేజీపై నిరసనలు తెలుపుతుంటే, వారిపై లాఠీలు ఎత్తడం ప్రజాస్వామ్యానికి మచ్చ అని విమర్శించారు. నీట్-యూజీ లీకేజీ అంశంపై పార్ల మెంట్‌లో చర్చ జరపాలని కాంగ్రెస్, ప్రతిపక్షాలు డిమాండ్ చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం చర్చకు అంగీకరించకుండా పార్లమెంట్‌ను వరుసగా వాయిదా వేయడం దేనికి సంకేతమని ప్రశ్నిం చారు. ప్రజాస్వా మ్యబద్ధంగా నిరసన వ్యక్తం చేస్తున్న ప్రతిపక్ష నాయకులపై, విద్యార్థులపై పోలీసులను ప్రయోగించడం దురదృష్టకరమని, రాహుల్ గాంధీపై జరిగిన దాడి కూడా ప్రజాస్వామ్య విలువ లకు విరుద్ధమని అన్నారు. బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తున్న గొంతులను అణిచివేసే ప్రయత్నం చేస్తోందని ఆరోపిం చారు. సంవత్సరాల తరబడి కష్టపడి చదివే విద్యా ర్థుల భవిష్యత్తును ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవస్థ నాశ నం చేస్తోందని, అలాంటి ఘటనలతో నష్టపోయిన కుటుంబాలకు ఎవరు సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఎన్టీఏ పరీక్షా విధానంలో సమూల సంస్కరణలు తీసుకురావాలని, పరీక్షల నిర్వహ ణలో సంపూర్ణ పారదర్శకతను నెలకొల్పాలని, బాధ్యు లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చివరగా, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలని, నీట్-యూజీ ప్రశ్నాపత్రం లీకేజీపై పార్లమెంట్‌లో సమగ్ర చర్చ నిర్వహిం చేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ డిమాండ్ చేశారు.

# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

**జమ్మికుంట, (సింగిడి):** జమ్మికుంట పట్టణానికి చెందిన పాత్రికేయులు కండెం పూజిత వంశీకృష్ణ దంపతుల కవల పిల్లలు కృషిక సాయి, కృషిక రాజ్ ల మొదటి పుట్టినరోజు వేడుకలకు హాజరై చిన్నారులను ఆశీర్వదించిన జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్. పట్టణంలోని సువర్ణ ఫంక్షన్ హాల్ లో జరిగిన మొదటి జన్మదిన వేడుకలకు హాజరై చిన్నారులను ఆశీర్వదించి వారికి పుట్టినరోజు శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 30వ వార్డు కౌన్సిలర్ చందా రాజు ఆర్యవైశ్య సంఘం జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు లెంకలపల్లి శరత్ కుమార్ ఆంధ్రప్రభ దినపత్రిక రిపోర్టర్ గుండా రాజేంద్ర ప్రసాద్ నినాదం దినపత్రిక హుజురాబాద్ ఆర్సి ఇంచార్జ్ అయిత రాధాకృష్ణ నాయకులు చుంచు శివ కండెం వేణు తదితరులు పాల్గొన్నారు.





**చిన్నారులను ఆశీర్వదించిన కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్**

జమ్మికుంట పట్టణంలోని సువర్ణ ఫంక్షన్ హాల్ లో పాత్రికేయుడు కండెం పూజిత వంశీకృష్ణ ల కవల పిల్లల మొదటి పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్. అనంతరం పిల్లలకు కేకు తినిపించి వారికి తమ ఆశీస్సులను అందించారు. కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారులు బచ్చు భాస్కర్ బచ్చు వీర లింగం నినాదం దినపత్రిక హుజురాబాద్ ఆర్సి ఇంచార్జ్ అయిత రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి సంజయ్ కార్యాలయంపై దాడి యత్నం

ఎమ్మెల్యే కవ్వంపల్లి పాటు కాంగ్రెస్ నాయకులపై పోలీసు కమిషనర్‌కు రాతపూర్వక ఫిర్యాదు
మేయర్ కొలగాని శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి

**కరీంనగర్, (సింగిడి):** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ స్థానిక కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు దాడికి యత్నించారని ఆరోపిస్తూ, బాధ్యు లపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు కరీంనగర్ పోలీసు కమిషనర్‌కు రాతపూర్వక ఫిర్యాదు చేశారు. కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి, కార్పొరేటర్లు బోయినపల్లి ప్రవీణ్ రావు, ఎన్నం ప్రకాశ్, సహనియమిత సభ్యులు, ఇతర బీజేపీ నాయకులు ఈ ఫిర్యాదును సమర్పించారు.




ఫిర్యాదు ప్రకారం, మధ్యాహ్నం సుమారు 12:15 గంటలకు మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో 50 మందికి పైగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎంపీ కార్యాల యంలోకి అక్రమంగా ప్రవేశించి, కార్యాలయ సిబ్బం దిని బెదిరిస్తూ అసభ్య పదజాలంతో దూషించారని పేర్కొన్నారు. సిబ్బందిపై దాడికి యత్నించడంతో పాటు, అక్కడికి చేరుకున్న పోలీసుల విధులకు కూడా ఆటంకం కలిగించారని ఆరోపించారు. శాంతిభద్ర తలకు విఘాతం కలిగించిన ఈ ఘటనపై ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో పాటు సంబంధిత కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీజేపీ నేతలు కోరారు. ఈ మేరకు పోలీసు కమిషనర్ కార్యాలయం ఫిర్యాదును స్వీకరించింది. ఈ కార్యక్రమం లో ఎన్నం ప్రకాష్ ప్రవీణ్ రావు, పుప్పాల రఘు, బల్ భీర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ వినియోగిస్తే కఠిన చర్యలు

**మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునస్వామి**

**జమ్మికుంట, (సింగిడి):** జమ్మికుంట మున్సి పాలిటీ పరిధిలోని హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, టీ స్టాళ్లు, బజ్జీ బండ్లు, తోపుడు బండ్ల నిర్వాహకులతో పాత మున్సిపల్ కార్యాలయంలో సమావేశం నిర్వహిం చారు. మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొ న్నారు. కమిషనర్ మాట్లా డుతూ సింగిల్-యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిలిపివేయాలని ఆదేశిం చారు. ప్లాస్టిక్ ప్లేట్లు, ప్లాస్టిక్ గ్లాసులు, ప్లాస్టిక్ కవర్లలో టిఫిన్లు ఇవ్వకూడదని, ఆకులు లేదా పర్యావరణహిత పాత్రల్లో మాత్రమే ఆహారాన్ని అందించాలని సూచిం చారు. టీ స్టాళ్లలో టీని గాజు లేదా స్టీల్ గ్లాసుల్లో మాత్రమే అందించాలని తెలిపారు. ప్లాస్టిక్ ప్లేట్లు, ప్లాస్టిక్ గ్లాసులు లేదా ఇతర నిషేధిత ప్లాస్టిక్ వస్తువులు వినియోగిస్తున్నట్లు గుర్తిస్తే రూ. 1,000 నుంచి రూ. 2,000 వరకు జరిమానా విధించడంతో పాటు నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా బజ్జీ బండ్ల నిర్వాహకులు మెయిన్ రోడ్డుపై ఉన్న వైట్ లైన్ దాటకుండా, తమకు కేటాయించిన ప్రదేశాల్లోనే వ్యాపారం నిర్వహించాలని సూచించారు. దుకాణాల ఎదురుగా బండ్లు నిర్వహిం చుకున్నప్పుడు సంబంధిత యజమానులకు ఎలాంటి కిరాయి చెల్లించవద్దని తెలిపారు. హోటల్ యజమా నులు, బజ్జీ బండ్లు తోపుడు బండ్ల నిర్వాహకులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ, వినియోగదా రులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని అందిం చాలని కమిషనర్ సూచించారు. సమావేశంలో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఐ. రమేష్, జవాన్లు, హోటల్ యజమానులు, బజ్జీ బండ్ల నిర్వాహకులు, తోపుడు బండ్ల వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ జలసిరి పోస్టర్ విడుదల

**కోడేరు (సింగిడి):** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో తెలంగాణ జలసిరి పోస్టర్ను మండల పరిషత్ అభివృద్ధి అధికారి విజయలక్ష్మి బుధవారం నాడు ఆవిష్కరించారు ఆమె మాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయతీల్లోనూ ప్రజలు రద్దీగా ఉన్న ప్రాంతాలలో జలసరి పోస్టర్లను విడుదల చేయాలని ఆమె సూచిం చారు. కార్యక్ర మంలో భూగర్భ జలాలను పెంపొం దించుకునే అం దుకోసం పాముపాండ్ గుంతలు పూట కుంటలను నిర్మించుకోవాలని ఆమె అన్నారు. ఈసీ సరిత ఏపీవో నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## అమృత ఆసుపత్రిలో అవగాహన సదస్సు

**జమ్మికుంట, (సింగిడి)::** ప్రపంచ మెదడు దినోత్సవాన్ని పురస్కరించుకుని జమ్మికుంటలోని అమృత న్యూరో హాస్పిటల్, జమ్మికుంటలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఏడాది ప్రపంచ మెదడు దినోత్సవం థీమ్ గా ప్రపంచ న్యూరాలజీ సమాఖ్య ప్రకటించింది. డా. భరత్ ఆర్ ఎంబిబిఎస్, ఎండి న్యూరో ఫిజీషియన్ మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా సుమారు 3.4 బిలియన్ మంది ఏదో ఒక నాడీ సంబంధిత వ్యాధితో బాధపడుతు న్నారని తెలిపారు. స్ట్రోక్, మూర్ఛ (ఎపిలెప్సీ), మైగ్రేన్ వంటి వ్యాధులను ముందుగానే గుర్తించి సకాలంలో చికిత్స పొందితే ప్రాణాలను కాపాడటంతోపాటు శాశ్వత వైకల్యాన్ని నివారిం చవచ్చని పేర్కొన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చు కోవడం, రక్తపోటు మధుమేహాన్ని నియంత్రణలో ఉంచుకోవడం, ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. "మెదడు ఆరోగ్యం ప్రతి ఒక్కరి హక్కు. మెదడు ఆరోగ్య సేవలు అందరికీ అందుబాటులో ఉండేలా అవగాహన పెంపొందించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత" అని డా. భరత్ ఆర్ అన్నారు. కార్యక్రమంలో అమృత న్యూరో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎలుక దేవేందర్ రెడ్డి, ఎన్సిఎస్ టెక్నీషియన్ ప్రశాంత్, ల్యాబ్ టెక్నీషియన్లు అఖిల్, శ్రావణి, పిఆర్వోలు శ్రీకాంత్, రంజిత్, నర్సింగ్ సిబ్బంది, రిసెప్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల వసతి ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ హైమావతి



**హుస్నాబాద్, (సింగిడి)::** హుస్నాబాద్ శాతవాహన ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల వసతి కోసం తాత్కాలికంగా కేటాయించిన హుస్నాబాద్ పట్టణంలోని 20వ వార్డులో గల రైతు బజార్ భవనంలోని మొదటి, రెండవ అంతస్తులను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించి విద్యార్థుల వసతికి అవసరమైన ఏర్పాట్లపై అధికారులతో పాటు శాతవాహన ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యానికి పలు సూచనలు, దిశానిర్దేశాలు చేశారు. శాశ్వత ఇంజనీరింగ్ కళాశాల భవన నిర్మాణం పూర్తయ్యే వరకు తాత్కాలికంగా ఈ భవనంలోనే విద్యార్థులకు వసతి కల్పించనున్నట్లు పేర్కొన్న ఆమె, విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, భోజన సౌకర్యం తదితర అన్ని ఏర్పాట్లను శాతవాహన ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యంతో సమన్వయం చేసుకుని సక్రమంగా కల్పిస్తామని తెలిపారు. ఈ పరిశీలనలో ఆర్డీఓ రామ్మూర్తి, తహసీల్దార్, శాతవాహన ఇంజనీరింగ్ కళాశాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఆరుతడి పంటలపై రైతులు మొగ్గుచూపాలి

గండిపల్లి, శ్రీరామ్ తండా గ్రామాల్లో రైతులకు అవగాహన



**హుస్నాబాద్, (సింగిడి):** ఎల్‌నినో ప్రభావం కారణంగా ఈ ఏడాది వర్ష పాతం సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీలత సూచించారు. అక్కన్నపేట మండలం గండిపల్లి, శ్రీరామ్ తండా గ్రామాల్లో ఆమె ఆధ్వర్యంలో రైతులకు ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆరుతడి పంటల సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ, కంది, పెసర, మినుము, నువ్వులు, జొన్న, సజ్జ, వేరుశెనగ వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. అలాగే తక్కువ కాల వ్యవధి గల పంట రకాలను ఎంపిక చేసుకోవడం, నేలలో తేమను సంరక్షించే యాజమాన్య పద్ధతులను పాటించడం, వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం, వాతావరణ శాఖ సూచనలను ఎప్పటికప్పుడు గమనిస్తూ వ్యవసాయ శాఖ సలహాల మేరకు సాగు పనులు చేపట్టాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు బాణోతు వెంకటేష్, బందారం శ్రీనివాస్, ఉపసర్పంచ్‌లు గణేష్, రాజు, పంచాయతీ కార్యదర్శులు తిరుపతి, సుచరితతో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

ప్రభాతనవ సింగిడి తెలుగు దినపత్రిక
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
శుక్రవారం
24-7-2026

## నీట్ పేపర్ లీకేజీపై ధర్నా చేస్తున్న విద్యార్థులపై అక్రమ కేసులను ఎత్తివేయాలి

- సోనం వాంగ్‌చుక్‌ను వెంటనే విడుదల చేయాలి
- సిపిఎం మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్

**కుత్బుల్లాపూర్, (సింగిడి):** నీట్ పేపర్ లీకేజీ నిరసిస్తూ ఢిల్లీలో విద్యార్థులు చేపట్టిన ధర్నాలో పాల్గొ న్న విద్యార్థులపై పెట్టిన కేసులను ఇచ్చివే యాలని, సోనం వాంగ్ చుక్ ను విడుదల చేయాలని కోరుతూ సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ రైతు బజార్ నుండి ఉషోదయ టవర్స్ వరకు ర్యాలీ ర్యాలీ నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ న్యూ ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై పాశవికంగా లాఠీ చార్జ్ చేసి అక్రమంగా పెట్టిన కేసులు ఎత్తివేసి, నీట్ పేపర్ లీకేజీ ఘటనకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్




పరీక్షలో జరిగిన పేపర్ లీకేజీ వల్ల లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందన్నారు.
నీట్ పేపర్ లీకేజీపై సమగ్ర దర్యాప్తు జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, పరీక్షల నిర్వహణలో పూర్తి పారదర్శకతను తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.
ఈ సమస్యలపై ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర శాంతియుతంగా నిరసన తెలిపిన విద్యార్థులను అరెస్టు చేయడం, లాఠీలతో రక్తం వచ్చే విధంగా కొట్టడం, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. అరెస్టు చేసిన విద్యార్థులపై అక్రమంగా నమోదు చేసిన కేసులను వెంటనే ఎత్తివేసి వారిని వేధించడం నిలిపివేయాలని డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహించి కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయా లని, గత కొద్దిరోజులుగా ఆమరణ దీక్ష చేస్తున్న సోనం వాంగ్‌చుక్‌ను అరెస్టు చేయడం దుర్మార్గమని, వెంటనే బేషర తుగా విడుదల చేయాలని సూచించారు. ప్రజాస్వామ్య హక్కులను అణచి వేసే చర్యలను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని కోరారు.
విద్యార్థుల భవిష్యత్తును రక్షించడం, ప్రజాస్వామ్య హక్కులను కాపాడడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. బాధ్యతలను విస్మరించి ప్రజా ఉద్యమాలను అణచివేయడం రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేసి పాలన చేయాలనుకుంటే ప్రభుత్వ అనాలోచిత చర్యగా అభివర్ణించారు. ప్రభుత్వమనుగడ ప్రశ్నార్థక మవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పసుల అంజయ్య, ఈ దేవదానం, కే శీను, మల్లారెడ్డి,, ఆంజనేయులు, దుర్గా నాయక్, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

## మోడీ పాలనలో "ప్రజాస్వామ్యం అపహాస్యం"

ప్రశ్నిస్తే అరెస్టా?.. కేంద్రానిది రాచరిక పోకడ...
మోదీ ఇలాకాలో ప్రజాస్వామ్యం ఖూనీ..
కాంగ్రెస్ నేత కర్లపూడి బాలు ధ్వజం!

**దమ్మపేట, (సింగిడి):** కేంద్రంలోని నరేంద్ర మోడి నేతృత్వం లోని బీజేపీ ప్రభుత్వం దేశంలో ప్రజా స్వామ్యాన్ని, భావప్రకటన స్వేచ్ఛను పూర్తిగా అపహాస్యం చేస్తోందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు కర్లపూడి బాలు (మొద్దులగూడెం) తీవ్రస్థా యిలో ధ్వజమెత్తారు. దేశ రాజధాని ఢిల్లీలో ప్రధాని నివాసం వద్ద దేశవ్యా ప్త విద్యార్థుల సమస్యలపై శాంతి యుతంగా నిరసన తెలుపుతున్న ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని, ఇది ప్రజాస్వామ్యాన్ని నడిరోడ్డుపై ఖూనీ చేయడమేనని ఆయన మండిప డ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా కోట్ల మంది విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిన



పరీక్షల నిర్వహణ లోపాలు, పేపర్ లీకేజీల ఉదంతాలపై పారదర్శకమైన విచార ణ జరపాలని, దానికి కేంద్ర ప్రభు త్వమే సమాధానం చెప్పాలని డిమాం డ్ చేశారు. విద్యార్థుల పక్షాన నిలబడి, ప్రజా సమస్యలపై గొంతుకై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష అగ్రనేతలపై ఇలాంటి పోలీసు చర్యలకు దిగడం చూస్తుంటే దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ నడుస్తోందా లేక రాచరిక వ్యవస్థ నడుస్తోందా అనే అనుమానం కలుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం ఎన్ని అణచివేత చర్యలకు పాల్పడినా, పోలీసు లాఠీలతో భయభ్రాంతులకు గురిచేసినా భయపడే ప్రసక్తే లేదని, విద్యార్థులు, ప్రజల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం మరింత ఉధృతం చేస్తుందని హెచ్చరించారు.

## 24న రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలి

కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలిలి
ఎన్ ఎస్ యు ఐ మండల కమిటీ సభ్యులు శాంసన్, సమీరుద్దీన్, ఇర్ఫాన్

**చేవెళ్ళం, (సింగిడి):** :దేశవ్యాప్తంగా విద్యార్థులపై జరుగుతున్న అన్యాయాలు, ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్, విద్యా వ్యవస్థపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఎన్ ఎస్ యు ఐ, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పిడిఎస్యు, ఏ ఐ ఎఫ్ డి ఎస్, ఏ ఎస్ బి, ఏఐపీఎస్యు తదితర వామపక్ష విద్యార్థి సంఘాలతో కలిసి, జూలై 24న తెలంగాణ రాష్ట్రవ్యా ప్తంగా విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చినట్లు ఎన్ ఎస్ యు ఐ చేవెళ్ల మండల కామెట్టి సభ్యులు ఎండీ సమీరుద్దీన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ విద్యార్థుల హక్కుల కోసం దేశవ్యాప్తంగా చేస్తున్న పోరాటానికి సంఘీభావంగా, తెలంగాణలోని విద్యార్థులు ఈ బంద్‌ను విజయ



వంతం చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల గొంతును అణచివేయాలనే ప్రయత్నాలను ప్రజాస్వామ్యబద్ధంగా ఎదుర్కొంటామని కేంద్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి ఆయన ఈ క్రింది డిమాండ్లను చేశారు:

- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి.
- ఎన్‌టిఏను వెంటనే రద్దు చేయాలి.
- ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌కు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి.
- విద్యార్థుల ప్రజాస్వామ్య హక్కులను, శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును పరిరక్షించాలి.

ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్ ఎస్ యు ఐ చేవెళ్ల మండల కమిటీ సభ్యులు షష?హాద్, అల్తాఫ్, అర్షద్, ఇమ్రాన్, కిరణ్, మనోజ్, ప్రవీణ్ తదితరాలు పాల్గొన్నారు

## రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలి

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

**చేవెళ్ళ (సింగిడి):**
చేవెళ్లమండలం కేంద్రంలో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఎన్ఎస్యుఐ, పి డి ఎస్ యు ఐ ఎఫ్ డి ఎస్, ల ఆధ్వర్యంలో బంద్ ను వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, జూలై 24న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న విద్యాసంస్థల బంద్‌ను విద్యార్థులు, యువత, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన దాడులను తీవ్రంగా ఖండిస్తూ, ఆ ఘటనలపై నిష్పాక్షికంగా, పారదర్శ కంగా విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శిం చారు. దేశవ్యాప్తంగా పరీక్షల నిర్వహణలో వరుసగా జరుగుతున్న అవకతవకలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యా వ్యవస్థను సంక్షోభంలోకి నెట్టిన ఎన్‌టీఏ ఎన్ టి ఏ ను రద్దు చేసి, పారదర్శకమైన పరీక్షల వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా విద్యా





ర్థుల ప్రయోజనాలకు విరుద్ధమైన వీబీఎస్ఏ (వి బి ఎస్ ఏ) బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జూలై 24న జరిగే రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని విద్యార్థులు, యువజనులు, ప్రజాస్వామ్యవాదులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల కార్యదర్శి మాల చందు, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సహాయ కార్యదర్శి మణి గౌడ్, ఎస్ఎఫ్ఐ నాయకులు కార్తీక్, గోపి, శ్రీనివాస్, వేణు, ప్రశాంత్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి రూ.51 వేల విరాళం అందించిన జగన్నాథ్ రెడ్డి

శ్రీ భువనేశ్వరి సమేత మల్లికార్జునస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**చేవెళ్ల, (సింగిడి):** దే వాలయాల అభివృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఆధ్యాత్మిక విలువలను పరిరక్షించాల్సిన అవసరం ఉందని చేవెళ్లకు చెందిన సామాజిక కార్యకర్త అత్తెల్లి జగన్నాథ్ రెడ్డి అన్నారు. తన జన్మదినం సందర్భంగా బుధవారం చేవెళ్ల మున్సిపల్ పరిధి మల్కాపూర్ వార్డులో శ్రీ భువనేశ్వరి సమేత మల్లి కార్జునస్వామి దేవాలయాన్ని సంద ర్శించిన ఆయన ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారంగా రూ. 51 వేల విరాళాన్ని ఆలయ కమిటీకి అం దించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కిట్టు ప్రత్యేకపూజలు నిర్వహించి వేదా



శీర్వచనం అందించారు. అనం తరం జగన్నాథ్ రెడ్డి మాట్లాడుతూ... ఆలయ అభివృద్ధిలో తాను భాగ స్వామి కావడం అదృష్టంగా భావిస్తు న్నానని, దాతల సహకారం తో దేవాలయాలు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంత రం గ్రామ పెద్దలు అత్తెల్లి జగన్నాథ్ రెడ్డిని అభినందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజ సేవతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమా ల్లోనూ చురుకుగా పాల్గొంటూ ఆద ర్శంగా నిలుస్తున్నారని కొనియా డారు. ఈ కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులు భాగ్యమ్మ, భవాని, శ్రీనాథ్ రెడ్డి, మౌనిక, శ్రీమాన్ రెడ్డి, శ్రీనికేత్ రెడ్డి, వీహ, గ్రామస్తులు మహమ్మద్ మోసిన్, దేవుని రాము లు, లింగం, నాగభూషణం, పురుషో త్తం, శర్వలింగం, రవికుమార్ (ఆర్.కె), చామంతి శివరాజ్, సామ మాణి క్య రెడ్డి, ఆంజనేయులు గౌడ్, మహమ్మద్ యాసిన్, జాహేద్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీ అరెస్ట్ అప్రజాస్వామికం

రావుగారి వెంకట్ రెడ్డి



**వికారాబాద్, (సింగిడి):** విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను వెంటనే మార్చాలని నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుగారి వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. ఢిల్లీలో విద్యార్థులపై లాఠీచార్జీని ఖండిస్తూ, శాంతి యుతంగా నిరసన తెలుపుతున్న రాహుల్ గాంధీని అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని తీవ్రంగా మండిపడ్డారు. నీట్ పేపర్ లీకేజీతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారమైందని అన్నారు. దానికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారని ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతిపక్షం ఎప్పుడు కూడా ప్రశ్నించే గొంతులా ఉంటుందన్నారు. ప్రశ్నించే ప్రతిపక్ష నేతలను అరెస్టులు చేసినంత మాత్రాన ఉద్యమాలు ఆగవని హెచ్చరించారు. ప్రజల హక్కులను పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని తేల్చి చెప్పారు. విద్యార్థులే తగిన బుద్ధి చెబుతారని ఆయన అన్నారు.

## గుండారెడ్డిపల్లి విద్యార్థులకు బస్సు సౌకర్యం



**కోహెడ, (సింగిడి):** గుండారెడ్డిపల్లి నుంచి కోహెడ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల రాకపోకల కోసం నూతనంగా బస్సు సౌకర్యం కల్పించారు. దీంతో గుండారెడ్డిపల్లి, తంగళ్లపల్లి గ్రామాలకు చెందిన సుమారు 32 మంది విద్యార్థులు ప్రయోజనం పొందనున్నారు. విద్యార్థుల చదువుకు ప్రోత్సాహం అందించేలా బస్సు సౌకర్యం కల్పించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కోతి యాదగిరి, అధ్యాపకుడు వడ్డపల్లి రాజమౌళి, అధ్యాపక బృందం కృతజ్ఞతలు తెలిపారు. అలాగే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, రెండు గ్రామాల ప్రజాప్రతినిధులు మంత్రి పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు.

## పుట్టినరోజు అంగన్‌వాడి చిన్నారులకు విద్యాసామగ్రి

### ఆటవస్తువులు అందించిన అత్తెల్లి జగన్నాథ్ రెడ్డి.

కేంద్రానికి నిత్యావసర వస్తువులు..
గర్భిణీలు, బాలింతలకు పండ్ల పంపిణీ



**చేవెళ్ల (సింగిడి):** పుట్టినరోజును ఆడంబరాలకు దూరంగా ఉంచి సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ఆనందంగా ఉందని సామాజిక కార్యకర్త అత్తెల్లి జగన్నాథ్ రెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధి ఇబ్రహీంపల్లి వార్డులోని అంగన్‌వాడి కేంద్రంలో బుధవారం చేవెళ్ల మండల బీఆర్ఎస్ మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ జహేద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిన్నారులకు విద్యాసామగ్రి, స్కూల్ బ్యాగులు, పలకలు, ఆటవస్తువులు అందజేశారు. అలాగే అంగన్‌వాడి కేంద్రానికి అవసరమైన నిత్యావసర వస్తువులు అందించి, గర్భిణీలు, బాలింతలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జగన్నాథ్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి పుట్టినరోజును సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం నిజమైన ఆనందాన్ని ఇస్తుంద న్నారు. చిన్ననాటి నుంచి అలవర్చుకున్న సేవాభావంతో అనాథలు, వృద్ధులు, నిరుపేద కుటుంబాలు, విద్యార్థులకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తున్నానని, భవిష్యత్తులోనూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని తెలిపారు. ఆయన సేవాస్ఫూర్తి యువతకు ఆదర్శంగా నిలుస్తోందని పలువురు కొనియాడారు. కార్యక్రమంలో జగన్నాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు భాగ్యమ్మ, భవాని, శ్రీనాథ్ రెడ్డి, మౌనిక, శ్రీమాన్ రెడ్డి, శ్రీనికేత్ రెడ్డి, వీహ, మహమ్మద్ యాసిన్, హనుమంతు, మహిపాల్ రెడ్డి, అంగన్‌వాడి టీచర్ యు. రాజమణి, ఏఎల్ఎంఎస్సీ గ్రామ సంఘం అధ్యక్షురాలు ఎన్ను మహేశ్వరి, కోశాధికారి శిరీష, సభ్యులు ఎర్రవల్లి ప్రేమలత, పుష్ప, మౌనిక, నవ్య, రేణుక, నికిత, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## రాచన్నగూడెం గ్రామ సమస్యలపై ఎమ్మెల్యేకు సర్పంచ్ విజయ వినతిపత్రం



**ములకలపల్లి, (సింగిడి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం రాచన్నగూడెం సర్పంచ్‌గ్రామంలోని అర్హులైన పేదల సంక్షేమం, భూ సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనులకోసం రాచన్నగూడెం సర్పంచ్ మడకం విజయ బుధవారం గండుగులపల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు లో ఎమ్మెల్యే జారె ఆదినారాయణకి కలిసి వినతిపత్రం అందజేసినారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. పంచాయతీ పరిధిలోని అర్హులైన సుమారు 70 మంది పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని. గతంలో నిర్వహించిన భూమి సర్వేలో తలెత్తిన భూమి సమస్యలను తక్షణం సర్వే నిర్వహించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు, పంచాయతీ పరిధిలో హెల్త్ సబ్ సెంటర్ మంజురు చేసి సబ్బందిని కేటాయించాలని కోరారు, కొత్త జిన్నెలగూడెం రాచన్నగూడెం మధ్యగల బ్రిడ్జి కుంగిపోయినందున కొత్త బ్రిడ్జి మంజూరు చేయలని, ఆదివాసీ పేదలు సాగు చేసుకుంటున్న పోడు భూములకు విద్యుత్ మరియు సాగునీరు అందించాలని, పోడు సాగుదారులపై ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యాలు ఆపాలని కోరారు, కొత్త జిన్నెలగూడెం నుండి రాచన్నపేట వరకు బిటి రోడ్డు ను వెంటనే పూర్తి చేయాలని అదేవిదంగా పాత జిన్నెలగూడెం నుండి పాత మోటుగూడెం రోడ్డును కూడా పూర్తి చేయాలని, పంచాయతీ అభివృద్ధికి అధిక నిదులు కేటాయించాలని వినతిపత్రంలో పెర్కొన్నామని తెలిపారు.

## దాశరథి స్ఫూర్తి తెలంగాణ సమాజానికి చిరస్మరణీయం: పెద్ది సుదర్శన్ రెడ్డి



**నర్సంపేట, (సింగిడి):** మహాకవి, రచయిత దాశరథి కృష్ణమాచార్య జయంతి సందర్భంగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మహబూబాబాద్ మాజీ ఎంపీ మాలోతు కవితతో కలిసి హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ఆత్మను, ప్రజల ఆకాంక్షలను తన సాహిత్యం ద్వారా ప్రపం చానికి చాటిచెప్పిన మహనీయుడు దాశరథి కృష్ణమాచార్య అని అన్నారు. "నా తెలంగాణ కోటి రతనాల వీణ" అంటూ తెలంగాణ భూమి గొప్పతనాన్ని చాటిన ఆయన రచనలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సమాజంలో అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడే ధైర్యాన్ని, ప్రజల పట్ల బాధ్యతను దాశరథి సాహిత్యం నేర్పుతుందని చెప్పారు. ఆయన ఆశయాలను భావితరాలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి



**నూతనకల్, (సింగిడి):** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని బుధవారం గ్రోమోర్ సెంటర్ ఆధ్వర్యంలో మండల కేంద్రం అంగన్వాడి సెంటర్లో మొక్కలు నాటారు. మొక్కలు పెంచడం ద్వారా భవిష్యత్ తరాలకు ప్రశాం త జీవనం ఉంటుందని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యా వరణాన్ని కాలుష్యం కాకుండా కాపాడు కోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. ఈ కార్య క్రమంలో గ్రోమోర్ మేనేజర్ చిరంజీవి, అంజయ్య, సైదు లు, సురేష్, అంగన్వాడీ టీచర్లు రహిమ, రఫియా, సరిత, పిల్లలు పాల్గొన్నారు.

## ఆమనగల్లు ఎక్సైజ్ కార్యాలయంలో వాహనాల బహిరంగ వేలం



**ఆమనగల్లు, (సింగిడి):** ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని నాలుగు మండలాల్లో వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలకు ఈ నెల 24న బహిరంగ వేలం నిర్వహించనున్నారు. ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బద్యనాథ్ చౌహాన్ తెలిపిన వివరాల ప్రకారం, ఆసక్తి గల వారు ఉదయం 10:30 గంటలకు కార్యాల య ఆవరణకు చేరుకోవాలి. వేలంలో పాల్గొనే వారు రూ. 5,000 డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుంది. నిబంధనల మేరకు వేలం ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందని అధికారులు వెల్లడించారు.

## ఏ ఒక్కరి ఓటు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలి

ముత్తినేని వీరయ్య



**పాలకవీడు, (సింగిడి):** ఓటరు జాబితాలో అర్హులైన ఏ ఒక్కరి ఓటు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వికలాంగుల కమిషన్ మాజీ చైర్మన్, ఎస్ఐఆర్ హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్తినేని వీరయ్య అన్నారు. పాలకవీడు మండలంలోని పలు గ్రామాల్లో ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించి బీఎల్‌ఓలకు సూచనలు చేశారు. ఆగస్టు 3లోగా ప్రక్రియ పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో విద్యార్థులపై దాడి అప్రజాస్వామికంలి



**నూతనకల్, (సింగిడి):** ఢిల్లీలో విద్యార్థుల పై లాఠీచార్జ్ చేయడం అప్రజాస్వామికమని లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అక్రమ అరెస్టుగా మోడీ ప్రభుత్వం పై బుధవారం మండల కేంద్రంలో సూర్యాపేట-దంతాలపల్లి ప్రధాన రహదారి పై కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తపరిచారు. ఏఎంసి చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట మల్లారెడ్డి మాట్లాడుతూ.. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారం పై న్యాయం కోరుతూ ఢిల్లీలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులు, యువతపై మోడీ ప్రభుత్వం పోలీసులతో అమానుషంగా దాడి చేస్తూ లాటి చార్జి చేయడం అత్యంత హేయమైన చర్య అని ప్రజాస్వామ్య హక్కుల పై దాడిగా పేర్కొంటూ తక్షణమే విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో వీరన్న, అంజయ్య, సంజీవరెడ్డి, చంద్ర రెడ్డి, రామకిషన్, గణేష్ యాదవ్, లింగయ్య, సైదులు, బద్రి, ము రళి, క్రాంతి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహించి కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (సింగిడి):**
నీట్ పరీక్ష పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రిధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాటకమిటీ (యూఎస్‌పీసీ) జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఢిల్లీలో నిరాహార దీక్ష చేపట్టిన సోనం వాంగ్‌చుక్ దీక్షను భగ్నంచేయడాన్ని, 'చలో పార్లమెంట్' కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులపై లాఠీచార్జి చేయడాన్ని నిరసిస్తూ ఈ కార్యక్రమం చేపట్టినట్లు నాయకులుతెలిపారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. నీట్ పరీక్షను సమర్థవం తంగానిర్వహించడంలో కేంద్ర ప్రభుత్వం విఫల మైందని ఆరోపించారు. పేపర్ లీకేజీకారణంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, కొందరు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదనవ్యక్తం చేశారు. ఈ పరిణామాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.
విద్యాశాఖ మంత్రి రాజీనామా కోరుతూ దేశవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వంస్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద నిరాహార దీక్ష చేస్తున్న సోనం వాంగ్‌చుక్ దీక్షను భగ్నంచేయడం, 'చలో పార్లమెం ట్' కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులపైలాఠీచార్జి చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. కార్యక్ర మంలో యూఎస్‌పీసీభాగస్వామ్య సంఘాల నాయ కులు ఎ. తిరుపతి, ఎన్. తిరుపతి, బి. సేవానా యక్, కుమారస్వామి, ప్రవీణ్, సుదర్శనం, రామయ్య, ప్రభాకర్, భద్రయ్య, మెహరాజ్, మోహన్, నరేష్, శ్రీనివాస్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఇది పత్రికా వార్తా శైలిలో, పునరుక్తులు తొలగించి, ప్రధాన అంశాలను ముందుకు తెచ్చేలా రూపొందించాను.

ప్రభాతనవ సింగిడి
ప్రతి రంగు ఓ నిజం
Singidi
శుక్రవారం
24-7-2026

## రాంపల్లిలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం



**కీసర, (సింగిడి) :** ఘట్కేసర్ సర్కిల్, నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎలసాని భూమయ్య యాదవ్ ఆధ్వర్యంలో నాగారం మరియు రాంపల్లి గ్రామములో ా×= ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా వివిధ వార్డు కార్యాలయాలకు వెళ్లి ఓటరు వివరాలను పరిశీలించి ప్రజలకు ఓటర్ సవరణపై అవగాహన కార్యక్రమం కల్పించడం జరిగింది,. ఈ యొక్క కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్, డైరెక్టర్ ఈగ శ్వేత, నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, గూడూరు అశోక్, బండారి మల్లేష్ , సురేష్, కొండల్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, గండి శ్రీశైలం గౌడ్, పంబల్ల బలరాం, కాంటెకర్ నరేందర్, గండిపల్లి అశోక్, గండి శ్రీధర్ గౌడ్, పొట్ట పరమేశ్, దొడ్డి బాల నరసింహ, రేగు అశోక్, మీసాల శ్రీశైలం, ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

### అధ్వానంగా మారిన ముత్యాలంపాడు

## ప్రాథమిక పాఠశాల మౌలిక వసతులు

### చిన్న పిల్లల భవిష్యత్తుతో చెలగాటమాడవద్దు




**ములకలపల్లి(సింగిడి) :** :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మం డలం పరిధిలోని ముత్యాలంపాడు ప్రాథమిక పాఠశాలలో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాల ప్రాంగణంలో నిర్మిస్తున్న మరుగుదొడ్లు (బాత్రూమ్‌లు) వంటగది భవనాలు అర్ధాంతరంగా అసంపూర్తిగా నిలిచిపోవడంతో పాటు, తాగునీటి వాటర్ ట్యాంక్ నిర్మాణం పూర్తికాక విద్యార్థులకు పరిశుభ్రమైన నీరు అందడం లేదు. అంతేకాకుండా, తరగతి గదుల సీలింగ్ పెచ్చులు ఊడుతూ ప్రమాదకరంగా మారడం, ప్రాంగణమంతా చెత్తాచెదారంతో నిండి పరిశుభ్రత లోపించడంతో పిల్లల ఆరోగ్యం మరియు చదువు తీవ్రంగా దెబ్బతినే పరిస్థితులు నెలకొన్నాయి. చిన్న పిల్లల విద్యాభ్యాసానికి, ప్రశాంతమైన భవిష్యత్తుకు ఆటంకం కలిగిస్తున్న ఈ సమస్యలపై స్థానిక ప్రజాప్రతినిధులు, స్థానిక శాసనసభ్యులు ఆదినారాయణ విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి, అసంపూర్తి పనులను పూర్తి చేయించి, పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు..

## నీట్ పేపర్ లీక్ నిరసనలపై కేంద్ర ప్రభుత్వ వైఖరి

### కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలి.

### చేవెళ్ళ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి



**చేవెళ్ళ, (సింగిడి) :** నీట్ పేపర్ లీక్ ఘటనపై దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత, ప్రతిపక్ష పార్టీలు వ్యక్తం చేస్తున్న ఆందోళన లను అణచివేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని చేవెళ్ళ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహ మ్మద్ చాన్ పాషా అన్నారు.. బుధవారం చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలో ఆయన విలేఖ నంలో మాట్లాడుతూ,పరీక్షల పారదర్శకత, విద్యార్థుల భవిష్యత్తు వ్యవహారంపై న్యాయ మైన డిమాండ్లతో నిరసన వ్యక్తం చేస్తున్న లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గారితో పాటు ఇతర ప్రతిపక్ష నాయకులను అరెస్ట్ చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండిం చారు. నీట్ పేపర్ లీక్ ఘటన దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడిందని,ఈ వ్యవహారానికి పూర్తి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతులనుఅణచివేయడం,ప్రతిపక్ష నాయకులను అరెస్ట్ చేయడం ద్వారా ప్రజల స్వరాన్ని అణగదొక్కలేరని, విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ చేసే పోరాటం మరింత ఉధృతంగా కొనసాగుతుందని చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ చాన్ పాషా స్పష్టం చేశారు..

## గ్రామ ప్రజల ఆరోగ్య శ్రేయస్సు మా బాధ్యత

### సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు గుండు రామంజిగౌడ్



**హుజూర్నగర్, (సింగిడి) :** గ్రామ ప్రజల ఆరోగ్య శ్రేయస్సు మా బాధ్యతని సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు గుండు రామంజి గౌడ్ అన్నారు. సోషల్ ఆడిట్ ఉపాధి హామీ పనిలో భాగంగా రాయని గూడెంలో జరిగిన గ్రామసభకు ఆయన అధ్యక్షత వహించారు. గ్రామసభలో సర్పంచ్ గుండు రామాంజి గౌడ్ మాట్లాడుతూ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి వీలైనంత త్వరలో చేయడం జరుగుతుందని సీజనల్ వ్యాధులు వచ్చే తరుణంలో గ్రామములో బ్లీచింగ్ శానిటేషన్ బ్యాక్టీరియా ఫామ్ కాకుండా ఉండాలని ఆలోచనతో డ్రైనేజీలు నర్సరీ పనులు మ్యాజిక్ డ్రైన్సు కమ్యూనిటీ సోఫిట్స్ రైన్ వాటర్ హార్వెస్టర్ డ్రైనేజీ సోఫిట్స్ ఇవన్నీ కూడా ఇంకుడు గుంతలు కీ సంబంధించిన పనిగా గ్రౌండ్ వాటర్ పెరగాలని ఆలోచనలో ప్రజా ప్రభుత్వం ఈ విధమైన ఆలోచన చేసి పల్లెలకు విస్తరింప చేశారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో సరోజా ఏపీఓ సురేష్ డిఆర్పి ఉమా టి ఏ సురేష్ కార్యదర్శి సునిత ఉపసర్పంచ్ నాగరాజ్ వార్డ్ మెంబర్లు తిమోతి రాజు కాంపాటి రాజు పిడమర్తి ఈశ్వరి ఫీల్డ్ అసిస్టెంట్ సునీత అంగన్వాడీ టీచర్స్ నాగమణి చంద్రకళ ఆశా వర్కర్ నాగమణి గుండు శంబయ్య గుండు వెంకయ్య బద్రమ్మ గుండు అశోక్ గుండు ప్రవీణ్ మేకపోతుల వీరాంజి తది తరులు పాల్గొన్నారు.

# వెంకన్నకుంటను కలుషితం చేస్తే సహించం అల్ కాలనీస్ ఫెడరేషన్

### చెరువులోకి నేరుగా డ్రైనేజీ నీటి మళ్లింపుపై తీవ్ర దిగ్భ్రాంతి

### రూ. కోటి నిధులతో చేసిన పనులన్నీ వృథా..

### తక్షణమే ఫెన్సింగ్ వేసి డ్రైనేజీ లైన్‌ను మూసివేయాలని డిమాండ్

**రాజేంద్రనగర్, (సింగిడి):** బండ్లగూడ ఎగువ ప్రాంత కాలనీల నుంచి వస్తున్న మురు గునీటిని నేరుగా వెంకన్నకుంట చెరువులోకి వదల డంపై అల్ కాలనీస్ ఫెడరేషన్ తీవ్ర దిగ్భ్రాంతి, ఆగ్రహం వ్యక్తం చేసింది. బుధవారం ఏ ఎఫ్ సి బృందం ప్రతినిధులు అధ్యక్షులు వినయ్ రెడ్డి, ప్రధా న కార్యదర్శి నరేందర్ బాబు, కార్యవర్గ సభ్యులు వంశీ, మాధవ్ రెడ్డి, రాధాకృష్ణలతో కలిసి వెంక న్నకుంట చెరువును క్షేత్రస్థాయిలో సందర్శించారు.

ఈ సందర్భంగా చెరువులోకి నేరుగా మురుగునీరు చేరుతుండటాన్ని గమనించిన నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం వల్ల గతంలో తాము పడిన శ్రమంతా వృథా అయిపోతోందని మండిపడ్డారు.

**రూ. 1 కోటి నిధులు నీటిపాలు!**

2023లో అప్పటి బిజేఎంసీ నాయకులు, మేయర్, డిప్యూటీ మేయర్‌లతో పాటు ఎమ్మెల్యే సహకారంతో ఏ సి ఎఫ్ చేసిన నిరంతర పోరాటానికి స్పందించి కమిషనర్ దాదాపు రూ. 1 కోటి నిధులు మంజూరు చేశారని ప్రతినిధులు గుర్తుచేశారు. ఈ నిధులతో మెడ్ లైఫ్ హాస్పిటల్ సమీపంలోని మెయిన్ రోడ్డు నుంచి వెస్ట్ ఎండ్ కాలనీ వరకు ప్రత్యేక డ్రైనేజీ లైన్ నిర్మాణాన్ని పూర్తి చేయడం జరిగిందన్నారు.



అయితే, ప్రస్తుతం ఆ మెయిన్ డ్రైనేజీ లైన్‌ను తెరిచి మురుగునీటిని నేరుగా చెరువులోకి వదలడం వల్ల గత మూడేళ్లుగా తాము చేసిన కృషి, వెచ్చించిన ప్రజాధనం అంతా నీటిపాలైందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.

**డ్రైనేజీ లైన్ మూసివేత:**

వెంకన్నకుంటలోకి మురుగునీరు వదులుతున్న మెయిన్ డ్రైనేజీ లైన్‌ను అధికారులు వెంటనే మూసివేయాలి.

చెరువులోకి చెత్తాచెదారం పడకుండా చుట్టూ భద్రత కోసం వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేసి చెరువును రక్షించాలి."అధికారులు తక్షణమే స్పం దించకపోతే వెంకన్న కుంట పూర్తిగా మురుగు నీటితో నిండిపోయి, ఆ నీరు చుట్టుపక్కల కాలనీ ల్లోకి ప్రవహిస్తుంది. దీనివ ల్ల బండ్లగూడ జాగీర్, కిస్మత్‌పూర్, హైదర్‌షాకోట్ వార్డుల్లోని వేలాది మంది ప్రజలు తీవ్ర దుర్వాసనతో పాటు భయం కరమైన రోగాల బారిన పడే ప్రమాదం ఉందని వారన్నారు."





## ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ

### అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించిన టీజేఏ జిల్లా నాయకులు

**సంగారెడ్డి బ్యూరో, (సింగిడి):** తెలం గా ణ జర్నలిస్టు అసోసియేషన్ సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో టీజేఏ 12వ ఆవిర్భావ దినో త్సవాన్ని పురస్కరించుకొని బుధవారం పట్టణం లోని ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న రోగు లకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. అనంతరం జిల్లా కమిటీ సభ్యులు అన్నప్ర సాద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీజేఏ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్, వైస్ ప్రెసిడెంట్ ఎం అశోక్ బాబు, ప్రధాన కార్యదర్శి ముజాహిద్, ఎక్స్యూటివ్ కమిటీ సభ్యు లు చంద్రారెడ్డి , రాజు, రమేష్ పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా మసీదు నిర్మాణం తగదు

### కలెక్టర్‌కు ప్రకాష్‌నగర్ కాలనీవాసుల ఫిర్యాదు

**రాజేంద్రనగర్, (సింగిడి):** శంషాబాద్ పట్టణంలోని ప్రకా ష్ నగర్ కాలనీలో ఎలాంటి ముం దస్తు అనుమతులు లేకుండా అక్ర మంగా మసీదు నిర్మించడాన్ని నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ కాలనీ వాసులు బుధవారం జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కాలనీకి చెందిన ప్రతినిధులు నర్ర పాండు, నర్రగిరి మాట్లాడుతూ... ప్రకాష్ నగర్ కాల నీలో మెజారిటీగా హిందూ కుటుం బాలు నివాసముం టున్నారని తెలిపా రు. ఇలాంటి నివాస ప్రాంతంలో అనుమతులు లేకుండా మసీదును నిర్మించడం వల్ల భవిష్యత్తులో రెండు వర్గాల మధ్య శాంతిభద్రతల సమస్య లు, మతపర మైన ఘర్షణలు తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కాబట్టి శాంతియుత వాతావ రణాన్ని కాపాడేందుకు తక్షణమే ఈ నిర్మాణా న్ని నిలిపివేయాలని అధికా రులను డిమాండ్ చేశారు. గతంలో కూడా ఈ అక్రమ నిర్మా ణంపై పలుమార్లు స్థానిక అధికారుల దృష్టికి తీసుకువె ళ్లినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకో



లేదని, అందుకే ఈరోజు నేరుగా కలెక్టర్ నారాయ ణరెడ్డిని కలిసి సమ స్యను విన్నవించి నట్లు వివరించారు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోకపోతే ఆందోళనను తీవ్రత రం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో కాల నీవాసులు నర్ర శ్రీనివాసులు, నర్ర రామారావు, మక్కల చంద్రశేఖర్, మక్కల ప్రేమ్ కుమార్, మక్కల రాజు, మక్కల జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్పిటల్లో వైద్య సేవలు పటిష్టం చేయాలి

### సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్




**చేవెళ్ళ (సింగిడి):** ప్రభుత్వ ఆస్పత్రిలో మెరుగైన సేవలందించాలని చేవెళ్ళ డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి అరుణ్ కుమార్ అన్నారు బుధవారం చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలోని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చేవెళ్ల ప్రభుత్వ హాస్పిటల్లో సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేవెళ్ల ప్రభుత్వ హాస్పిటల్ లో వైద్య సేవలు పటిష్టం చేయాలని రోగులకు మెరుగైన వైద్యం అందించాలని అన్నారు చేవెళ్ల ప్రభుత్వ హాస్పిటల్ ఇన్చార్జి సూపరిండెంట్ లక్ష్మీకాంతరెడ్డి, ఫార్మసిస్టు అందుబాటులో లేరు. ఫార్మసిస్టు అందుబాటులో ఉండకుండా ట్రైనింగ్ విద్యార్థులతో రోగులకు మందుల పంపిణీ జరుగుతుందని ఇది సరైంది కాదని అన్నారు హాస్పటల్ సూపరిండెంట్ ఇతర వైద్య సిబ్బంది సమయానుకులంగా విధులకు హాజరు కావాలని రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు గ్రామీణ ప్రాంత పేదలు వైద్యం కోసం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి వస్తారు కాబట్టి వారికి సరైన వైద్యం అందించాలని అన్నారు చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రి పటిష్టం కోసం ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాలికలకు హెచ్‌పివి వ్యాక్సిన్

### ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ గుగులోత్ రవి నాయక్



**డోర్నకల్/మరిపెడ, (సింగిడి):** మరిపెడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ సీ )వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో 14-15 సంవత్సరాల వయస్సు గలబాలికలకు హెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమం బుధవారం విజయవంతంగానిర్వహించారు. ఈ ప్రత్యేక వ్యాక్సినేషన్ డ్రైవ్‌లో భాగంగా మొత్తం 20 మందిబాలికలకు ఉచితంగా వ్యాక్సిన్ డోసులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి మాట్లాడుతూ.. బాలికల్లోవచ్చే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు ఈ హెచ్‌పివి వ్యాక్సిన్ ఎంతోదోహదపడుతుందని తెలిపారు. చిన్న వయసులోనే ఈ వ్యాక్సిన్ అందించడం ద్వారాభవిష్యత్తులో ప్రాణాంతక క్యాన్సర్ల బారిన పడకుండా బాలికలనురక్షించుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. తల్లిదండ్రులు ఎలాంటి అపోహలు పెట్టుకోకుండా తమ పిల్లలకు ఈ వ్యాక్సిన్ వేయించాలని కోరారు. ఈకార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ లక్ష్మి కుమారి, ఏఎన్ఎం నాగమణి, ఆశాఆరోగ్య కార్యకర్తలు శ్రీదేవి, సునీత, కవిత, వినోద ఇతర ఆరోగ్యసిబ్బంది పాల్గొని వ్యాక్సినేషన్ ప్రక్రియను పూర్తి చేశారు.

## కీసర డివిజన్ చేర్యాలలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ



**కీసర, (సింగిడి):** కీసర డివిజన్ పరిధిలోని చేర్యాల గ్రామంలో బూత్ నెంబర్లు 284, 285, 286, 287లలో 90% పైగా ఓటర్ల ప్రక్రియ పూర్తయింది. నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ఓటరు వివరాలను పరిశీలిస్తూ, ప్రజలకు అవగాహన కల్పించారు. ఓటరు జాబితాలో ప్రతి అర్హుడి పేరు నమోదు కావాలని, అలాగే వివరాలలో ఏవైనా మార్పులు లేదా సవరణలు ఉంటే వాటిని వెంటనే నమోదు చేయించుకోవాలని ప్రజలను కోరుతూ ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి గ్రామస్థులు మంచి స్పందన తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన బి ఎల్ ఎ రాముకి కీసర డివిజన్ అధ్యక్షుడు రామిడి స్వప్న విజయ్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## మట్టపల్లి పర్యాటక ప్రాంత స్థలాలను పరిశీలించిన

### ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉపేందర్ రెడ్డి



**హుజుర్నగర్, (మఠంపల్లి) (సింగిడి):** శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం, మట్టపల్లి మహాక్షేత్రమునకు పర్యాటక ప్రాంతముగా 13కోట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరూ చేస్తూ తెలంగాణ ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేయుట జరిగినది. ఇట్టి విషయమై ఉపేందర్ రెడ్డి, ఎక్జిక్యూటీవ్ డైరెక్టర్ పర్యాటక శాఖా వారు మట్టపల్లి మహాక్షేత్రమునకు బుధవారం విచ్చేసి పర్యాటక ప్రాంత అభివృద్ధిలో భాగంగా వివిధ నిర్మాణములు చేయుటకు స్థల పరిశీలన చేసినారు. ఇందు నిమిత్తం దేవస్థాన అనువంశక ధర్మకర్తలు, మట్టపల్లి గ్రామ సర్పంచ్ సూచనలు సలహాలు తీసుకున్నారు. తదుపరి శ్రీ స్వామి వారి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. దేవస్థాన అర్చకులు వేదమంత్రములతో ఆశీర్వచనముచేసిన తదుపరి దేవస్థాన అనువంశిక ధర్మకర్త లు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్కుమార్ వారలు శేషవస్త్ర ముతో సత్కరించినారు. ఇట్టి కార్యక్రమములో హుజూ ర్నగర్ ఆర్. డి. ఓ వి. శ్రీనివాసులు,



దేవస్థాన కార్యనిర్వ హణాధికారి టి. వి. చలపతి, మట్టపల్లి గ్రామ సర్పంచ్ రామిశెట్టి విజ యశాంతి అప్పారావు, మట్టపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### ఎన్టీఆర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా

## ముప్పిడి లింగస్వామి గౌడ్



**ఎల్బీనగర్, (సింగిడి):** ఎన్టీఆర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా సీని యర్ కాంగ్రెస్ నాయ కులు ముప్పిడి లింగ స్వామిగౌడ్ ఏక గ్రీవం గా ఎన్నికయ్యా రు. ఈ మేరకు మ హే శ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి మరి యు టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి ఆయన నియా మకాన్ని అధికారి కంగా ప్రక టించా రు. ఈ సంద ర్భంగా ముప్పిడి లింగ స్వామి గౌడ్ మా ట్లాడు తూ, నూతనంగా ఏర్పడిన ఎన్టీఆర్ నగర్ డివిజ న్‌కు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా సేవ చేసే అవకాశం కల్పిం చిన మ హేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్టీఆర్ నగర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేసి, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వాన్ని అందిస్తానని ఆయన పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు..

## నేడు శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవం

**కాటారం, (సింగిడి):** కాటారం మండల పరిధిలోని గారేపల్లి గ్రామంలో శ్రీ జగన్నాథ స్వామి వారిపవిత్ర రథయాత్ర మహోత్సవం గురువారం (నేడు) వైభవంగా నిర్వహించను న్నారు. గారేపల్లి అయ్యప్ప స్వామి దేవాలయం నుంచి మధ్యా హ్నం 3 గంటలకు రథయాత్రప్రారంభమై గ్రామ ప్రధాన వీధుల గుండా కొనసాగనుంది.

ఈ దివ్య రథయా త్రలోకుటుంబ సమేతంగా పాల్గొని శ్రీ జగన్నాథ స్వామి వారి ఆశీస్సులు పొందాలనిహరే కృష్ణ భక్త బృందం భక్తులందరికీ పిలుపునిచ్చింది.



రణ్‌వీర్ ప్రళయ్‌లో బ్యూటీ

# కళ్యాణి ప్రియదర్శన్

బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ నటిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం 'ప్రళయ్'పై ఇప్పటికే సినీ వర్గాల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. తాజా వార్త ఇప్పుడు మరింత ఆసక్తిని పెంచుతోంది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా దక్షిణాది నటి కళ్యాణి ప్రియదర్శన్ ఎంపికైనట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. కళ్యాణి ప్రియదర్శన్ ఇప్పటికే తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో పలు విజయవంతమైన చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు సంపాదించారు. సహజమైన నటన, అందంతో యువతలో ప్రత్యేకమైన ఫాలోయింగ్ ఏర్పరచుకున్న ఆమెకు ఇప్పుడు బాలీవుడ్‌లో భారీ అవకాశం దక్కబోతుందనే వార్త చర్చనీయాంశంగా మారింది. రణ్‌వీర్ సింగ్ వంటి స్టార్ హీరో సరసన నటించే అవకాశం రావడం ఆమె కెరీర్‌లో కీలక మలుపుగా భావిస్తున్నారు. రణ్‌వీర్ సింగ్ తన ఎనర్జిటిక్ స్క్రీన్ ప్రెజెన్స్, విభిన్న పాత్రలతో ప్రేక్షకులను అలరిస్తూ వస్తున్నారు. అలాంటి హీరోతో కళ్యాణి జోడీ కట్టడం సినిమాపై మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ ఇద్దరి మధ్య కెమిస్ట్రీ ఎలా ఉంటుందో తెలుసుకోవాలని అభిమానులు ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా దక్షిణాది ప్రేక్షకుల్లో కూడా ఈ కాంబినేషన్‌పై చర్చ మొదలైంది. 'ప్రళయ్' చిత్రాన్ని భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. యాక్షన్ సీక్వెన్సులతో పాటు భావోద్వేగాలకు కూడా ప్రాధాన్యత ఇచ్చే కథగా రూపొందుతోందని సినీ వర్గాలు చెబుతున్నాయి. అంతర్జాతీయ స్థాయి సాంకేతిక ప్రమాణాలతో సినిమాను రూపొందించేందుకు మేకర్స్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం కళ్యాణి ప్రియదర్శన్ ఎంపికపై అధికారిక ప్రకటన రాకపోయినా, త్వరలోనే చిత్రబృందం పూర్తి తారాగణాన్ని ప్రకటించే అవకాశం ఉందని సమాచారం.

singidinews@gmail.com






బోల్డ్ కంటెంట్

సోషల్ మీడియాలో

# పెద్ద చర్చ

కేజీఎఫ్ సిరీస్‌తో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన రాక్ స్టార్ యశ్ నటిస్తున్న తాజా పాన్ ఇండియా చిత్రం 'టాక్సిక్: చిత్రం ఆగస్టు 26న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇటీవల విడుదలైన టీజర్, ప్రోమో వీడియోలు, పాటల్లో కనిపించిన బోల్డ్ కంటెంట్ సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీసింది. ఈ నేపథ్యంలో చిత్ర నిర్మాత కె. వెంకట నారాయణ తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో సినిమాపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

టాక్సిక్ సాధారణ కమర్షియల్ సినిమా కాదని, తాము ఇప్పటివరకు నిర్మించిన చిత్రాల కంటే పూర్తిగా భిన్నమైన కథాంశంతో రూపొందించామని ఆయన తెలిపారు. ప్రేక్షకులు థియేటర్లలో ఈ సినిమాను చూసిన తర్వాత తప్పకుండా కొత్త అనుభూతిని పొందుతారని, సినిమా ముగిసిన తర్వాత చిత్ర బృందాన్ని అభినందిస్తారనే పూర్తి నమ్మకం తనకు ఉందని పేర్కొన్నారు. అంతేకాకుండా, 'టాక్సిక్' ఒక కల్పిత కథ ఆధారంగా రూపొందిన సినిమా అని, ముఖ్యంగా పెద్దల కోసం రూపొందించిన ప్రత్యేక కథనమని ఆయన స్పష్టం చేశారు.



సినిమా టైటిల్‌కు తగ్గట్టుగానే ఇందులో భావోద్వేగాలు, యాక్షన్, రొమాన్స్ ప్రేక్షకులను ఆకట్టుకునే అంశాలు ఉంటాయని సంకేతాలు ఇచ్చారు. ఇటీవల విడుదలైన 'మనసాగదే' పాటకు అద్భుతమైన స్పందన లభిస్తోంది. యశ్, తారా సుతారియా మధ్య సాగే ఈ రొమాంటిక్ ట్రాక్ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో నిలిచింది. ముఖ్యంగా పాటలోని విజువల్స్, సంగీతం, ఇద్దరి కెమిస్ట్రీ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఈ పాటపై హీరోయిన్ తారా సుతారియా కూడా స్పందించారు. పాటలోని కొన్ని సన్నివేశాలను ఎంతో అందంగా చిత్రీకరించారని, చిత్రబృందం విజువల్‌గా అద్భుతమైన అనుభూతిని అందించిందని ఆమె సోషల్ మీడియా ద్వారా పేర్కొన్నారు. దీంతో ఈ పాటకు మరింత క్రేజ్ ఏర్పడింది. భారీ తారాగణంతో రూపొందుతున్న ఈ చిత్రంలో నయనతార, కియారా అద్వానీ, రుక్మిణి వసంత్, హ్యూమా ఖురేషీ, తారా సుతారియా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా పలు భాషల్లో విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

సినిమా సింగిడి Cinma Singidi

శుక్రవారం
24-7-2026

Kalyani Priyadarshan's


Kajal Agarwal



బోల్డ్ సన్నివేశాల్లో

# నటించలేను: కాజల్

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ మరోసారి తన వ్యక్తిగత అభిప్రాయాలను స్పష్టంగా వెల్లడించారు. సినిమాల్లో బికినీ, బోల్డ్ సన్నివేశాలు, రొమాంటిక్ సీన్స్‌పై ఇటీవల జరుగుతున్న చర్చల మధ్య ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ముఖ్యంగా పెళ్లి తర్వాత హీరోయిన్లు గ్లామర్ పాత్రలు చేయడంపై వస్తున్న విమర్శల నేపథ్యంలో కాజల్ స్పందించిన తీరు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రస్తుతం 'ది ఇండియా స్టోరీ' సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న కాజల్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, కెరీర్ ప్రారంభం నుంచే తాను బికినీ లేదా అతిగా బోల్డ్ సన్నివేశాల్లో నటించడానికి ఆసక్తి చూపలేదని తెలిపారు. అలాంటి పాత్రలు చేయడం తనకు వ్యక్తిగతంగా అసౌకర్యంగా అనిపిస్తుందని, అందుకే ఎన్నో



భారీ చిత్రాలను కూడా వదులుకున్నానని వెల్లడించారు. సినిమాల కోసం లేదా డబ్బు కోసం నా వ్యక్తిత్వాన్ని మార్చుకోలేను. నాకు కొన్ని విలువలు, సిద్ధాంతాలు ఉన్నాయి. వాటిని నేను ఎప్పుడూ రాజీ పడను. తెరపై బోల్డ్ సీన్స్ చేయాల్సిన అవసరం ఉందని నేను భావించను అని కాజల్ స్పష్టం చేశారు. తల్లి అయిన తర్వాత తన ఆలోచనల్లో మరింత మార్పు వచ్చిందని కూడా ఆమె తెలిపారు.

తన కుమారుడు నీల్ కిచ్లూ పెద్దయ్యాక తన సినిమాలు చూసి గర్వపడాలని కోరుకుంటానని, తన నటించిన పాత్రల గురించి భవిష్యత్తులో తన బిడ్డకు వివరణ ఇవ్వాల్సిన పరిస్థితి రాకూడదనే ఉద్దేశంతో కథలు, పాత్రల ఎంపికలో మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నట్లు చెప్పారు. నా కొడుకు నా సినిమాలు చూసి గర్వపడాలి. అతను అసౌకర్యంగా ఫీలయ్యే పాత్రలు నేను చేయాలనుకోవడం లేదు. అందుకే ఇప్పుడు ప్రతి కథను చాలా ఆలోచించి ఎంపిక చేసుకుంటున్నాను అని ఆమె పేర్కొన్నారు. ఇదిలా ఉంటే, ఇటీవల 'టాక్సిక్' సినిమాలో యశ్‌తో కలిసి నటించిన కియారా అద్వానీ రొమాంటిక్ సన్నివేశాలపై సోషల్ మీడియాలో ట్రోలింగ్ జరిగిన నేపథ్యంలో కాజల్ పాత వ్యాఖ్యలు మళ్లీ వైరల్ అవుతున్నాయి.

Printed,published & Owned by P. Sunitha Reddy on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Dussa Shivaprasad, PRGI.NO. TGTEL/26/A4370. Cell 8179799090